WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఆగస్టు 30, 2024 | సంపుటి - 20 | సంచిక 350 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

హామీలపై పెరుగుతున్న లెఫ్ట్ పార్టీల స్వరం

అమలు చేసి చూపాలన్న డిమాండ్

మరీ అంటకాగే చర్యలకు దూరంగా ఉండే యత్నాలు

4లో..

డబ్బులు వసూలు చేస్తే

# తాట తీస్తా

## హైడ్రా పేరుతో అవినీతికి పాల్పడితే ఖబర్దార్

- సిఎం రేవంత్ హెచ్చరిక
- విజిలెన్స్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు
- అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా నజర్

02

హైదరాబాద్,ఆగస్ట్29(నినాదం):

హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు.

### రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం

- ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు
- దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు నిర్మాణాలకు అందచేత
- సిఎం రేవంత్ సోదరుడి ఇంటికీ నోటీసుల అతికింపు

# తవ్వినకొద్దీ.. వందలకొలది..

విస్తుపోతున్న ఆడిటింగ్ బృందం

- రామగుండంలో భారీగా అక్రమ డాక్యుమెంట్ల నిర్ధారణ
- కలెక్టర్ చొరవతో మొదలైన కదలిక
- అంతా వెంకటేశుని కరుణేనని వ్యాఖ్య
- నినాదం చేతిలో డాక్యుమెంట్ నెంబర్లు

(ప్రత్యేక ప్రతినిధి- నినాదం)

రామగుండం తాజా మాజీ సబ్ రిజిష్ట్రారుపై విచారణ సాగుతోంది.ఆడిటింగ్ బృందం వెతికినకొద్దీ, నిబంధనలు ఉల్లంగించి చేసిన వందలాది డాక్యుమెంట్లు బయటపడుతున్నట్లు తెలిసింది.ఈ వ్యవహారంపై 'నినాదం' దినపత్రిక ప్రచురించిన ప్రత్యేక కథనం మేరకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సదరు అధికారికి మెమో జారీచేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో ఎట్టకేలకు కదిలిన సంబంధిత శాఖ ఉన్నతాధికారులు సదరు అధికారి చేసిన డాక్యుమెంట్ల ఆడిటింగ్ మొదలెట్టారు. కాగా ఆడిటింగ్ బృందం ఫైళ్ళను ఆడిట్ చేసే క్రమంలో దొరికిన డాక్యుమెంట్లు చూసి విస్తుపోయినట్లు సమాచారం.

02

జిల్లా రిజిష్ట్రారు ప్రవీణ్ కుమార్

**ఆడిటింగ్ కొనసాగుతోంది**

**జిల్లా రిజిష్ట్రారు ప్రవీణ్ కుమార్**

రామగుండం సబ్ రిజిష్ట్రారు కార్యాలయానికి సంబంధించి వచ్చిన ఆరోణల మేరకు ఆడిటింగ్ ప్రారంభించాం. అది పూర్తయిన వెంటనే దానికనుగుణంగా తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

**ఆ జిల్లాతో నాకు సంబంధంలేదు**

**- నోడల్ డిఐజి సుభాషిణి**

ఈ విషయమై వరంగల్ నోడల్ డిఐజి సుభాషిణిని వివరణ కోరగా, రామగుండం సబ్ రిజిష్ట్రారుపై వచ్చిన ఆరోపణల వ్యవహారం తనకు ఇదివరకే తెలిసిందని,కానీ తనకూ ఆ జిల్లాకు సంబంధం లేదని బదులిచ్చారు.

# హైడ్రా కోరలు మరింత పదును

- మరిన్ని అధికారాల అప్పగింత దిశగా ప్రభుత్వం
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,ఆగస్ట్29(నినాదం):

ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు సిఎస్ శాంతికుమారి తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారులను,సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన

▸▸తరువాయి2లో..

# పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు

- సబ్‌ప్లాన్ అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- దళిత గిరిజన జీవితాల్లో మార్పు వచ్చేలా చర్యలు
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి

**ఎస్సీ ఎస్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వంద శాతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు- ప్రణాళికల గురించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు.**

హైదరాబాద్,ఆగస్ట్29(నినాదం):

సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిన స్ఫూర్తిని కొనసాగించే విధంగా అధికారుల పని విధానం ఉండాలని దశ దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల్లో ఉన్న అధికారులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అర్థం చేసుకొని చట్టం ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని సూచించారు.

▸▸తరువాయి2లో..

# తండ్రిని కలిసిన కవిత

- గుండెలకు హత్తుకున్న కెసిఆర్
- ఇద్దరిలోనూ భావోద్వేగ క్షణాలు

గజ్వేల్,ఆగస్ట్29(నినాదం):

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమెఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు. ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

02

స్థానిక సంస్థల ఎన్నికలకు

# రంగం సిద్ధం

## కలెక్టర్లతో తెలంగాణ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ జాబితా, పోలింగ్ బూత్?ల ఏర్పాటుతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. రానున్న నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసేందుకు అందరూ సమాయత్తం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్లను కమిషనర్ ఆదేశించారు. కాగా, మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

2లో..

గచ్చిబౌలిలో ప్రమోన్మాది వీరంగం

# యువతి దారుణ హత్య

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ గచ్చిబౌలిలో ప్రేమోన్మాది వీరంగం సృష్టించాడు. పెండ్లికి నిరాకరించిందని యువతిని దారుణంగా హత్యచేశాడు. అడ్డుకోబోయిన ముగ్గురు యువతులను గాయపరిచాడు. అనంతరం అతడూ ఆత్మహత్నం చేశాడు. బెంగాల్‌కు చెందిన గ్రీష్మ అనే యువతి గచ్చిబౌలిలోని గోపన్‌పల్లి తండాలో ఉంటూ నల్లగండ్లలో బ్యూటీషియన్‌గా పనిచేస్తున్నది. ఆమె గతంలో పనిచేసిన చోట కర్ణాటకలోని బీదర్‌కు చెందిన రాకేశ్‌తో పరిచయం ఏర్పడింది.

2లో

# సిఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

## కవిత బెయిల్ వ్యాఖ్యలపై దుమారం

### సిఎం స్థాయి వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా

02

### ఓటుకునోటు కేసు సందర్భంగా ధర్మాసనం ఆగ్రహం

న్యూఢిల్లీ,ఆగస్ట్29(నినాదం):

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బైఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ శ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

రుణమాఫీ వాపస్ పేరుతో

# కొత్త డ్రామా

02

## ఎక్స్ వేదిగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, నినాదం:

కేసీఆర్ రైతును రాజును చేస్తే.. మీరు అనుమానిస్తూ వేధిస్తున్నారని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని, ఇచ్చేది పక్కన బెట్టి వాపస్ దృష్టి సారించారని విమర్శించారు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు పెడుతున్నారన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో రైతులను అవమానిస్తున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

# తవ్వినకొద్దీ.. వందలకొలది..

**మొదటిపేజీ తరువాయి**

కేవలం ఒకే నెలకు సంబంధించి పదుల సంఖ్యలో అవకతవకలు జరిగిన డాక్యుమెంట్లు గుర్తించినట్లు సమాచారం. ఇంతటి విధ్వంసానికి కారణం, ఆ వెంకటేశుని కరుణేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఈ ఆడిట్ ఇంకెంత కాలం జరుగుతుందో ? వెలుగుచూసిన అక్రమాల నేపథ్యంలో సదరు సబ్ రిజిస్ట్రారుపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి. ఇక ఈ విషయమై 'నినాదం' కీలక వివరాలను సంపాదించగలిగింది. డాక్యుమెంట్ నెంబర్లను తెలుసుకోగలిగింది. అయితే తమకిది మామూలే... ఇలాంటివి వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి... అనే తరహాలో రిజిస్ట్రేషన్ అధికారులు వాఖ్యానిస్తుండడం గమనార్హం. ఈ విషయమై ఉన్నతాధికారుల పనితీరు, తీసుకునే చర్యలపై ప్రజలు, బాధితులు ఎదురు చూస్తున్నారు.

# హైడ్రా కోరలు మరింత పదను

చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడిరచారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాట యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పౌత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు

ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా అమలు చేయడానికి ఉన్నత అధికారులు సాధ్య సాధ్యాలను దృష్టిలో పెట్టుకొని మేధోమధనం చేసి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లా న్ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని అమలు చేసి దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే ఆ చట్టానికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్ ప్లాన్ చట్టాన్ని ఎంత సీరియస్ గా అమలు చేయాలో ఉన్నత అధికారులు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులకు నిధుల కేటాయింపు, ఖర్చు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడిరచారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించే విషయంలో అధికారులు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించాలని తర్వాత కమ్యూనిటీ హాల్స్ అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీల భూములను అభివృద్ధి చేయడానికి ఇందిరా జల ప్రభ పథకం అమలు కోసం అధికారులు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దళిత, గిరిజనుల వ్యవసాయం కోసం కావలసిన నీటి వనరులను సమకూర్చడానికి బోర్లు వేయించాలని, భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యాముల నిర్మాణం చేయాలని చెప్పారు. పోడు సాగు చేసుకునే ఆదివాసి రైతులకు ఆదాయం వచ్చే విధంగా , అడవిని కాపాడుకునే విధంగా ఫామ్ ఆయిల్, పండ్ల తోటల పెంపకం, అంతర్గత పంటల సాగుకు డిజైన్ చేయాలని సూచించారు. అడవి ? ఆదాయం రెండు ఉండే విధంగా కొత్త పథకాలను తీసుకురావాలని సూచించారు. స్థానికులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, నిధుల ఖర్చు గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. గతం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా 24 శాతం నిధులు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టడానికి అధికారులు కచ్చితంగా దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత ప్రతినెల సబ్ ప్లాన్ చట్టం అమలు, నిధుల వ్యయంపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆర్థిక శాఖ నుంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానీయా, ఎనర్జీ సెక్రెటరీ రోనాల్డ్ రోస్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ శ్రీదేవి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి గౌతమ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

మొదట సర్పంచ్, తర్వాత జెడ్పీ, ఎంపీటీసీ ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు.సెప్టెంబర్ 6వ తేదీన ఎన్నికల షెడ్యూల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్, 21వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్ట్?ను ఎన్నికల సంఘం ప్రకటించనుంది. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు.. 650 ఓట్లు దాటితే అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈసీ డిసైడ్ అయ్యింది. లోకల్ బాడీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టడంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు దక్కించుకోవాలని వ్యూహాలు మొదలుపెట్టగా.. బీఆర్ఎస్, బీజేపీ లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి.

# డబ్బులు వసూలు చేస్తే తాట తీస్తా

**మొదటిపేజీ తరువాయి**

అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. ఇదిలావుంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు స్వేచ్ఛ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో గజగజ వణికిపోతున్నారు అక్రమణదారులు. ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రెటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది. అయితే, కూల్చివేతల సమయంలో కొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు. ఈ క్రమంలో హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైడ్రా డిసైడ్ అయినట్లు సమాచారం. మొదటి స్టేజ్‌లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఫిక్స్ అయ్యిందట హైడ్రా. అనంతరం బఫర్ జోన్లలో నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారుల వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండీ అసిసెంట్ ప్లానింగ్ ఆఫీసర్, గండిపేట సూపరింటెండెంట్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్, సర్వేయర్, నిజాంపేట ఎమ్మార్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.. ఇకపై ఇల్లీగల్ కన్ స్టక్షన్స్‌కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలకు సిద్ధం కావడంతో సంబంధిత శాఖ అధికారుల్లో దడ మొదలైంది.

# ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు

**దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు నిర్మాణాలకు అందచేత**

**సిఎం రేవంత్ సోదరుడి ఇంటికీ నోటీసుల అతికింపు**

హైదరాబాద్:

చెరువుల కబ్జాలపై రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు అందజేసింది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 5 చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు నోటీసులు జారీ చేసింది. 5 చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేసింది. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ,కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు 77 నోటీసులు అందజేసింది. పలు ఇళ్లకు నోటీసులను సైతం శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది అంటించారు. నెల రోజుల గడువు ఇస్తూ ఎఫ్టీఎల్‌ను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు. దుర్గం చెరువులో ఒక్కరోజే నాలుగు కాలనీల్లోని వందల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు రేవంత్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద నోటీసులు జారీ చేయడం జరిగింది. యజమానులు కూల్చకుంటే ఓకే.. లేని పక్షంలో తామే కూల్చివేతలు చేపట్టాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత పెద్దగా బయటకు వచ్చింది లేదు. కార్యాలయంలోనే ఉంటూ అధికారులతో సమావేశాల మీద సమావేశాలు నిర్వహిస్తున్నట్టుగా వార్తలొచ్చాయి. అందరూ అనుకున్నట్టే జరిగింది. మరో బాంబ్ పేల్చేందుకు కాస్త సమయం తీసుకుంటున్నారని అంతా భావించారు. చివరకు అదే జరిగింది. మొత్తానికి హైడ్రా పెద్ద బాంబే పేల్చింది. చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేయడమే కాకుండా 'మీరు కూల్చేస్తారా? లేదంటే మమ్మల్ని కూల్చేయమంటారా?' అంటూ అల్టిమేటమ్ జారీ చేశారు. చెరువుల కబ్జాలపై సీరియస్‌గా ఉన్న రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలకు ఏమాత్రం వెనుకాడటం లేదు. స్వయానా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఉంటున్న ఇంటికి నోటీసులను అంటించి షాక్ ఇచ్చారు. తప్పు చేస్తే సోదరుడైనా వదిలేది లేదని రేవంత్ తేల్చి చెప్పారు. మాదాపూర్ అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తిరుపతి రెడ్డి ఉంటున్న అ దె ఇల్లు, కార్యాలయం దుర్గంచెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. మొత్తానికి రేవంత్ సర్కార్ ఎవ్వరినీ వదిలేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికి 'హైడ్రా' అధికారులు నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఆయన నివాసముంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైడ్రా నోటీసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. తన ఇల్లు ఐఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే కూల్చేయండని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. '2015లో మాదాపూర్ లోని అమర్‌సొసైటీలో ఇల్లు కొన్నాను.. కొనుగోలు సమయంలో చెరువు పరిధిలో ఉందనే సమాచారం లేదు. అలావుంటే ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదు' అని తెలిపారు. కాగా.. దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా అధికారులు నోటీసులు జారీ చేశారు. నెలలోగా అక్రమ కట్టడాలు కూల్చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని నాలాలు, చెరువులను కబ్జాల నుంచి కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా కమిషన్ ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నగరంలో నాలాలను కబ్జా చేసి కట్టిన పలు కట్టడాలను అధికారులు కూల్చేసిన సంగతి తెలిసిందే.

# నేతన్నకు చేయూత పథకానికి 90కోట్లు విడుదల

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్:

చేనేత కార్మికులలో పొదుపు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి చొరవతో ఏకమొత్తంగా రూ.90 కోట్లను నేతన్నకు చేయూత కింద విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడిరచారు. మంత్రి గురువారం నాడు ఒక ప్రకటనలో నేతన్నల చేయూత నిధుల వివరాలను వెల్లడిరచారు. ఈ పథకం సెప్టెంబర్ 2021 నాడు మొదలై ఆగస్టు 2024 న ముగియనుందని, ఈ నిధుల విడుదల ద్వారా 36,133 మంది చేనేత కార్మికులు లబ్దిపొందుతారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు ,అనుబంధ కార్మికులు తమ నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేసినట్లైతే ప్రభుత్వం తమ వాటాగా 16 శాతంను పొదుపుఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఈ మొత్తాలను వడ్డీతో సహా 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే లబ్దిదారులకు చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దీనివలన ఒక్కొక్క చేనేత కార్మికుల 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే వడ్డీతో సహా సుమారుగా రూ. 60,000 నుండి 1,29,000 వరకు లబ్దిపొందనున్నారని మంత్రి తెలపారు. గత ప్రభుత్వం నేతన్నలను పట్టించుకోకుండా బకాయి పెట్టి వారి నోట మట్టికొట్టిందని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకం ముగిసే సమయానికి ముందే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా నేతన్నలకు సామాజిక భద్రత కలిగించాలనే ఉద్దేశ్యంతో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు. చేనేత కార్మికులు పడే కష్టానికి ఎలాంటి నష్టం కలగకుండా వారికి సరైన ప్రతిఫలం అందేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించి, తద్వారా చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# తండ్రి కెసిఆర్‌ను కలిసిన కవిత

కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను గుండెలకు హత్తుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంపాలవ్వడం, మరోవైపు కవిత అరెస్ట్, ఇంకోవైపు లోక్ సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. అయితే చాన్నాళ్ల తరువాత కేసీఆర్ ముఖంలో ఇవాళ ఉత్సాహం, సంతోషం కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కవితను అక్రమంగా నిర్బంధించారని చివరికి సత్యమే గెలిచిందని చెబుతున్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే జీవన్ రెడ్డి కవిత కాళ్లకు నమస్కారం చేయడం విమర్వలకు దారితీస్తుంది. కవిత ఇంట్లోకి ప్రవేశించే ముందు అక్కడే ఉన్న జీవన్ రెడ్డి ఆమెకు పాదాభివందనం చేశారు.

# గచ్చిబౌలిలో ప్రమోన్మాది వీరంగం

ఈ క్రమంలో వారిద్దరు దగ్గరయ్యారు. అయితే కొన్ని రోజులుగా అతడిని గ్రీష్మ దూరం పెడుతూ వస్తున్నది.ఈ క్రమంలో బుధవారం రాత్రి గోపన్‌పల్లిలోని గ్రీష్మ ఇంటికి వెళ్లిన రాకేశ్.. తనను పెండ్లి చేసుకోవాలని పట్టుబడ్డాడు. దీనికి ఆమె తిరస్కరించడంతో కూరగాయలు కోసే కత్తిలో ఆమెను పొడిచేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమె మృతిచెందింది. అడ్డుకోబోయిన ఆమె స్నేహితురాళ్లను కూడా పొడిచాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.కాగా, కనకమామిడి వద్ద విద్యుత్ స్తంభం ఎక్కి రాకేశ్ ఆత్మహత్యా యత్నం చేశాడు. విద్యుదాఘాతంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని దవాఖానకు తరలించారు. అయితే ప్రస్తుతం రాకేశ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ముంబైకి చెందిన నటి కేసు

## ఎపి రాజకీయాల్లో కలకలం

## విచారణకు కమిషన్ ఏర్పాటు

విజయవాడ:

ముంబైకి చెందిన హీరోయిన్ కాదంబరీ జెత్వానీ పై పోలీసులు చేసిన వేధింపుల వ్యవహారం ఏపీ రాజకీయాల్లో అత్యంత వివాదంగా మారుతున్నది. ఈ వ్యవహారంలో ముంబై నుంచి హీరోయిన్‌ను విజయవాడకు తీసుకొచ్చిన వ్యవహారాన్ని తాజా దర్యాప్తు కిడ్నాప్ కేసుగా మారనుండటంతో ఈ కేసు వ్యవహరం రాజకీయ నేతలకు, పోలీస్ అధికారులకు చుట్టుకొనే ప్రమాదం కనిపిస్తున్నది. ఈ కేసు విచారణాధికారిగా సీసీఎస్ ఏసీపీ స్రవంతీ రాయ్ ను ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ నియమించింది. ఇబ్రహీంపట్నం పీఎస్ లో కాదంబరిపై నమోదైన కేసుపై సమగ్రంగా విచారణ జరపాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. కాదంబరిపై తప్పుడు కేసు పెట్టినట్లు వచ్చిన వార్తలపై వాస్తవాలు నిగ్గుతేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. ముంబైనటి జత్వాని కేసులో విజయవాడ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. హిందీ హీరోయిన్‌తో విజయవాడకు చెందిన ప్రముఖ రాజకీయ నేత నేత కుమారుడు ప్రేమ వ్యవహారం నడిపారు. అయితే పెళ్లి వరకు వచ్చే సరికి కుటుంబం వ్యతిరేకించడంతో సదరు ప్రేమికుడు ప్లేట్ ఫిరాయించాడు. అయితే ఆ అమ్మాయి వినకపోవడం, బెదిరింపులకు పాల్పడటంతో రాజకీయ నేత తన పార్టీ కీలక నేతలకు తన కుమారుడి వ్యవహారాన్ని వివరించారు. విజయవాడ పోలీసులు ముంబై వెళ్లి బాధితురాలు.. హీరోయిన్ కుటుంబాన్ని బెదిరించి... వారిని విజయవాడకు తీసుకువచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత 14 రోజులపాటు ఓ గెస్ట్ బంధించి వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణ. ఆ తర్వాత ఆమెను చీటింగ్ కేసు నమోదు చేసి జైలుకు పంపారనే వార్తలు వెలుగుచేశాయి. అనేది మీడియాలో ప్రధానంగా వెలుగు చూశాయి. ఇప్పుడు ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వివరాలు సేకరిస్తున్నది. ఈ కేసుపై ఆచీతూచీ వ్యవహరిస్తూ.. రాజకీయ నేతలు, పోలీసు అధికారులపై కేసులు పెట్టే ఆలోచనలో ఉంది. ఈ కేసు దిశగా అడుగులేస్తుందనే విషయం ఆసక్తికరంగా మారింది. పారిశ్రామిక వేత్తపై కేసు, లేదా విజయవాడ రాజకీయ నేత కుమారుడి ప్రేమ వ్యవహారం ఆధారంగా ఆ హీరోయిన్‌ను వేధించారా? అనేది తేల్చాల్సిన ప్రశ్నగా మారింది.

# సిఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

**మొదటిపేజీ తరువాయి**

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయమూర్తులు తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తరపున వాదించిన లాయర్లు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు పట్ల గౌరవంతో ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సరికాదని కోర్ట్ వ్యాఖ్యానించింది. 'ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి కేసును బదిలీ చేయాలంటూ పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా?' అంటూ అడ్వకేట్లు ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రాలను న్యాయమూర్తులు ప్రశ్నించారు. మరోసారి ఇలా జరగదని వారు కోర్టుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు బహిరంగంగా ప్రచురితమయ్యాయని, పోలీసులు ఏదైనా చేస్తే వారిని వీధిలో కొడతారేమో అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. ' ఆయన ఏమన్నారో మీరు చదివారా. ఒకసారి చదవండి. ఒక ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అనుమానాలు కలగజేస్తాయి' అని జస్టిస్ గవాయి అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రకటనలు చేయాలా?. రాజకీయ నాయకులు, న్యాయవ్యవస్థ మధ్య పరస్పర గౌరవం ఉండాలి. రాజకీయ కారణాలతో మేము ఆదేశాలు జారీ చేశామని ఏ వ్యక్తయినా ఎలా చెప్పగలరు?. మీరు మమ్మల్ని గౌరవించనంత మాత్రాన మేము మీ కేసు విచారణను వేరే చోటికి బదిలీ చేస్తామా. ఇది దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం. నిన్ననే మహారాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శికి (అటవీ, రెవెన్యూ శాఖ) నోటీసులు జారీ చేశాం. ఏదైనా రాజకీయ పార్టీని సంప్రదించిన తర్వాత మా ఆదేశాలను జారీ చేస్తామా?. మనస్సాక్షి, ప్రమాణం చేసిన విధంగా మేము మా

విధులను నిర్వహిస్తాం' అని సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఓటుకు నోటు కేసు బదిలీపై విచారణ విషయానికి వస్తే రేవంత్ రెడ్డి సాక్షులను ప్రభావితం చేయగలరని, సాక్ష్యాలను తారుమారు చేయగలరని పిటిషనర్ల తరపు లాయర్లు వాదించారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు సుప్రీంకోర్ట్ తెలిపింది.

# ఇటిక్యాల వసంత్ కు డాక్టరేట్

## వాటర్ గ్రిడ్‌లో సేవలకు అవకాశం

**(మంచిర్యాలప్రతినిధి-నినాదం న్యూస్):** లక్షెట్ పేట మండలం ఇటిక్యాలకు చెందిన విద్యావేత్త పి వసంత సేన కు డాక్టరేట్ వరించింది. జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ వారిచే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో తన గౌరవ డాక్టరేట్ ను ఆయన అందుకున్నారు. ప్రొఫెసర్ సమ్ములాల్ మార్గదర్శకత్వంలో ఆయన వాటర్ గ్రిడ్ పై చేసిన పరిశోధనలో ఈ డాక్టరేట్ పొందినట్లు సంస్థ ప్రకటించింది. వసంత్ ప్రాథ మిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు కూడా స్థానికంగానే చదివారు. బీటెక్ ఎంటెక్ జెఎన్టియు లోనే చదివి, అక్కడే పి హెచ్ డి కూడా పూర్తి చేశా రు. స్మార్ట్ వాటర్ గ్రిడ్ లలో అభివృద్ధి వివరాలను ఆయన తన వ్యాసంలో పొందుపరిచారు. భవిష్యత్తులో వాటర్ గ్రిడ్ లో ఆయన సేవలను వినియోగించుకునే అవకాశం ఉంది. వసంత్ కు డాక్టరేట్ రావడంపై ఆయ న తల్లిదండ్రులు, ఇటిక్యాల ప్రాంతవాసులు, ఆయన మామ మందమర్రి ఎస్సై నూనె శ్రీనివాస్ లు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# అజాగ్రత్త డ్రైవింగ్‌తో వ్యక్తి దుర్మరణం

**ధర్మారం ఆగస్టు 29 (నినాదం న్యూస్):** ఆజాగ్రత్త డ్రైవింగ్ తో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన ధర్మారం మండల కేంద్రంలో బుధవారం రోజు చోటుచేసుకుంది. ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన దాసరి మల్లయ్య (70) మార్కెట్ యార్డు ముందు నుండి నడుచుకుంటూ వెళుతుండగా వెనక నుండి అతివేగంగా జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ మహారాష్ట్రలోని కోటమారం గ్రామానికి చెందిన గణేష్ శ్రీనివాస్ అనే వ్యక్తి టీఎస్ 02 ఈ క్యు 78 23 బండిపై వెనక నుండి వచ్చి బలంగా ఢీకొట్టడంతో మల్లయ్య అక్కడే పడి పోగా తలకు మరియు కాలుతుంటికి గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని, ఈరోజు ఇంటికి వెళ్లి మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి వెళ్తానని అనుకుంటుండగా గాయాలు తీవ్రమై మల్లయ్య మృతి చెందాడని మృతుడి భార్య లక్ష్మి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**మంచిర్యాల టౌన్ ఆగష్టు 29 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్, పంచాయతీరాజ్ కమీషనర్ అనిత లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ మాట్లాడుతూ నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 3 దశలలో గ్రామ పంచా యతీ ఎన్నికల అనంతరం ఎం.పి.టి.సి., జెడ్.పి.టి.సి. ఎన్నికలు, తరు వాత పురపాలక సంఘాల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ క్రమం లో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు నిశితంగా పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, క్షుణ్ణంగా పరిశీలించి తుది ఓటరు జాబితా సెప్టెంబర్ 21న విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికా రులకు మాత్రమే ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్ని కల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వ హించాలని, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూ ర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిర్వహణలో భాగంగా అదనపు పోలింగ్ సిబ్బం దిని నియమించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షిస్తామని, అధికా రులు, సిబ్బందికి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, భూ సేకరణ ప్రత్యేక అధికారి చంద్రకళ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 3 నుండి స్పెషల్ డ్రైవ్

- రూల్స్ ప్రకారమే నెంబర్ ప్లేట్స్ ఉండాలి
- వాహనాలకు ఇష్టారీతిన స్టిక్కర్లు ఉండొద్దు
- రామగుండం కమిషనర్ శ్రీనివాస్ వార్నింగ్

**మంచిర్యాల ప్రతినిధి - (నినాదం):** రామ గుండం కమిషనరేట్ పరిధిలోని వాహనదా రులకు సిపి,ఐజి ఎం. శ్రీనివాస్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ద్విచక్ర వాహనాలతో పాటు అన్ని వాహన లకు కూడా ప్రభుత్వం నిర్దేశించి నట్లుగానే నెంబర్ ప్లేట్స్ ఉండాలని, ఆ నెంబర్ ప్లేట్స్ పై ప్రెస్, ఆర్మీ, పోలీస్, డాక్టర్, పొలిటి కల్ అంటూ ఇస్టారీతిన రాసుకుంటే ఒప్పుకోబో మని ఆయన హెచ్చరించారు. గురువారం ఆయన ఈ మేరకు మీడియాకు వీడియో, ఆడియో పంపా రు. సెప్టెంబర్ మూడు నుండి కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహి స్తున్నామని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అర్హత లేని వాహనాలపై ప్రెస్, ఆర్మీ, పోలీస్, ఇతర శాఖల స్టిక్కర్ల ఉంటే తొలగిం చాలని, వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని, వాహనాలకు బ్లాక్ ఫిలిమ్‌లు తొలగించాలని, వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు కంపని నుండి వచ్చిన సైలెన్సర్ కాకుండా మాడిఫై చేస్తే వాటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సిపి సూచించారు. రాత్రి వేళల్లో ప్రజలు భయ పడే విధంగా వాహనాలకు సైరన్లు ఉన్నట్లు గుర్తించామని వీటిని వెంటనే తొలగించకపోతే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ రెండవ తేది లోపు తొలగించాలని వాహనదారులకు ముందస్తు సమాచారం ఇస్తు న్నామని, సెప్టెంబర్ మూడు నుండి రామ గుండం పోలీస్ కమీషనరేట్ లోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబందనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలను, ట్రాఫిక్ నిబందనలను ఉల్లఘించిన వారికి జరిమానాలు విధిస్తూ వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు. స్కూల్, కాలేజీ వయసు పిల్లలపై కేసులు అయితే భవిష్యత్తుకు ఇబ్బందని తల్లిదండ్రులు గుర్తుపెట్టుకో వాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన పక్షంలో తల్లిదండ్రులపై కూడా కేసు పెట్టేందుకు వెనకాడబోమన్నారు.

**నెంబర్ కనబడకుండా స్టిక్కర్లు....** కొన్నిచోట్ల కొంతమంది పోలీస్, ఆర్మీ ,ఇతర డిపార్టుమెంట్ స్టిక్కర్లు, మీడియా సంస్థల్లో పనిచేయకున్నా ప్రెస్ అని యధేచ్ఛగా తమ వాహనాలపై రాసుకుని తిరుగుతున్నారని, వాటిని వెంటనే తొలగించాలని సిపి గారు హెచ్చరించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లను తమకు ఇష్టమొచ్చినట్లుగా, ఇతరులను ఆకర్షించేటట్లుగా మార్చేస్తున్నారని, ఉదాహరణకు 8055 నెంబరును **BOSS** లాగా రాసుకుంటున్నారని చెప్పారు. వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేయడం, నెంబరు ప్లేటు లేకుండా, నెంబర్ కనిపించడకుండా నెంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు అంటించడం, నెంబర్ కనిపించడకుండా బెండ్ చేయడం, రకరకాల డిజైన్లతో నెంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేయడం నేరమన్నారు. వాస్తవానికి రోడ్డు ప్రమాదాల్లో గానీ, ఇతరత్రా కేసులు చేధించడంలో వాహనాల నెంబర్లే ప్రధాన పాత్ర పోషిస్తాయని, అలాంటిది వాహనాల నెంబర్లు కనబడకుండా కొందరు ఇష్టారాజ్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామన్నారు. వాహనాల నెంబర్ ప్లేట్లు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ తప్పని సరిగా ఉండాలన్నారు. కొంతమంది యువత ద్విచక్రవాహనల సైలెన్సర్ మాడిఫై చేసి, పెద్ద శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రాంతాలను గుర్తించామని, ప్రజలు కూడా ఇలాంటి వారిని గుర్తించి 100కు డయల్ చేయాలని సూచించారు.

**అత్యవసర సైరన్‌లు....** వివిధ రకాల ప్రైవేటు వాహనాలకు ఎలాంటి అనుమతులు లేకుండా అత్యవసర సేవల సందర్భంగా వినియోగించే సైరన్ లను ఏర్పాటు చేసిన వాహనదారులు వారం లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, సైరన్లను తొలగించని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కొన్ని వాహనాలకు లోపలి వారు కనిపించకుండా బ్లాక్ ఫిలిమ్‌లు వేసుకున్నారని ఇవి వెంటనే వెంటనే తొలగించాలని ఆదేశించారు. వాహనాల ముందు విండోకు 70 శాతం వెలుతురు వచ్చే విధంగా, వెనుక విండోకు 50 శాతానికి తక్కువ కాకుండా వెలుతురు వచ్చే విధంగా తయారు చేయాలని నిబంధనలున్నాయన్నారు. ప్రతిఒక్క వాహనా లకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు లేకుండా, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని వాహనాలు నడిపడం, తాత్కాలిక రిజిస్ట్రేషన్‌తో రిజిస్ట్రేషన్ చేయకుండ వాహనాలు నడపడం చేస్తున్నారని , ఇది నేరమని సిపి అన్నారు. ఈ సూచనలు వాహనదారులందరు పాటించి నిబందలకు విరుద్ధంగా ఉన్న వారి వాహనా లను నిబందనల ప్రకారం సెప్టెంబర్ రెండవ తేది లోపు మార్చుకోవాలని సూచించారు. సెప్టెంబర్ మూడు నుండి ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# హుస్నాబాద్‌లో అధికారులతో మంత్రి సమీక్ష

**హుస్నాబాద్/భీమదేవరపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి విద్యాశాఖ అధికారుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, ఏఎస్పీ సతీష్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, తహసీల్దార్ రవీందర్, సిద్దిపేట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ డిఇఓ జనార్దన్ రావు, హన్మకొండ డిఇఓ వాసంతి, హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, చిగురుమామిడి, సైదాపూర్ భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల ఎంఇఓలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, రెసిడెన్సీయల్ స్కూల్ లు, కేజీబీవిలు, మాడల్ స్కూల్స్ , ప్రభుత్వ, జెడ్పి హై స్కూల్స్, ప్రాథమిక పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యులు, వివిధ సంక్షేమ హాస్టళ్ళ వార్డెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని రకాల విద్యాసంస్థలలో జరుగుతున్న విద్యాస్తాయిలు మరియు సమస్యలపై మంత్రివర్యులు సమీక్షించారు.ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 25 వేల ప్రభుత్వ పాఠశాలలలో 11 వేల కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులను మెరుగుపరిచాము. సంవత్సరాల తరబడి తీరని సమస్యలను పరిష్కరించాము. నియోజకవర్గంలోని విద్యార్థులు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, క్రీడలు మరి సామాజిక రంగాలలో ముందు ఉండేలా విద్య బోధన జరగాలి. ఉపాధ్యాయు లు చైతన్యవంతమైన సమాజ నిర్మాతలు. శిశు కేంద్రీకృత విద్యా కొనసాగాలి. ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి ప్రజల దృష్టికి తీసుకెళ్లుతా. 35 వేల మంది ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్ లు చేశాము. విద్యార్థుల స్ట్రెంత్ ప్రకారం ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉండేలా చెర్యలు తీసుకుంటాము. రాష్ట్రవ్యాప్తంగా 5 వేల కోట్లతో 30 నియోజక వర్గాలలో 25 ఎకరాల్లో సమీకృత గురుకుల విద్యాలయాలను ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనుంది కోహెడ మండలంలోని తంగళ్లపల్లిలో 150 కోట్ల రూపాయలతో సమీకృత గురుకుల విద్యాసంస్థలు ఏర్పాటు చేయుటకు చెర్యలు తీసుకుంటున్నాము. కొడంగల్, వైరా తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలోనే ఏర్పాటు చేస్తున్నాము.గురుదేవోభవ అని మీరు దేవుని లాగా గౌరవించబడుతున్నారు. ప్రతీ ప్రభుత్వ విద్యాసంస్థకు ఫ్రీ వాటర్ సప్లై చేస్తా..ప్రతీ గురుకుల విద్యాలయంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తాము. డిఈఓలు, ఎంఈఓలు, హెచ్ఎంలు, హాస్టల్ వార్డెన్లు విద్యాలయాల్లో అవుసరమైన మౌలికవసతులు, విద్యావసతుల కల్పన కొరకు నివేదికలు పంపండి. కాలేజీలు, స్కూళ్లు, హాస్టళ్ళ వారిగా సమస్యల వివరాలను ప్రభుత్వం చూసించిన 55 అంశాల ఫార్మాట్ లో సేకరించిన సమస్యలపై రెండు మూడు రోజుల్లో ఉపముఖ్యమంత్రి నేత్రుత్వంలో నిర్ణయం తీసుకుంటాము. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో త్వరలో బెడ్స్ సరఫరా చేస్తాము. అన్ని పాఠశాలలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలను జిపి స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిల ద్వారా నిర్వహించాలి. హుస్నాబాద్ నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులనుండి 100% ఖర్చు చేస్తా. అన్ని విద్యాసంస్థలను పోలీస్ అధికారులు సందర్శించి డ్రగ్స్, క్రమశిక్షణ పై అవగాహన కల్పించాలి. నేను ఈ స్థాయిలో ఉండడానికి వివిధ స్థాయిలలో ఉపాధ్యాయులే కారణం. ఐఐఐటి లలో మీ మీ పాఠశాలల నుండి ఎంతమంది విద్యార్థులు సీటు సంపాదించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. విద్యార్థుల్లో పాఠ్యపుస్తకాలలోని విద్యనే కాకుండా మానసిక దృఢత్వం, సమయస్ఫూర్తి, మనోధైర్యం కల్పించాలి. సమస్యల పట్ల అవగాహన కల్పించాలి. నేర్చుకుంటూ చదువుకునేలా చూడాలి. స్కూల్లో కాలేజీలను విసిట్ చేస్తా వాంఛనీయ మార్పు కనపడాలి. ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలి. క్రీడలలో రాణించే నియోజకవర్గం లోని విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల ను అందిస్తా..సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గ్రామస్తులను పిలిచి ఆ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ప్రైవేటు పాఠశాలలకు బదులుగా ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపేలా మోటివేట్ చేయాలి. సెప్టెంబర్ 17వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికి ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. గౌరవెల్లి ప్రాజెక్టుకు 431 కోట్ల రూపాయలు తీసుకువచ్చిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1150 మండలాలలో 350 మోడల్ స్కూల్లను మాత్రమే ఏర్పాటు చేయగా కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు 31 మండలాల్లో 28 మోడల్ స్కూల్ లను తీసుకువచ్చిన. తెలంగాణా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య కామెంట్స్ విద్యా అభివృద్ధికి నాంది. ప్రపంచంలోని 193 దేశాలను సర్వే చేస్తే మానవ వనరుల అభివృద్ధిలో దేశం 134 వ ర్యాంక్ లో ఉండడం దురదృష్టకరం దానిని మార్చే భాద్యత ఉపాధ్యాయుల పై ఉంది. ఉపాధ్యాయుల కృషి వలన విద్యా వ్యవస్థ ప్రగతి సాధించింది. విద్యా, వైద్యం దేశానికి రెండు కండ్ల వంటివి. మూడు కాలాలతో అద్భుతమైన వాతావరణం కలిగిన ఈ దేశంలో సహజ వనరులలాగే మానవ వనరుల అభివృద్ధి జరుగాలి. ఉపాధ్యాయులు కాలానికనుగుణంగా వృత్తినైపుణ్యం పెంచుకోవాలి. అన్ని అభ్యాసన స్థాయిల విద్యార్థులపై ఉపాధ్యాయులు ద్రుష్టి పెట్టాలి. సేల్ ఫోన్ ను విద్యార్థులు వాడడం వలన సైబర్ క్రైమ్ పెరుగుతుంది.ఆన్లైన్ గేమ్స్ తో అజాగ్రత్త వలన తల్లిదండ్రుల అమౌంట్ సైబర్ నేరగాళ్ళ పాలవుతుంది.సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులము స్కూల్స్ ను విజిట్ చేసి డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తున్నాము. స్కూల్ ప్రారంభంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ గురుంచి వివరించాలి.

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **29.08.2024**న లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) శ్రీ ఉదయ రాఘవేంద్ర మినరల్స్ @ ప్రొప్రైటర్:** ఐడి అర్హన, **భర్త: ఉదయ్ కుమార్,** వయస్సు: 52 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 3-155, సంతోష్ నగర్, మామిడాలపాడు, కర్నూలు-518003, బి/ఓ: "శ్రీ ఉదయ రాఘవేంద్ర మినరల్స్ యొక్క యజమాని" నెం. 18-155, సౌత్ ఇండియా కంపెనీ కాంపౌండ్, బనగానపల్లి రోడ్డు, బేతంచెర్ల, కర్నూలు, సెల్: 8179387017. **2) బిడి ఉదయ్ కుమార్ @ అలియాస్ బిడి ఉదయ్ కుమార్, తండ్రి: వెంకటరమణ @ అలియాస్ బి వి రమన్,** వయస్సు: 60 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 3-155, సంతోష్ నగర్, మామిడాలపాడు, కర్నూలు-518003, బి/ఓ: "శ్రీ ఉదయ రాఘవేంద్ర మినరల్స్" యొక్క నిర్వహణ, నెం. 18-155, సౌత్ ఇండియా కంపెనీ కాంపౌండ్, బనగానపల్లి రోడ్డు, బేతంచెర్ల, కర్నూలు, సెల్: 9440253943. **3) సంగినేని తారా దేవి, భర్త: సీత రాం స్వామి @ అలియాస్ ఎస్ జి ఆర్ నాయుడు,** వయస్సు: 80 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 220, రోడ్డు నెం. 04, త్రిమూర్తి కాలనీ, మహేంద్రహిల్స్, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026, సెల్: 9676728052. **4) గుర్రాడు అపర్ణ, తండ్రి: శ్రీనివాస్ @ అలియాస్ ఎస్ జి ఆర్ నాయుడు,** వయస్సు: 46 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం. 220, రోడ్ నెం. 04, త్రిమూర్తి కాలనీ, మహేంద్రహిల్స్, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026, సెల్: 9849778952. **5) గుర్రాడు ప్రసాద్ నాయుడు, తండ్రి: శ్రీనివాస్ నాయుడు @ అలియాస్ ఎస్ జి ఆర్ నాయుడు,** వయస్సు: 48 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ప్లాట్ నెం. 220, రోడ్ నెం. 04, త్రిమూర్తి కాలనీ, మహేంద్రహిల్స్, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026, సెల్: 9951700216. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | **డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం రూ. 38,40,628/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల నలభై వేల ఆరు వందల ఇరవై ఎనిమిది మాత్రమే)** |

**స్థిరాస్తి యొక్క వివరణ: WANAPTF1703250002 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: సంగినేని తారా దేవి, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 30.03.2017, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 398/2017,** బోయిన్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **బిటం నెం. 1:** జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయము సికింద్రాబాద్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ కార్య

# సంపాదకీయం

## ప్రజలే కార్యక్షేత్రంలోకి దిగాలి !

ప్రజలను పాలించాల్సిన పాలకులే,చట్టాలు చేసిన నాయకులే..వాటిని ఉల్లంఘించి కబ్జాకోరులుగా మారడం దారుణం. ప్రజలకు, పర్యావరణానికి మేలు చేసే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన చెరువులను మింగేస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. పైగా వాటిల్లో భవనాలు నిర్మించిన వారు కొందరైతే..వెంచర్లు వేసి ప్లాట్లుగా అమ్ముకున్న వారు మరికొందరు. ఈ పాపంలో అధికారులు కూడా తోడయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే వందలాది చెరువులు మాయం అయ్యాయి. ఉమ్మడి ఎపిలోనే ఈ దారుణం జరిగింది. అధికార పగ్గాలు చేపట్టడం ఆలస్యం ...నే తలంతా కబ్జాలపైనే దృష్టి పెట్టారు.ఈ రాష్ట్రం ఏమైతే మాకేంటన్న ధోరణి కని పించింది. పైకి నీతులు చెబుతున్న వారంతా రాష్ట్రాన్ని నిండా ముంచారు. ఇసుక పేరుతో దోపిడీ.. మట్టి పేరుతో దోపిడీ..గనుల పేరుతో దోపిడీ..చెరువుల కబ్జాతో భూ దోపిడీ..అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములకు దొంత పత్రాలు సృష్టించి దోపిడీకి పాల్పడ్డారు. ఇదంతా గత 50 ఏళ్లుగా సాగుతూనే ఉంది. ఈ పాపం ఇప్పుడే బయటపడ్డది కాదు. ఇలా దోపిడీ జరుగుతున్న తీరు ఇప్పుడే చూస్తున్నది కాదు. అయితే గత పాలకులు దీనిని పట్టించుకోలేదు...సరికదా ప్రోత్సహించారు. డబ్బులు ఎవరికి చేదు. అందుకే ఆదాయం కోసం అడ్డదారులు తొక్కారు. దీనిని అరి కట్టడం అన్నది ఎక్కడో ఒకచోట మొదలు కావాలి. మొదలు పెట్టిన వారిని ప్రోత్స హించాలి. రాజకీయ నాయకులు ఎలాగూ మద్దతు తెలపరు కనుక..ప్రజలు ముందుకు రావాలి. గ్రామాల వారీగా చెరువులు, ప్రభుత్వ భూములు, దేవాలయ భూముల కబ్జాలను వెలికి తీయాలి. ఒక్క హైదరాబాద్‌కే ఇది పరిమితం కారాదు. తెలుగు రాష్ట్రాల్లో ఇదో ఉద్యమంగా సాగాలి. ఊరికి ఒక్కరైనా ఈ ఉద్యమంలో పాల్గొనాలి. ఆక్రమణలను, అక్రమ కట్టడాలను బయటపెట్టాలి. పదేళ్ల క్రితం అధికా రంలోకి వచ్చిన తొలినాళ్లలో నాటి సిఎంగా కెసిఆర్ హోడవిడి చేశారు. ఆక్రమణలు తొలగిస్తామన్నారు. కానీ ఆక్రమణల పాపంలో ఆయన పాలుపంచుకున్నారు. ఆయన అనుయాయులు పాత్ర పోషించారు. ఇప్పుడు హైదరాబాద్ మహాన గరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని పూర్తి స్పష్టత ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. ' ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు' అని హెచ్చరించారు. అయితే రేవంత్ ఎంతవరకు నిలబడతాడన్నది కూడా ముఖ్యమే. రాజకీయంగా ఒత్తిళ్లు వస్తే వెనక్కి తగ్గక తప్పదు. అందుకే ప్రజలు దీనిని ఓ ఉద్యమంగా తీసుకోవాలి. వారే ఆక్రమణలపై యుద్ధాన్ని ప్రకటించాలి. రేవంత్ లేదా చంద్రబాబులు సక్రమ దిశలో నడిచేలా సాగాలి. హైదరాబాద్‌లో తొలిదశలో హైడ్రాకు మద్దతుగా నిలవాలి. హైడ్రా కమిషనర్‌కు బలం కల్పించాలి. ఆయన చేపట్టే చర్యలను సమర్థించాలి. ఆక్రమణదారులు ఎంతటి వారైనా ప్రజలే నిలదీయాలి. ప్రజాస్వామ్యంలో ఇదే ముఖ్యం. హరీష్ రావు, కెటిఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు గతంలో అధికారంలో ఉన్నవారే. ఇప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ కూడా దశాబ్దాలుగా ఎమ్మెల్యేగా ఉంటున్నారు. నటుడు నాగార్జున కూడా ఆక్రమణ దారుడే. సినిమాల్లో హీరోయిజం చూపడం కాదు..నిజ జీవితంలో హీరోగా నిలవాలి. అప్పుడే అభిమానులు కూడా నమ్ముతారు. సినిమా వాళ్ల బాగో తాలను కూడా ప్రజలు ఈసడిరచుకోవాలి. ఇలాంటి వారంతా ముందుకు వచ్చి..మొదట తమ నుంచే ఆక్రమణల కూల్చివేతలకు మద్దతుగా నిలబడాలి. వారే నాయకత్వం వహించాలి. అప్పుడే వారి నిజాయితీ నిలుస్తుంది. కోర్టులకు వెళ్లి కేసులు వేశారంటేనే..వారు ఆక్రమణదారులు అని అర్థం అయ్యింది. 'హైడ్రా హైద రాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం అయ్యింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా విస్త రించాలి. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తోంది. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తామని ప్రక టించింది. జన్వాడ ఫామ్‌హౌస్ లీజుకు తీసుకున్నట్లు అఫిడవిట్‌లో కేటీఆర్ గతంలోనే ప్రస్తావించ లేదన్నది కూడా ముఖ్యం. హైడ్రా కూల్చివేతలపై ఒత్తిళ్లు వస్తున్నాయి.. అయినా ఎదుర్కొంటాం .. వెనక్కి తగ్గేది లేదని సీఎం వ్యాఖ్యా నించారు. ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి కనుక ప్రజలే నాయకులు కావాలి. వారే కదనరంగంలోకి దిగాలి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను నిలదీయాలి. ఇకపోతే ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి, నిర్ధారించుకుంటున్న హైడ్రా నోటీసులు ఇస్తోంది. నేరుగా కూల్చివేతలకు దిగుతోంది. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డిలకు హైడ్రా షాక్ ఇచ్చింది. వారు చెరువులను ఆక్రమించి కట్టిన స్థలలకు సంబంధించి హైడ్రా నోటీసులు పంపింది. చెరువులో నిర్మించిన కాలేజీలను ఇటీవల హైడ్రా బృందం పరిశీలించింది. వాటిని అక్రమంగా నిర్మించారంటూ అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే ఎమ్మెల్యేలు మాత్రం అక్రమంగా కేసులు పెట్టారని, న్యాయపరంగా ముందుకు వెళ్తానని హైకోర్టును ఆక్ర యించారు. ఇదంతా రాజకీయ వేధింపులు అని మాజీమంత్రి హరీష్ రావు ప్రక టించారు. మంత్రులు ఫామ్‌హౌజ్‌లను ముందుగా కూల్చాలని కెటిఆర్ సెల విచ్చారు. ఇకపోతే హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో వాటి జాబితాను హైడ్రా విడుదల చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. దీనిని అంతా స్వాగతించాలి. చెరువులు మాత్రామే కాదు..జంటనగరాలు, శివార్లలో ఎన్ని వేల ఎకరాల భూములు కబ్జాల పాలయ్యాయో లెక్కలు తీయాలి. ఎన్నివేల ఎకరాల దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు కబ్జా అయ్యాఓ లెక్కలు తీయాలి. ఎంతమంది ఎన్ని రకాలుగా ఆక్రమిం చుకున్నారో వారి పేర్లను బయటపెట్టాలి. మియాపూర్ భూభాగోతాన్ని కూడా ప్రజల ముందుంచాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి బయటపడుతుంది. ఎపిలోనూ విపరీతంగా ఇలాంటి దందాలే సాగాయి. జగన్ హయాంలో సాగిన బాగోతాలను సైతం వెలికి తీయాలి. అందుకు చిత్తశుద్ధితో యుద్ధం చేయాలి. ప్రజలు కూడా కార్య క్షేత్రంలోకి దిగాలి. అప్పుడే నాయకలు గుండెల్లో రైళ్లు పరుగెడతాయి.

## హామీలపై పెరుగుతున్న
# లెఫ్ట్ పార్టీల స్వరం

### అమలు చేసి చూపాలన్న డిమాండ్

### మరీ అంటకాగే చర్యలకు దూరంగా ఉండేయత్నాలు

హైదరాబాద్, నినాదం:

మొన్నటి ఎన్నికల్లో హస్తానికి చేరువైన సిపిఐ, సిపిఎంలు ఇప్పుడు కొంత కటువు గానే ఉండాలని చూస్తున్నట్లుగా ఉంది. వివిధ అంశాల పై సమయానుకూలంగా విమర్శలు గుప్పిస్తున్నారు. హామీల అమలు నుంచి రుణమాఫీ దాకా? రుణమాఫీ నుంచి కవిత బెయిల్ దాకా.. కాంగ్రెస్ పార్టీతో విభేదిస్తున్నట్లు కనిపి స్తుంది. ఇదంతా చూస్తూంటే కాంగ్రెస్ విషయంలో కొంత కటువుగానే ఉండాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణలో లెఫ్ట్ పార్టీలు,కాంగ్రెస్ మధ్య ఏదో జరుగుతోందన్న చర్చ ఇప్పుడు కీలకంగా మారంది. అధికారం లోకి వచ్చిన కొత్తలో.. అంతా సవ్యంగానే నడిరచింది. అసెంబ్లీలో సీపీఐ సభ్యుడు కూనంనేని కూడా అధికారపక్షంతోనే ఆశీనులవుతూ.. అంశాలవారీగా ప్రభు త్వానికి మద్దతు తెలుపుతూ వస్తున్నారు. ఇటీవల రాఘవులు, జూలకంటి రంగారెడ్డి సహా పలువురు నేతలు సైతం సీఎం రేవంత్‌తో ములాఖత్ కావడంతో సీపీఎం కూడా కాంగ్రెస్‌కు అనుకూ లంగా ఉంటుందన్న సంకేతాలు ఇచ్చారు. అయితే కొన్నాళ్లుగా లెఫ్ట్‌పార్టీల కు, కాంగ్రెస్‌కు మధ్య ..కొంత గ్యాప్ ఏర్ప డిరదని అనిపిస్తోంది. రుణమాఫీపై విపక్ష బిఆర్ఎస్, బిజెపిల విమర్శలకు తోడు ఇప్పుడు సిపిఐ కూడా స్వరం కలిపింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలని సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో మాట కాకుండా అందరూ కలిసి ఒకే మాట చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్‌తో పోల్చితే కాంగ్రెస్ వెయ్యి పాళ్ళు నయమని అంటూనే కొంత నిరసన స్వరం వినిపిం చారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు.

### సిపిఐకి కూడా కాంగ్రెస్‌పై కొంత అసహనం

ఈ వ్యాఖ్యలు చూస్తుంటే సిపిఐ కూడా అధికార కాంగ్రెస్‌పై కొంత అసహనంతో ఉన్నట్లుగా కనిపిస్తోంది. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. ఇచ్చినవి ఇచ్చామని.. ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని.. వారికి రుణమాఫీ చేయరా అని కూడా కూనంనేని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు అందరికీ రుణమాఫీ చేయాల న్నారు. సీఎం రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని... పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు, శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. అలాగే చెరువుల పునరుద్ధరణ చేపట్టాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా నికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అని స్పష్టం చేశారు. రుణమాఫీపై రైతులు ధర్నాలు చేస్తే తాము మద్దతు ఇస్తామని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకపో యినా ఇప్పటి ప్రభుత్వంపై రాళ్లు వేస్తు న్నారని విమర్శించారు.

హైదరాబాద్‌లో హైడ్రా అనే పేరుతో జనాలను భయపడుతున్నారని.. హైడ్రా నుంచి సామాన్యులకు విముక్తి కల్పించా లని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతుందని.. ఇక బీఆర్ఎస్ కోలుకోవడం కష్టం అని కూడా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వీడేందుకు చాలా మంది ఎమ్మెల్యేలు ఎదురుచూస్తున్నారని.. సమయం కోసం వేచిచూస్తున్నారని కూనంనేని సాంబశివ రావు అన్నారు. మొత్తంగా ఈ వ్యాఖ్యలను బట్టి కూనంనేని కొంత కటు వుగానే కాంగ్రెస్‌ను హెచ్చరిస్తున్నారని భావించాలి. ప్రధానంగా రుణమాఫీ విషయంలో ప్రభుత్వపెద్దలు చెబుతున్న వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. మిత్రపక్షంగా వాటిని సమర్థించాల్సిన సీపీఐ.. మరోవి ధంగా స్పందిస్తుండటం రాజకీయంగా ఏదో శకునాన్ని సూచిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రుణమాఫీ జరిగిపోయిందనీ రైతులకు ఇప్పటివరకు ఈస్థాయిలో మేలు చేసింది తమ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పెద్దలు చెబుతున్నారు. రుణమాఫీ అంశంలో.. ప్రతిపక్షంగా బీఆర్ఎస్ యుద్ధం చేయడం కామన్. కానీ, మిత్రపక్షంగా ఉన్న సీపీఐ కూడా? అదే తరహా వ్యాఖ్యలు చేస్తుండటం ఆసక్తి రేపుతోంది. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా రుణమాఫీ పూర్తిచేసి తీరాల్సిందేనంటున్న ఎమ్మెల్యే కూనంనేని రైతులకు కండీషన్లు పెట్టడం కరెక్ట్ కాదంటున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముందుకు వెళ్లకపోతే? ప్రభుత్వానికే నష్టమంటూ హెచ్చరిస్తు న్నారు. ఇటీవల ఖమ్మంలో మంత్రి తుమ్మలను సీపీఐ శ్రేణులు అడ్డుకోవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశ మైంది. మంత్రి తుమ్మల సర్దిచెప్పుకో వాల్సి వచ్చిందంటే.. పరిస్థితి అర్థం చేసు కోవచ్చు.

# యూపి బుల్‌డోజర్లకు సమర్థన

### తెలంగాణలో మాత్రం విమర్శలా ? బిజెపి ద్వంద్వ నీతికి సమాధానం చెప్పాలి

హైదరాబాద్, నినాదం:

యూపి బుల్‌డోజర్లు తెలంగాణలోనూ ప్రకంప నలు సృష్టిస్తున్నాయి. కాకపోతే అక్కడిలాగా ఇక్కడ ఎంతకాలం అన్న సందేహాలు వస్తున్నాయి. ఇక్కడ మాత్రం బిజెపి హర్షించ లేక పోతున్నది. బిజెపి ద్వంద్వనీతికి ఇది పరా కాష్టగా చూడాలి. కూల్చివేతలను స్వాగతించ కుండా రాజకీయ విమర్శలు చేయడం బిజెపికే చెల్లింది. హైడ్రా దాడుల ద్వారా రేవంత్‌రెడ్డి ప్రజల్లో భరోసా కల్పించారు. ప్రజా నాయకు డన్న పేరు తెచ్చుకుంటున్నారు. ప్రజలకు చేరువయ్యే క్రమంలో కొంతవరకు విజయం సాధించారు. డబ్బా హోదా బాగా ఉన్న కబ్జాదారుల గుట్టు రట్టయిందని, వారిని కూడా చట్టం దృష్టిలో దోషులగా నిలబెట్టారని ప్రశంసిస్తున్నారు. ఈ కూల్చివేతల వల్ల, రేవంత్‌రెడ్డికి కొంత ఇమేజ్ పెరిగింది. దొరికింది. ప్రజల దృష్టి మరల్చడానికే ఈ 'హైడ్రా' అధ్యాయం అని ప్రతిపక్షాలు అంటున్నాయి. బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు తోడుగా అన్నట్లుగా బిజెపి నేతలు కూడా దీనిని దృష్టి మరల్చే కార్యక్రమంగా చూడడం, విమర్శలు చేయడం సరికాదు. వారు బిఆర్ఎస్ ఎజెండాలో నడుస్తున్నారని జనం మండిపడుతున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో సతమతమవుతున్నారని, తన ముద్ర చూపిం చలేకపోతున్నారని ఎకసక్కెం మాటలు అంటున్నారు. అసలు ఇంకా పట్టే సంపాదించలేదని విమర్శించేవారి జాబితాలో చేరారు. ఒకప్పుడుచెరువుల పట్టణంగా వర్ధిల్లిన హైదరాబాద్‌ను కబ్జాకో రులు ఆక్రమించేశారు. రియల్ దందాలు చేస్తున్నారు. ఆపార్ట్‌మెంట్లు కట్టి అమ్ముకుంటున్నారు. అయినా ఎవ్వరూ పట్టిం చుకోలేదు. బిజెపి కూడా ఒక్క పోరాటం కూడా చేయలేదు. ఇకనైనా ఆక్రమణలను నిరోధించి, ఉన్న మేరకైనా నగరాన్ని కాపా డుకోవాలన్న స్పృహ వారిలో కలగడం లేదు. ఆక్రమణలకు మూల కారకులెవరు అన్న చర్చ జరిపి వారిని దోషులగా నిలబెట్టాలన్న ప్రయత్నంలో బిజెపి వెనకబడి పోయింది. చేస్తున్న పనులను ప్రోత్స హించివుంటే బిజెపి గ్రాఫ్ పెరిగేది. ఘరానా బాబులు ఆక్రమిం చగా, వారికి అనుమతుల తివాచీలు పరిచిందెవరన్నది బయటకు రావాలి. బాధ్యులైన అధికారులు శిక్ష నుంచి తప్పించుకోకుండా చూడాల్సిన బాధ్యత బిజెపిపైనా ఉంది. ప్రభుత్వ భూములలో తలదాచుకునేవా రిని అత్యుత్సాహంతో ఈడ్చిపారేసిన అధికారులు ఈ కబ్జాలకు ఎలా వత్తాసు పలికారో ప్రజలకు తెలియాలి. మహాన గరంలో వరదలు ముంచెత్తినప్పుడు గొంతు చించుకున్న బిజెపి నేతలు ఇప్పుడు గొంతు సవరించుకుని మాట్లా డుతున్నారు. అస్మదీయుల కైనా నోటీసులు, కూల్చివేతలు తప్పవని ముఖ్యమంత్రి చెప్పడం ద్వారా చేసిన హెచ్చరికలను కఠినంగా అమలు చేయాలి. అక్రమార్కులను బోనెక్కించాలి. రేవంత్‌రెడ్డి ఇమేజ్‌ను 'హైడ్రా' ఎంతవరకు తీసుకెళుతుందన్నది..రేపటి చర్యలను బట్టి ఉంటుంది. కూల్చివేతల సారథిగా పోలీసు అధికారి రంగనాథ్‌కు హైడ్రా ద్వారా వణుకు పుట్టిస్తున్నారు. అయితే కూల్చివేత చర్యలు ఆగిపోయినప్పుడు మాత్రం రేవంత్‌రెడ్డికే అప్రతిష్ట దక్కుతుంది. ఆక్రమణదారులు ప్లట్లుగా అమ్ముకుని సొమ్ముచేసుకున్నారు. వారిని గుర్తించి డబ్బులు కూడా రాబట్టాలి. కొనుక్కున్న మధ్యతర గతి ప్రజలు నష్టపోకుండా చూడాలి. చెరువులు అయినా, మూసీ రక్షణ అయినా, కఠినంగా వ్యవహరిస్తే హైదరాబాద్ బాగుపడుఉ తుంది. ఇప్పటిదాకా జరిగిన కబ్జాలు, జలాశయాలకు కల్పించిన అవరోధాలు, ఎంతవరకు దిద్దుబాటు చేయగలమో పరిశీలించి, ఆ దిశగా చర్యలు చేపట్టాలి, నగర జీవనాన్ని మరింత క్షేమం, సౌకర్యం, పర్యావరణ హితం చేయడమే కర్తవ్యాలుగా ఉండాలి. వర్షప్రవాహాలను ప్రభావితం చేసి, నిర్మాణాలు చేసినవారి నుంచి పెద్ద ఎత్తున జరిమానాలు వసూలు చేయాలి. నగర పర్యావర ణాన్ని, జలవనరులను రక్షించడానికి కఠిన నిబంధనలు తీసుకుని రావాలి. అధికార యంత్రాంగాన్ని, రాజకీయ నాయకులను కబ్జాలకు బాధ్యులను చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేర గలదు.

## రుణమాఫీ వాపస్ పేరుతో కొత్త డ్రామా

### ఎక్స్ వేదిగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్:

కేసీఆర్ రైతును రాజును చేస్తే.. మీరు అను మానిస్తూ వేధిస్తున్నారని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని, ఇచ్చేది పక్కన బెట్టి వాపస్ దృష్టి సారించారని విమర్శించారు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు పెడుతున్నా రన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో రైతులను అవమానిస్తున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. సెల్ఫీ దిగి నేను రైతునని రైతు నిరూపించుకో వాలా అని ప్రశ్నించారు. ఆడలేక మద్దెలు అడ్డు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ చేసిందన్నారు. మొన్న ఖమ్మంలో పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్ అంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మాఫీ కానీ రుణమాఫీ.. రైతులను అనుమానిస్తున్న రేవంత్ సర్కార్. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతొ కొత్త డ్రామా.. ఇచ్చేది పక్కన బెట్టి వాపస్‌పై దృష్టి. మొన్న ఖమ్మంలో ముసలవ్వ పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్. కేసీఆర్ రైతు రాజును రాజు చేస్తే.. మీరు అనుమానిస్తూ వేధిస్తున్నారు.

# సాగర్‌కు కొనసాగుతున్న వరద

### 18 గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జున సాగర్, నినాదం:

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మరోసారి జల ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో అధికారులు 18 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రికి సాగర్ వద్ద ఇన్ ఎ$^{ర}$.లో, అవుట్ ఎ$^{ర}$.లో 1,94,758 క్యూసె క్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగానే ఉంది. జలాశయ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద విద్యుత్ కాంతులతో జల ప్రవాహం కనువిందు చేస్తోంది. మరోవైపు, శ్రీశైలం జలాశ యంలోనూ వరద కొనసాగుతోంది. అధికారులు 6 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 3,11,953 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,81,008 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ 215.8070 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద జలకళతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి అనంతరం 68,807 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

# 'స్థానిక' ఎన్నికలకు సమాయత్తం

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి**
**- కాన్ఫరెన్స్‌లో జిల్లా పాలన యంత్రాంగం**

**హైదరాబాద్, ఆగస్టు 29 నినాదం న్యూస్:**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ, వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని, మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ హితవు పలికారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు.

సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంత రాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుం దన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా

పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాల ని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు సూచించారు. పంచాయతీ రాజ్ చట్టం -2018తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు.

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని అన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 20 మండలం వారిగా ఓటర్లు ఎంత మంది ఉన్నారు, ఎస్సి, ఎస్టి, బిసి, కుల గణన వారిగా లిస్టు, మహిళలు, పురుషులు జిల్లా మొత్తం ఎంత మంది ఓటర్లు ఉన్నారనే విషయం ఫిజికల్ వెరిఫికేషన్ చేసి జాబితా ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డీఓ వాసుచంద్ర, ఇంచార్జి డిపిఓ సంధ్యా రాణి, డిఎల్పిఓ తాండూర్ శంకర్ నాయక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో రుచికరమైన ఆహారం అందించాలి

**పిస్తా హౌస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని గండిమైసమ్మ చౌరస్తాలో పిస్తా హౌస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ బహుజన ప్రియులకు నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహార పదార్థాలను అందించి వ్యాపారమును అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్, అంజనేయులు, వెంకటేష్, నాయక్, విజయ్, మల్లేష్, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ నిర్ధారణకు ఇంటింటి సర్వే

**కొడంగల్ ఆగస్టు 29, నినాదం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ విషయంలో కుటుంబ నిర్ధారణ కోసం వ్యవసాయ అధికారులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వే చేయనున్నట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ తెలిపారు. గురువారం కొడంగల్ మండలంలోని హస్నాబాద్ రైతువేదికలో ఏఈఓల బృందంతో సమావేశమై రైతుల కుటుంబ నిర్ధారణ చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 29 నుండి సెప్టెంబర్ 6వ తారీఖు వరకు ఏఈఓలు ప్రతి గ్రామంలో పర్యటి స్తారని, కుటుంబ సభ్యుల వివరాలు, బ్యాంకు ఖాతా తదితరులు వివరాలు రైతులను అడిగి తెలుసుకుంటారనీ ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు రాజురాథోడ్, సుమ, వసీం, పావని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు

**కొడంగల్ ఆగస్టు 29, నినాదం న్యూస్**
కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడా కారుడు ధ్యాన చంద్,వ్యవహారిక భాషోద్యమ పితామహు డు గిడుగు రామమూర్తి ల జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్ ఎం హరిలాల్,ఉపాధ్యాయులు చంద్రశేఖర్,కాశయ్య, బాకారం మల్లయ్య, బాకారం చంద్రశేఖర్, గుంజ వెంకటయ్య, లక్ష్మీకాంత్, శివరాజ్, భవాని, అర్చన, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో కార్పొరేటర్ రావుల

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు నాగరాజు కుమార్తె మహాలక్ష్మి పుష్పలంకరణ వేడుకలకు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి లక్కోజి మురళీకృష్ణ, వెంకటాచారి, నారాయణ, దుర్గయ్య, నరసింహ, గణపతి, మధు, పిట్ల గంగాధర్, మధు, జోగారావు, ప్రసాద్, పాండు ముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి

**- రూ. 25 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం**
**- కార్పొరేటర్ శారదామనోధర్ రెడ్డి**

**జవహర్ నగర్, ఆగస్టు 29:నినాదం న్యూస్**
డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని కార్పొరేటర్ శారదామనోధర్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 25 లక్షలతో కార్పొరేటర్ శారదామనోధర్ రెడ్డి ఆధ్వర్యంలో మేయర్ శాంతి సమక్షంలో 600 మీటర్ల భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శారదామనోధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ అంతాటా మంచినీటి నల్లా కనెక్షన్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. కార్పొరేషన్లో 9వ డివిజన్ ను అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి , కార్పొరేటర్ నవీన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, నాయకులు బుజ్జి, దయాకర్చారి, బహదూర్ అలీ, బిక్షపతిగౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ శాంతి, కార్పొరేటర్ శారదామనోధర్ రెడ్డి

# కోర్టు ఆదేశాలు బేఖాతార్... !

**- యదేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణం**
**- చోద్యం చూస్తున్న అధికారులు**

**కూకట్ పల్లి, ఆగస్టు 29 (నినాదం న్యూస్) :**
కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ నిబంధనలు, కోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయనంత స్థితికి ఎగబాకారు. వారే కాదు మరోవైపు మున్సిపల్ అధికారులు కూడా అందుకేమీ తక్కువ కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు. కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్, భాగ్ అమీర్‌లోని ఓ వివాదాస్పద స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం విషయంలో కోర్టు ఆదేశాలను లెక్కచేయకపోవడం విచారాన్ని కలిగిస్తుంది. జాతీయ రహదారికి ఆనుకుని బాగ్ అమీర్ సర్వే నెంబర్ 8లో నాలుగు, ఐదు ప్లాట్ లలో 515 గజాలలో స్టిల్ట్ ప్లస్ మూడు అంతస్తులకు మున్సిపల్ అధికారులు అనుమతులు ఇచ్చారు. కాగా నిర్మాణదారుడు అనుమతి తీసుకున్న స్థలాని కంటే ఎక్కువ స్థలంలో సెల్లార్ తవ్వి, దానిపై స్లాబ్ ఏర్పాటు నిర్మించాడు. ఇది అక్రమ నిర్మాణం అంటూ మున్సిపల్ అధికారులు నోటీసు కూడా జారీ చేశారు. ఈ నోటీసుపైన కోర్టుకు వెళ్లిన నిర్మాణదారుడు స్టేటస్ కో

తీసుకువచ్చాడు. దీని ప్రకారం మున్సిపల్ అధికారులు అక్కడికి వెళ్ళకూడదు, అలాగే భవన నిర్మాణదారుడు కూడా తదుపరి నిర్మాణం చేయకూడదు. ఇది కోర్టు స్టేటస్కోలో ఇచ్చిన ఉత్తర్వు. కానీ భవన నిర్మాణదారుడు ఈ ఉత్తర్వులు ఉల్లంఘించి యదేచ్ఛగా నిర్మాణం చేపడుతున్నాడు. కాగా ఈ స్థలం అప్పటికే నిర్మాణదారులతో పాటు మరో వ్యక్తికి మధ్యల వివాదాస్పదంగా ఉంది. కోర్టు స్టేటస్ కో ఇచ్చినప్పుడు సెల్లార్ పైన స్లాబ్ నిర్మాణం మాత్రమే ఉండేది. ప్రస్తుతం సెల్లార్‌తో పాటు స్టిల్ట్ ప్లస్ మొదటి అంతస్తులు పూర్తిచేసుకుని రెండవ అంతస్తు పనులు జరుగుతున్నాయి. స్థల వివాదమైన మరో పక్షంలోని వ్యక్తి ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. జోనల్ కమిషనర్ తో పాటు, సిటీ ప్లానర్, ఉప కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. చూస్తాం చేస్తామంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారు తప్ప సదరు భవన నిర్మాణాన్ని నిలిపివేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయనతో పాటు మరికొంతమంది కూడా ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయినా ఏమాత్రం అధికారుల్లో చలనం కనిపించడం లేదు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి జరుగుతున్న ఈ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, కోర్టు చెప్పిన తర్వాత చేపట్టిన నిర్మాణాన్ని పూర్తిగా కూల్చివేయాలని, కోర్టును లెక్కచేయని సదరు నిర్మాణదారులపై క్రిమినల్ చర్యలు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికైనా అధికారుల స్పందిస్తారా? లేదా అనేది వేచి చూడాలి.

## దుర్గం చెరువుపై హైడ్రా ఫోకస్

**శేరిలింగంపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్ ప్రతినిధి)**
మాదాపూర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ అధికారుల నేతృత్వంలోని దుర్గం చెరువు పరిసరాల్లోని కాలనీలపై హైడ్రా అధికారుల ఫోకస్ పెట్టారు. దుర్గం చెరువు ఎఫ్ టిఎల్ పరిదిలో ఉన్న అమర్ కోఆపరేటివ్ సొసైటీ, డాక్టర్స్ కాలనీ, నెక్టార్ కాలనీ, కావురిహిల్స్‌లలో నివాసం ఉంటున్న వారికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. 30 రోజుల్లోపు స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసుల్లో అధికారులు పేర్కొన్నారు. ఎఫ్‌టిఎల్‌జోన్ లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి నివాసం ఉంది. మాదాపూర్ లోని అమర్ సొసైటీ, కావూరి హిల్స్ కాలనీ వాసులకు హైడ్రా నోటీసు ఇవ్వడంతో కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. నోటీసులు ఇచ్చిన ఇండ్లకు 'ఎఫ్' అని అధికారులు రాశారు. చెరువు చుట్టూ ప్రముఖుల నివాసాలు ఉన్నాయి. ఎఫ్ టిఎల్ జోన్ లో నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
వృద్ధులకు నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభిపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు గురువారం శంభిపూర్ ఎమ్మెల్సీ కార్యాలయంలో శంబిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందు కు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## చెరువులను పర్యవేక్షించిన జిహెచ్ఎంసి మేయర్

**శేరిలింగంపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్) ప్రతినిధి**
శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపి చెరువును జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సంబంధిత అధికారులతో కలిసి గురువారం గోపి చెరువు సుందరీకరణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు

సిద్ధం అయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని, గోపినగర్ స్థానిక వాసులకు స్వయంగా ఇంటికి సందర్శించి వారికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ పాలవెల్లి, ఎస్ఐ రఘు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, శానిటేషన్ డిపార్ట్మెంట్ అధికారులు వారి సిబ్బంది, గోపినగర్ వాసులు యాదా గౌడ్, గోపాల్ యాదవ్, సైదులు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన నేతలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానికంగా నెలకొన్న సమస్యలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకొచ్చారు. వాటిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

## గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక తీజ్

**- మూడవత్ రవి నాయక్**

**మహేశ్వరం, ఆగస్టు 29 ( నినాదం న్యూస్)**
గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక తీజ్ ఉత్స వాలని ఘనంగా నిర్వహిం చాలని మహేశ్వరం ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రవి నాయక్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గానుగు మార్ల తండా గ్రామపంచాయతీ మేరమ్మ యాడి ఆశీస్సులతో గిరిజనులు దినదిన అభివృద్ధి చెందాలని గిరిజన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన బంజారాల 'తీజ్ ఫెస్టివల్' ఉత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ మేరామా యాడి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుల, మతాలకు అతీతంగా పండువలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తు న్నారని కొనియాడారు. దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రాజు నాయక్, బంధువులు మిత్రులు పెద్దలు నాయకులు స్నేహితులు కుటుంబ సభ్యులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

**కీసర ఆగష్టు 29: నినాదం న్యూస్,**
నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బుద్ధవరం వేణు గోపాల్ ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటో తారీకు తర్వాత దేశవ్యాప్తంగా చేపట్టబోయే సభ్యత నమోదు కార్యక్రమం పురస్కరించుకొని సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ మాట్లాడుతు తెలంగాణలోని ప్రతి బీజేపీ కార్యకర్త ఇల్లీలు తిరిగి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్నా ప్రజా సంక్షేమ కార్యక్రమలు ప్రజలకు తెలుపలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్, విశేష ఆహ్వానితులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కాకుంట్ల చంద్ర రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లక్ష్మీ వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, మాజీ జెడ్పిటిసి సురేష్, మాజీ ఎంపిటిసి బలరాం, జిల్లా కార్యవర్గ సభ్యులు కిషోర్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, నాగ రాజు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిరామారావు బాలాజీ, తదితర సీనియర్ నాయకులు భూత్ అధ్యక్షులు పాల్గొన్నారని ప్రకటనలో తెలిపారు.

# పోలీసుల సేవలు శభాష్

## యువకుడి ప్రాణాలను కాపాడిన బ్లూ కోర్టు పోలీసులు

**మణుగూరు ఆగస్టు 29( నినాదం న్యూస్) :**

మణుగూరులో బ్లూ కోర్ట్ పోలీసుల సేవలు ప్రజలు శభాష్ అంటూ మెచ్చుకుంటున్నారు. గురువారం ఓ సింగరేణి కార్మికుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకునే ముందు కార్లో హనుమాన్ టెంపుల్ వరకు వెళ్లి కార్లో అద్దాలన్నీ మూసేసుకొని 100కి కాల్ చేయడంతో బ్లూకోడ్ పోలీసులు హుటాహుటిన ఆయన ఉన్న ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని గమనించి వెంటనే కారు అద్దాలను పగలగొట్టి ఫ్రంట్ సీట్లో స్ప్రుహ కోల్పోయి ఉన్న సింగరేణి కార్మికుని గుర్తించి వెంటనే సింగరేణి ప్రధాని ఆసుపత్రికి తరలించారు. ఆయన పురుగుల మందు చేయించినట్టు డాక్టర్లు వెల్లడించినట్లు తెలిపారు. ఏమాత్రం పోలీసులు జరిగి ఉంటే ఒక నిండు ప్రాణం పోయేదని ఈ బ్లూ కోడ్ పోలీసులు సేవలను ప్రజలు శభాష్ అనిలిచిపోయిన నిలిచిపోయిన మెచ్చుకుంటున్నారు. మణుగూరు ప్రాంతంలో ఏ సంఘటన జరిగినా క్షణాల్లో సంఘటన స్థలాల కు చేరుకుంటున్న బ్లూ కోర్ట్ పోలీసులు సేవలను పలువురు అభినందిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యువత పెడ త్రోవ పట్టి డ్రగ్స్ మద్యం గంజాయి లాంటి మత్తు పదార్థా లకు అలవాటు పడి కొన్ని కొన్ని సందర్భాల్లో తన స్పృహను తన కోల్పోయి ఇటువంటి ఆత్మహత్యలు చేసుకునేందుకు పాల్పడుతున్నట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి. పోలీసుల దర్యాప్తులో ఇటువంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో కుటుంబ కలహాలు భార్యాభర్తల మధ్య గొడవలు ఆస్తి గొడవలు ఫైనాన్స్ గొడవలు తదితరులాంటివి సంఘటనలు ఈ ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడైంది. ఇటువంటి వారిలో ప్రవర్తన మార్పు తెచ్చేందుకు పోలీసులు కూడా అనేక సభలు సమావేశాలు నిర్వహించి యువకులకు కొన్ని సూచనలు సలహాలు ఇస్తున్నారు అయినా యువతలో మార్పు రాకపోవటం శోచనీయమని నిపుణులు వెల్లడిస్తున్నారు. చిన్నతనం నుండే పిల్లలకు తల్లిదండ్రులు క్రమశిక్షణ తో పెంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే ఇటువంటి సంఘటనలు పాల్పడే వారి సంఖ్య సమాజంలో తగ్గిపోతుందని పోలీసు అధికారుల అభిప్రాయం. భావోద్వేగానికి లోనై యువకులు మహిళలపై కూడా చిన్న పిల్లలపై కూడా లైంగిక దాడులకు పాల్పడుతున్నట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది. నేర ప్రవృత్తి లైంగిక దాడులపై పోలీసులు కాలేజీలలో విద్యార్థులతో సెమినార్లు కూడా నిర్వహిస్తూ యువతకు అనేక సూచనలు సలహాలు కూడా ఇస్తున్నారు. మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో అనేక సెమినార్లు నిర్వహిస్తూ ఈ మత్తు పదార్థాలు బానిసత్వం నేర ప్రవృత్తి తదిత ర విషయాలపై యువతకు బోధించారు. ఇటీవల మారిన చట్టాలపై కూడా నేర ప్రవృత్తి తీవ్రత ఎంతవరకు ఉంటుందో అటువంటి విషయాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అయినా యువకుల్లో మార్పు రాకపోవడం క్షణాల్లో ఆత్మహత్యానికి పాల్పడటం హత్యలకు పాల్పడటం సమాజానికి తలవంపుగా మారుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**- అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్**

**ఆళ్లపల్లి ఆగస్టు 29 నినాదం న్యూస్**

మండలంలోని పంట రుణమాఫీ కానీ రైతులకు ఎలాంటి ఆంక్షలు, షరతులు లేకుండా వెంటనే ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయ కులు తాసిల్దార్ కార్యాలయం ముట్టడించి నిరసన తెలిపి డిప్యూటీ తహసిల్దార్ అనూషకు వినతి పత్రం అందజేశారు. తదనంతరం భద్రాది జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సురేష్ మాట్లాడుతూ... రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. కానీ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న రైతులకు రుణమాఫీ చేసే విషయంలో ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని నూతనంగా రైతులకు పంట రుణాలు ఇవ్వాలని రైతు భరోసా ఎకరానికి 15000 అందించాలని కౌలు రైతులకు రుణమాఫీ భరోసా కల్పించాలని రైతులు పండించే ధాన్యానికి 500 బోనస్సు చెల్లించాలని వారన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేగులగూడెం పంచాయతీ కార్మికుడు మృతి

**- మృతుడికి ఘన నివాళులర్పించిన కార్మిక సంఘం నేతలు**

**కారేపల్లి, ఆగస్టు 29 (నినాదం న్యూస్):**

కారేపల్లి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు ఎప్పె శ్రీను అనారోగ్యంతో ఖమ్మంలో ఆసుపత్రిలో బుధవారం మరణించారు. మృతదేహాన్ని రేగులగూడెంలోని తన నివాసంలో ఉంచగా సిఐటియు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ సీనియర్ సింగరేణి మండల కమిటీ ప్రతినిధిబృందం మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్మిక యూనియన్ మండల అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ అధ్యక్షతన సంస్మరణ కార్యక్రమం జరగగా ఒక నిమిషం మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ.. ఎప్పె శ్రీను విధినిర్వహణలో నీతి నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ విధులను నిర్వహించేవాడు అని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం కార్యక్రమాల్లో, సమావేశాల్లో రెగ్యులర్గా పాల్గొనడం సంఘం పట్ల ఉన్న విధేయతకు నిదర్శనమని కొనియాడారు. మల్టీపర్పస్ విధానం పేరుతో కార్మికులకు శ్రమను దోచుకోవడమే కాకుండా ప్రభుత్వాలు పిఎఫ్ ఈఎస్ఐ పర్మినెంట్ సౌకర్యాలు లేక రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామపంచాయతీ కార్మికులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన సరైన టైంలో అనారోగ్యానికి వైద్యం అందక ఇబ్బందులు పడుతూ ట్రీట్మెంట్ లేట్ కావడంతో శ్రీను ఇబ్బందులు పడ్డాడని తెలియజేశారు. మృతుడి దహన ఖర్చులకు ఐదు వేలు ఇవ్వటం మినహా ప్రభుత్వం నుంచి డిపార్ట్మెంట్ నుంచి ఎలాంటి సహకారం అందడం లేదని కార్మికులు చనిపోతే వారి కుటుంబాలు భవిష్యత్తు ఏమిటో అర్థం కాని స్థితిలో ఉన్నదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి స్కీం వర్కర్స్,కాంట్రాక్టు బేసిక్ లో పనిచేస్తున్న కార్మికులకు, మల్టీపర్పస్ వర్కర్స్ కి పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు బోల్ల కొమరయ్య, మూడ్ హిట్లర్, బానోతు మోతి, సూర్యం, వజ్జా భాస్కర్, ఆదెర్ల గౌతమ్, అచ్చయ్య, రాధా, నంద, రాందాసు, కోటేష్, చల్ల నాగేష్, అర్జున్రావు, భద్రం, నాగరాజు, ఆదెర్ల శ్రీను, మురళి, కేలోతు మురళి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచశాంతిలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలి

## ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం న్యూస్):**

ప్రపంచ శాంతి కోసం ఏ స్థాయిలో ఉన్నా మనం అంతా భాగస్వాములం కావాలని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. గురువారం నాడు ఆయన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండలం చేగూరులోని కన్హ శాంతి వనములో వెల్నెస్ సెంటర్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో నెలకొన్న అశాంతి నిర్మూలనకు శాంతి మార్గమే ప్రధానమని, అందుకు మానసిక పరివర్తన చెందాలని మానసిక పరివర్తనకు ధ్యానమే ఏకైక మార్గం, పరిష్కారమన్నారు. ధ్యానంపై దృష్టి పెట్టి నిర్మించిన కన్హ శాంతి వనం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరమని తెలిపారు. ఏ సమస్యలు ఉన్న వారైనా కన్హ శాంతి వనంలో ధ్యానం చేసుకునేందుకు కావలసిన అన్ని రకాల వసతులు ఉన్నాయని, ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే శంకర్ కోరిక మేరకు శాంతి వనాన్ని సందర్శించానని తెలిపారు. ధ్యానం కోసం ఎంతో ఖర్చు చేసి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్తారని, తక్కువ ఖర్చుతో ఇక్కడే ధ్యానం చేసుకునేందుకు శాంతి వనంలో ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. కులం, మతం ప్రాంతంతో తేడా లేకుండా, నిరు

పేదలు కూడా ఉచితంగా ధ్యానం చేసుకునేందుకు ఒక డార్మెటరీ నిర్మించడం అభినందనీయమ న్నారు. వ్యవసాయాన్ని శాస్త్రీయంగా ఎలా నిర్వహి ంచాలనే విషయంపై శిక్షణ ఇస్తున్నారని, అనేక రకాల మెడిసినల్ ప్లాంట్లను ఇక్కడ సాగు చేస్తున్నా రని తెలిపారు. వాతావరణాన్ని నియంత్రిస్తూ ఏ పంట అయినా ఎలా పండించాలో ఇక్కడ అను భవంలో తెలుసుకోవచ్చని సూచించారు. యువత ను ప్రోత్సహించేందుకు క్రికెట్ స్టేడియంను నిర్మించారు, పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు స్కిల్స్ డెవలప్మెంట్ కార్యక్రమా న్ని వీరు నిర్వహిస్తున్నారని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా పని చేసే వారిని ప్రోత్సహించడం బాధ్యతగా భావించి శాంతి వనాన్ని సందర్శించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, హెల్త్ సెంటర్ గ్లోబల్ గైడ్ దేవర్డ్ దార్జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

## మణుగూరులో భారీ ర్యాలీ

**మణుగూరు ఆగస్టు 29 ( నినాదం న్యూస్) :**

మహిళా రిజర్వేషన్ బిల్లును బే షరతుగా అమలు చేయాలని కోరుతూ మణుగూరులో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పట్టణంలో జిల్లా వ్యాప్తంగా మహిళలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళల నిరసన ఆందోళనకారులతో ఆయన మాట్లాడు తూ ఎంతోకాలంగా మహిళలు ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లును గత ప్రభుత్వాలు అమలు చేయకుండా జాప్యం చేసిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ మహిళల శ్రేయస్సు కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ చట్టాన్ని కూడా సవరిస్తు న్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రంలో దేశంలో మహిళలపై జరుగుచున్న అగత్యాలు అత్యాచారాలు లైంగిక వేధింపులు అధికంగా పెరిగిపోవడం బాధాకరమని దీనిలో భాగంగానే మహిళలు రక్షణ కొరకు మహిళా బిల్లును ప్రవేశ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళల

రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వము మహిళా బిల్లును అమలు చేసేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటు ందని ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. ఎక్కడైతే మహిళలకు న్యాయం జరుగుతుందో ఎక్కడైతే స్వేచ్ఛగా మహిళలు సంచరిస్తారో అక్కడే సమాజం అభివృద్ధి సమాజ సాధికారత సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. మహిళా

బిల్లును పార్లమెంట్లో అమలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికార బీజేపీ పార్టీపై ఒత్తిడి చేస్తుందని తద్వారా పార్లమెంట్లో మహిళా బిల్లు అమలు జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోండి

## ఉత్సవ కమిటీలతో డిఎస్పి సమావేశం

**మణుగూరు ఆగస్టు 29( నినాదం న్యూస్) :**

గణేష్ ఉత్సవాలలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవ పీస్ కమిటీలు తగు బాధ్యతలు చేపట్టాలని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన కార్యాలయంలో జరిగిన గణేష్ ఉత్సవ కమిటీలు మణుగూరు అశ్వాపురం పినపాక కరకగూడెం మండలాలకు చెందిన ఉత్సవ పీస్ కమిటీలతో ఆయన సమావేశం అయి మాట్లాడారు. గణేశ్ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పోలీసులు మైక్ పర్మిషన్లు తీసుకుంటూ శాంతి భద్రతలను కాపాడుతూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవాల్లో పీస్ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ పూర్తి

బాధితులు వహించాలని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల్లో అల్లరి మూకలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా పీస్ కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవం అనంతరం నిమజ్జన కార్యక్రమంలో కూడా శాంతి భద్రతలు తలెత్తకుండా ఊరేగింపు విషయంలో గోదావరి నదిలో నిమజ్జనం చేసే సందర్భాల్లో పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఊరేగింపు సందర్భంలో టపాసులు కాల్చే యువకులకు పీస్ కమిటీ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. టపాసులు వలన ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిమజ్జన సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే యువకులు పట్ల పోలీస్ నిగా ఉంటుందని విఘాతం కలిగించే వారు పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# ఏకపక్షంగా కౌన్సిల్

- కోరం పూర్తి కాకుండానే సమావేశం
- అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ పురపాలకం
- బహిష్కరించి బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆరోపణలు

**ఇల్లందు,ఆగస్టు29(నినాదం న్యూస్):**

కోరం పూర్తికాకుండానే ఏకపక్షంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని బీఆర్ఎస్

కౌన్సిలర్లు ఆరోపించారు. గురువారం ప్రకటనలో బహిరంగ ఆరోపణలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యాదగిరి తలపెట్టిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి 24 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో మెంబర్ ఎమ్మెల్యేతో కలిపి 25 మంది కౌన్సిల్ సభ్యులలో 13 మంది ఆమోదం తెలపకుం డానే కోరం ఎలా పూర్తి చేస్తారంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రశ్నించారు. మెజారిటీ కౌన్సిల్ సభ్యులు హాజరు కాకుండా నియమ నిబంధనల పాటించకుండా ఏకపక్ష దోరణితో మున్సిపల్ సమావేశం నిర్వహించడం పట్ల చట్ట విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపిన బిల్లులను ఆమోదం తెలిపినట్టుగా మినిట్స్‌లో యాడ్ చేయటం మున్సిపల్ చట్టానికి విరుద్ధమంటూ సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించినట్లు అందులో పేర్కొన్నారు. కాగా ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం కొన్ని వార్డులలో శానిటేషన్, దోమల బెడద,పారిశుద్ధ్య సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ కౌన్సిల్ ముందుకు కదులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చరిత్రలోనే ఇటువంటి మున్సిపల్ సమావేశం జరిగింది లేదంటూ దుయ్యబట్టారు. జరిగిన మున్సిపల్ సమావేశం పూర్తిగా మున్సిపల్ చట్టానికి మున్సిపల్ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను వారి నిర్ణయాలను ఆమోదం తెలుపని వాటిని ఎలా ఆమోదయోగ్యం చేస్తారంటూ మండిపడ్డారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పట్ల ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల కోసం పోరాడుతామని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగే ప్రతి అంశాన్ని కూడా ప్రజలకు చేరవేస్తామని పేర్కొన్నారు.

**కోరం పూర్తయింది**

**- కమిషనర్**

బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేసిన ఆరోపణలతో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరిని 'నినాదం' విలేకరి సంప్రదించగా కోరం పూర్తి అయ్యాకనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు.

# అనునిత్యం ప్రజా సమస్యల కోసం

**- ఎవరికీ ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపు తట్టండి**
**- నియోజకవర్గ ప్రజలకు మంత్రి పొంగులేటి హామీ**

**ఖమ్మం రూరల్, ఆగస్టు 29 నినాదం న్యూస్**

పాలేరు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తానని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం తనను కలిసిన ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ నేతలకు ఆయనపై విధంగా స్పందించారు. బుధవారం నినాదం దినపత్రికలో వచ్చిన వార్తను స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. వరంగల్ క్రాస్ రోడ్‌లోని ప్రజలకు వైకుంఠధామం లేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా చౌక ధరల దుకాణం లేకపోవడంతో పాటు పలు రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై మంత్రి ఎలాంటి సమస్యలు ఉన్న ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అదేవిధంగా కార్యకర్తలు కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని కోరారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**సత్తుపల్లి, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**

పెనుబల్లి, కల్లూరు మండలంలో గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్యటించారు. పర్యటనలో భాగంగా పెనుబల్లి రైతు వేదిక వద్ద పెనుబల్లి మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన 98 మంది లబ్ధిదారులకు రూ. 27,13,000 రూపాయల చెక్కులను, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్‌కి సంబంధించిన రూ.1,00,116 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. ఈ క్రమలోనే కల్లూరు రైతు వేదిక వద్ద కల్లూరు మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన141మంది లబ్ధిదారులకు రూ. 35,69,500 రూపాయల చెక్కులను, కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్‌కి సంబంధించిన 52 మంది లబ్ధిదారులకు రూ.52,06,032 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏ.ఎం.సి చైర్మన్ నిరజా ప్రభాకర్ చౌదరి, పెనుబల్లి మండలానికి చెందిన లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి వరం

**- సొంటిరెడ్డి పున్నారెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**

ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. గాజులరామారం డివిజన్ పి పి నగర్కు చెందిన సతీష్ తల్లి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. ఖరీదైన వైద్యం చేయించుకొనుటకు కావలసిన ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకొని సొంటి రెడ్డి పున్నా రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా 45,500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేయించి గురువారం చెక్కును పున్నారెడ్డి సతీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యము పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి వైద్య ఖర్చులకు అవసరమైన ఆర్థిక సహాయంను ముఖ్యమంత్రి సహాయనిధి పథకము ద్వారా పేద ప్రజలకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వము కాంగ్రెస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ ప్రజల సమస్యలను తీరుస్తారని వివరించారు.

# కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 నినాదం న్యూస్):** హైదరా బాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థ సారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వ హణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యం తరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రి యను నూరుశాతం పూర్తిచేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 మండలాల పరిధిలో 248 గ్రామ పంచాయతిల పరిధిలో 2092 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డులు వారిగా కుటుంబ సభ్యు ల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాభితా మెర్జింగ్ జరుగు తున్నట్లు తెలిపారు.

టి.ఈ. పోల్ సాఫ్ట్ వేర్ నందు ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతు న్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50శాతం వరకు ఓటరు జాభితా మెర్జింగ్ పూర్తి చేశా మని, మిగిలిన 50శాతం రానున్న రెండు రోజుల్లోపూర్తి చేస్తామని అన్నారు.

సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబి తాపై సెప్టెంబర్ 7 నుంచి 13వరకు అభ్యం తరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9న గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా లో సమావేశం నిర్వహించి సూచనలు, సల హాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామన్నారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలి పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారా యణరావు, జడ్పి సీఈవో విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగా గౌరోజు శ్రీనివాస్

**కాటారం ఆగస్టు 29 (నినాదం న్యూస్):** కాటారం మండలం లోని ఎర్రగుంటపల్లి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగా గౌరోజు శ్రీనివాస్‌ను గ్రామ పెద్దలు యువకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన పెద్దలకు యువకులకు గౌరోజు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా గణేష్ మండపం దగ్గర 9 రోజులు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని శ్రీనివాస్ ఒక ప్రకటన తెలిపారు.

## మల్లయ్య యాదవ్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

**మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు**

**కోదాడ,ఆగస్టు 29(నినాదం న్యూస్):** కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలుపుకున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు తెలిపారు గురువారం కోదాడ పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వ దౌఖానాలో 24 గంటలు వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందుల తోపాటు డాక్టర్లు నియమించి ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్న ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మట్టి ఇసుక రవాణాలో జరిగిన అక్రమాలు గుర్తు చేసుకోవాలన్నారు ప్రభుత్వ సహకారంతో లిఫ్టులు రిపేరు చేయించి చివరి ఆయకట్టు భూములకు నీరు అందించిన ఘనత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాదా అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ప్రజా ప్రతినిధులు కవితను విమర్శించలేదని సాక్షాధారాలను బట్టికోర్టులు తీర్పు తెలుపుతాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు చందు నాగేశ్వరరావు రావెళ్ల కృష్ణారావు కౌన్సిలర్ ఎండి ఫాతిమా కాజా నెమ్మాది దేవమని పారా వెంకటేశ్వర్లు మైలారపు శెట్టి భాస్కర్ కందరబోయిన పెదవేలాద్రి పసుపులేటి నరసింహారావు సుంకర నాగయ్య లైటింగ్ ప్రసాద్ ముస్తఫా చింతపండు నరసింహారావు చందు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు కృషి చేయాలి

- **బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి**

**కోదాడ,ఆగస్టు 29 నినాదం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్త,నాయకుడు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం అనంతగిరి మండలంలోని గొంద్రియల, కొత్తగూడెం గ్రామలలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశంలో ఆయన పాల్గొని మండల నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మొదట గొంద్రియల గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపాల్ రెడ్డిని కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోండియాల గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షుడు గంగూరి సంతోష్, మాజీ ఎంపీటీసీ మన్నే కృష్ణవేణి హరీ ష, ఉషారాణి హనుమంతరావు, కొత్తగూడెం గ్రామానికి చెందిన నాయకులు కొండలరావు, సైదులు రాము నాయ క్, మండలం నాయకులు పూర్ణచంద్రరావు అప్జల్ మాజీ సర్పంచ్ బుజ్జీ శ్రీనివాస్, భూక్యా బోస్, ఎస్ డి సైదా, ఏడుకొండలు, ధన్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం సిద్ధం

- **మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు**
- **మహిళలు లైంగిక వేధింపులకు గురైతే తక్షణమే పోలీసులను సంప్రదించండి**
- **కోదాడలో షీ టీమ్స్ కార్యాలయం ప్రారంభంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**కోదాడ,ఆగస్టు 29 (నినాదం న్యూస్):** ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు, మహిళపై అఘాయిత్యాలకు పాల్పడితే నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉందని, ఈ విషయాలలో పోలీసులకు ఎప్పుడు మా సహకారం ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో కోదాడ సబ్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయా న్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ.. మహిళల కు భద్రత కల్పించడం లో భాగంగా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని పోలీసు శాఖకు అభినందనలు తెలు పారు. మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్‌ను సమర్థ వంతంగా అణచివేయాలని, మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరారు. ఇంట్లో, పని చేసే చోట, కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఏదోం కంగా ఆడవారికి అవమానం జరుగుతూనే ఉన్నది, దా డులు జరుగుతూనే ఉన్నవి అని, అలాంటి సంస్కృతి మారా లని ఒక మహిళగా అవేదన వ్యక్తం చేశారు. మహిళను గౌరవించాలి, ఆమెకు తగిన ప్రాధాన్యం ఉండాలని అన్నారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి, కోదాడ పట్ట ణంలో, నియోజకవర్గంలో ఈవ్ టీజింగ్ లేకుండా చేయ డంలో షీటీమ్స్ బాగా పని చేయాలని కోరారు. ఫిర్యాదు లపై త్వరగా స్పందించి బాధిత మహిళలకు బరోసా కల్పిం చాలని కోరారు. కళాశాలలు, కాలనీలు, అపార్ట్మెంట్స్, గ్రామాల్లో మహిళా భద్రత, షీటీమ్స్ కార్యకలాపాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక పోలీసులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

**మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం...**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్...**

సూర్యాపేట జిల్లా కేంద్రంగా షీటీమ్స్ పని చేస్తున్నాయని, మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, పూర్తి స్థాయి రక్షణ కల్పించడం పోలీసు లక్ష్యం అన్నారు. ఈవ్ టీజింగ్ జరిగే ప్రాంతాలు గుర్తించి సాధారణ పౌరుల్లాగా కలిసిపోయి ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలు గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. మహిళా దాడులకు సంబంధించి మహిళలు ధైర్యంగా పిర్యాదు చేయాలి అని కోరారు. అవస రాన్ని బట్టి పిర్యాదు యొక్క వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. పిర్యాదు చేయడానికి 8712686056 కు, డయల్ 100 కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మునిస్పల్ చైర్పర్సన్, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, సిఐలు రజిత రెడ్డి, రాము, చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్సైలు, షీ టీమ్స్ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## బస్వాపూర్‌లో దొంగల బీభత్సం.. కత్తితో దాడి

**కాటారం ఆగస్టు 29 నినాదం న్యూస్):** కాటారం మండలంలో బస్వాపూర్‌లో దొంగలు బీభత్సం సృష్టిం చారు. అర్ధరాత్రి కిరాణా షాప్ లో ముగ్గురు గుర్తు తెలి యని వ్యక్తులు చొరబడి స్వర్ణలత. తిరుపతి భార్యాభర్తల పై దాడి చేశారు. కత్తితో బెదిరించి, తిరుపతిని కట్టేసి భార్య గొంతు తీవ్రంగా గాయపరిచారు ఇంటిలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం, లక్ష రూపాయల నగ దు బజాజ్ ప్లాటినం బైక్ ఎత్తుకెళ్లారు. దొంగల దాడిలో గాయపడ్డ స్వర్ణలత భూపాల్ పల్లి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కాటారం సిఐ నాగార్జున రావు 4 టీమ్స్ తో విచారణ జరిపి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, సిసిఎస్ వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించా రు. జిల్లా అదనపు ఎస్పి బోనాల కిషన్. డిఎస్పి రామ్మో హన్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు.

డీఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరా ఆధారంగా విచా రణ వేగంగా కొనసాగుతుంది. మండల ప్రజలు ఎవరు కూడా భయ భ్రాంతులకు గురికాకుండా, చుట్టుప్రక్కల ఎవరైనా వ్యక్తు లు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ తెలిపారు.

## ఎల్ఓసి మంజూరు చేసిన మంత్రి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 నినాదం న్యూస్):** జయ శంకర్ భూపా లపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రానికి చెందిన దందేర సత్యం నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు న్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి తెలుపగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్స్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందించారు .

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం న్యూస్):** వర్ధన్నపేట పట్టణం మండల పరిధిలోని అనారోగ్యానికి గురైన 87 మంది బాధితులకు మంజురైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు సుమారు 22 లక్షల 76వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా, ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, కొండేటి అనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్, మండల నాయకులు, పలు గ్రామాల అధ్యక్షులు, వర్ధన్నపేట మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలోనే క్రీడల్లో రాణించాలి

**చింతపల్లి, ఆగస్టు 29 ( నినాదం న్యూస్) :** పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడలలో రాణిం చడానికి ప్రయత్నించాలని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. మండలంలోని వీటి నగర్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ విద్యార్థులలో మానసిక వికా సంతోపాటు శారీరిక దారుఢ్యం పెం పొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడ తాయన్నారు. పంద్రాగస్టు సందర్భంగా పాఠశా లలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థు లకు తన సొంత ఖర్చుతో సుమారు పదివేల రూపాయల విలువగల బహుమతులను ఆయన పంపిణీ చేశారు. క్రీడలతోపాటు విద్య పట్ల శ్రద్ధ వహించా లని విద్యార్థులను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఎంపి పి. భవాని పవన్ కుమార్ పాఠశాలకు ఆటల పోటీల కోసం పదివేల రూపాయలు ఇస్తూ వస్తున్నారని అందుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె అన్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు బాల్ రెడ్డి , ఎండి. అన్వర్, ఫిజికల్ డైరెక్టర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడండి

**నూతనకల్ ఆగస్టు 29 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని పలు పాఠశాలలు ఉన్నత మరియు ప్రాథమిక తాళ్ల సింగారం, బక్కహేమ్లతండా, అంగన్వాడి సెంటర్లు మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీత గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు భోజన వసతి పై విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను కూరగాయలను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవా లని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాముని నాయక్, ప్రధానోపాధ్యాయుడు సోమయ్య గౌడ్ ,ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే ఉత్తం దంపతులపై ఆరోపణలు...

- **కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ**
- **జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి**

**కోదాడ, ఆగస్టు 29(నినాదం న్యూస్):** నియోజకవర్గంలో తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉత్తమ్ దంపతులపై ఆరోపణలు చేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి...అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 లోపు మూడు విడతలు పూర్తి చేసిందని, రైతుల కళ్ళల్లో ఆనందం చూసి ఓర్వలేని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ఎక్కడ రైతులు ఇక టిఆర్ఎస్ ను మర్చిపోతారు అనే ఉద్దేశంతో... లేనిపోని లెక్కలు తోటి రైతులను అయోమయానికి గురి చేసేందుకు అడ్డదారులుతొక్కుతుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే , మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదంటూ చెప్పడం హాస్యస్పదంగా ఉంద న్నారు. నిత్యం ప్రజల్లో ఉండి తన హయాంలో సాధించింది ఏమిటంటే మట్టిదందా, ఇసుక దందా , గంజా యి దందా తప్ప తాను చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. నీ హయాంలో ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో భయం భయంగా బతికారని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బహుజనులకు ఎప్పుడు అండగా ఉందని, కానీ నువ్వు గత ఎన్నికల్లో బహుజన వాదం తో గెలిచి నాటి బహుజన బిడ్డ మున్సిపల్ చైర్మన్ ను పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద అవమానపరిచి సంఘటన నియోజకవర్గం ప్రజ లకు ఇంకా గుర్తే ఉందన్నారు. హైడ్రా చట్టం ముందు ప్రయోగించింది కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లం రాజు అనే విషయం నీకు తెలియదా అని ప్రశ్నించారు. ఇకనైనా మల్లయ్య యాదవ్ తన పద్ధతిని మార్చు కొని కోదాడ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందిస్తే బాగుం టుందని, అర్థరహితమైన ఆరోపణలను చేస్తూ నియోజకవర్గం ప్రజల మధ్య చులకన కావద్దని సూచించారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

- **జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భేటీ**
- **తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి**

**హుజూర్ నగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మంజూరి ప్రక్రియను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించబోతున్నారని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం లో రహదారి బంగ్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వర ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ ఎన్ పి ఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో మూడు దఫా లుగా చర్చలు జరిపామని చర్చలో భాగంగా ఒక హైపవర్ కమిటీ ఇన్ ఏర్పాటుచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రూట్ క్లియర్ చేసినట్టు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి తో రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల మంజూరి విషయంలో ముఖ్యమంత్రి ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత అక్రిడేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా 25వేల పైచిలుకు ఉన్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఉన్నందున ఈలోపు నూతన అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధిక అక్రిడేషన్లు ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్ జర్నలిస్ట్ సొసైటీ 70 ఎకరాల స్థలం విషయంలో సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామన్నారు. రాష్ట్రవ్యాప్తం గా జర్నలిస్టుల సమస్యల పట్ల నిబద్ధతగా ప్రభుత్వం ఉందన్నారు. పట్టణంలో నీ రహదారి బంగ్లాలో ఆయనకు ఘన స్వాగతం పలికి మీడియా అకాడమీ చైర్మన్ హోదాలో మొట్టమొదటిసారిగా హుజూర్ నగర్ విచ్చేసిన కే శ్రీనివాస్ రెడ్డిని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలో శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం హుజూర్‌నగర్‌లో టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోల ఉదయభాను ఫోటు ఉపేందర్ లకు ఇటీవల వివాహం జరగగా ఆ దంపతులను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. సమావేశంలో ఎన్. నరేందర్ రెడ్డి , బసవోజు శ్రీనివాసచారి, షేక్ జాన్ బాషా, దేవరం వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, ఇట్టి మల్ల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, షేక్ నాగుల్ మీరా, బాదే రాము, మల్లం వెంకటేశ్వర్లు, ఆత్కూరు వెంకటేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**చింతపల్లి, ఆగస్టు 29 (నినాదం న్యూస్):** దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా పెద్దమ్మ తల్లి,ముత్యాలమ్మ తల్లి ఆలయాలలో పూజలు నిర్వహించి ప్రత్యేక బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేశ,మాజీ వార్డు సభ్యులు నక్కనమోని శ్రీను, దెంది వినోదమ్మ జంగిరెడ్డి, యాదవులు, నక్కనమోని నాగరాజు,చాట జంగయ్య,నర్సింహ్మ, యాదయ్య,మల్లేష్,సత్తారి, వెంకటయ్య, మహేష్, మల్లేష్, కడారి వెంకటయ్య,సాయి,శ్రీశైలం,మహేష్, నక్కనమోనియాదగిరి, మల్లేష్, రామకృష్ణ,లక్ష్మణ్,జంగయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేయరాదు

## సృష్టి హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం న్యూస్)** డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి వస్తె తప్పకుండా రక్తనమూనాలను ఎలిజా పరీక్షలకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం వనపర్తి వనపర్తి పట్టణంలోని సుధా నర్సింగ్ హోమ్, సృష్టి హాస్పిటల్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.

ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, ఎంత చార్జి వసూలు చేస్తున్నారు అనే వివరాలతో పాటు సీజనల్ వ్యాధి అనుమానిత రోగుల నుండి రక్త నమూనా సేకరించి ఎలిజా పరీక్షలకు తప్పనిసరిగా పంపించాలని ప్రైవేట్ డాక్టర్లను ఆదేశిం చారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయ వద్దని చికిత్సకు ఎంత చార్జి తీసుకుంటారో సూచిక బోర్డు పెట్టాలని సూచించారు.

గర్భిణీలు ప్రసవానికి వస్తె సిజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు జరిగేవిధంగ చూడాలన్నారు. తప్పనిసరి అయితే తప్ప సిజేరియన్ చేయొద్దని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ప్రసవాల రిజిస్టరు పరిశీలించారు. సెల్లార్ ను కేవలం వాహనాల పార్కింగ్‌కు మాత్రమే ఉపయో గించాలని ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.

సృష్టి హాస్పిటల్ లోని సెల్లార్ లో ఎక్సేరే గది ఉండటం, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతరత్రా సామాన్లు ఉండటం గమనించిన కలెక్టరు మున్సిపల్ ఇంజనీరును పిలిపించి చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. సెల్లార్‌లో కేవలం వాహనాలు నిలిపేందుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని తెలిపారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం జంగిడిపురం ఎస్సీ ప్రిమెట్రిక్ బాయ్స్ హాస్టల్‌ను సందర్శిం చిన కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.

డైనింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషితను ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని వార్డెన్‌ను ఆదేశించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషిత, వైద్యులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి

**నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 29 (నినాదం న్యూస్)**: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. గురువారం జిల్లా అధ్యక్షులు కే.రామ్మోహన్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు భోజా రావు మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు డిఏలు రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని,దీని మూలంగా రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా పిఆర్సి కమిటీని వెంటనే రిపోర్టు విడుదల చేసేలా 30 శాతంతో ఫిట్మెంట్ చెల్లించే విధంగా చర్యలు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్మోహన్ జిల్లా కోశాధికారి ఈ.విల్. నారాయణ, ఉపాధ్యక్షులు లావు వీరయ్య, జిల్లా నాయకులు వెంకట్రావు,శిర్ప హనుమాన్లు, దీన సుజన, ప్రసాద్ రావు, రాధాకృష్ణ, సిర్ప లింగం, తది తరులు పాల్గొన్నారు.

## ఐదవ టౌన్ ఎస్ఐకి సన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం న్యూస్)** : ఇటీవల ఐదవ టౌన్ ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన గంగాధర్‌ను వర్ని రోడ్ భీమ్ సేన మాల సంఘం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువా రం ఐదవ పోలీస్ స్టేషన్ లోని ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కు సంబంధించి డైరీ ని అధ్యక్షులు రామచందర్ గైక్వాడ్ ఎస్ఐకు అందించారు. ఈ సందర్భంగా ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణుక నగర్ సాయి నగర్ శ్రీ రామ్ నగర్ సంతోష్ నగర్ ఇందిరాపూర్ లలిత నగర్ ప్రాంతాల్లో రాత్రి సమయంలో పోలీసు గస్తిని పెంచాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచందర్ గైక్వాడ్, మారుతి, కార్యవర్గ సభ్యులు టి రాజు, అశోక్, నాందేవ్, దత్త, శ్రీ రామ్ నగర్ కాలనీ అధ్యక్షులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భూదాన భూములను రక్షించాలి: గిరి ప్రసాద్

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం న్యూస్)** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో భూదాన భూములను రక్షించాలని రాష్ట్రసర్వో దయ మండలి మహబూబ్నగర్ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ గిరిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి జిల్లా భూదాన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని గురువారం సర్వోదయ మండలి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) భాను ప్రకాష్ కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్కు వినతిపత్రం పంపుతామని భాను ప్రకాష్ చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 41 వేల ఎకరాల భూదాన భూములు ఉండగా, అందులో 10,000 ఎకరాలను పంపిణీ చేశారన్నారు. మిగిలిన 31 వేల ఎకరాల్లో పలుచోట్ల భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. వాటిని రక్షించేందుకు పలు చర్యలు చేపట్టాలని కోరారు. ధరణి వెబ్సైట్లో 'భూదాన భూముల' సర్వే నెంబర్లకు ఎదురుగా 'భూదాన భూములు'అని నమోదు చేయాలన్నారు. దీనివల్ల ఆ భూములు కొనకుండా అమ్మకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. పేదలు దున్నుకుంటున్న భూదాన భూములు మినహా భూస్వాములు ఆక్రమించుకున్న భూములను కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో భూదాన భూముల వద్ద 'భూదాన భూముల'ని ఎమ్మార్వోలు బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. 'రాష్ట్రభూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటుకు ప్రతి జిల్లా కలెక్టర్ ప్రతిపాదన పం పాలని రాష్ట్ర సర్వోదయమండలి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లా లోని కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు, కలెక్టర్లు ప్రతిపాదనలు పంపితే 'రాష్ట్ర భూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటు కు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. సర్వోదయమండలి జిల్లా అధ్యక్షుడు జే రమేష్, కమిటీ సభ్యుడు కే శ్రీరామ్, గోపాల్, నాయకులు గోపాలకృష్ణ, కాకం బాలస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నాందేడ్‌కు ఎగుమతి చేస్తున్న గుట్కా పట్టివేత

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం న్యూస్) : మహారాష్ట్రలోని నాందేడ్ కు ఎగుమతి చేస్తున్న నిషేధిత గుట్కాను జిల్లా కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. టూ టౌన్ పోలీసులు ఆర్ ఆర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో తరలిస్తున్న 20 బ్యాగుల గుట్కా పట్టుబడింది. గుట్కా తరలిస్తున్న అంకుశ్ జాదల్ వార్, శివాజీ గైక్వాడ్ ను పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ కు చెందిన సుల్తాన్ దగ్గర నాందేడ్ కు చెందిన శుభం అనే వ్యక్తి గుట్కా కొని తరలిస్తుండగా ఇద్దరు పట్టుబడ్డారు. పట్టుబడిన గుట్కా విలువ రూ.లక్షా 20 వేలు ఉంటుందని,నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై యాసర్ అరాఫత్ తెలిపారు.

## సైబర్ నేరస్థుల ముఠా పట్టివేత

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం న్యూస్):** ముద్ర దనిలోను ఫేక్ యాప్ ల ద్వారా 20 లక్షల రూపాయల డబ్బులు కాజేసిన సైబర్ నేరస్తుల ముఠాను పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ గిరిధర్ అన్నారు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరస్థుల నుండి 26 మొబైల్ ఫోన్లు 22 సిమ్ కార్డులు 5 మోటార్ సైకిల్ 85వేల నగదు మొత్తం పది లక్షల విలువైన వస్తువులను జప్తు చేశామని తెలిపారు కొత్తకోట కు చెందిన కొత్త కుమ్మరి రాజు అనే వ్యక్తి ముద్ర విశ్వకర్మలోనికి జనవరి నెలలో ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకున్నాడు కొన్ని రోజుల తర్వాత సైబర్ నేరగాళ్లు ఒక వాట్సాప్ నెంబర్ నుండి అతని వాట్సాప్ నెంబర్ కు పీఎం విశ్వకర్మ లోన్ మంజూరైనట్లు మెసేజ్ పంపగా అతని ద్వారా గూగుల్ పే ఫోన్ పే నెంబర్లకు రెండు విడతల్లో మొత్తం 12250 పంపించాడు మరల టాక్స్ కట్టాలని 9000 అడగగా అతని అనుమానం వచ్చి వెంటనే తాను మోసపోయానని కొత్తకోట పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా కొత్తకోట పోలీసు వారు ఎఫ్ఐఆర్ నెంబర్ 212/2024 వివిధ సెక్షన్ల కింద సమాచారం మేరకు ఇట్టి నేరానికి సూత్రధారి అయిన నర్సింగ్ నాయక్ వనపర్తి లో ఉంటాడని అతని అదుపులోనికి తీసుకోగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు రాత్లావత్ రమేష్ ఇస్లావత్ రాములు, కొత్తపల్లి ఉమేష్ బోయ వీరేష్ ఇద్దరు మైనార్లు కస్టమర్ల ద్వారా సేకరించిన ఫోన్ నెంబర్లు చిరునామాలు అప్లికేషన్లు ఈమెయిల్ ఐడి లను ఎంత లోన్ కావాలని తదితర వివరాలను సేకరించి నర్సింగు బీహార్ కి చెందిన రోహిత్ అనే వ్యక్తి నుండి సేకరించి తన దగ్గర ఉన్న ఫోన్లను తీసుకొని వనపర్తి చుట్టుపక్కల నిర్మానుషంగా ఉన్న స్థలాలకు వెళ్లి తన టీమ్ తో అట్టి డాటా లోని ఉన్న కస్టమర్లకు ఫోన్ చేసి వారికి లోన్ శాంక్షన్ చేస్తానని నమ్మించి వారి దగ్గర నుండి మోసాలకు పాల్పడి దాదాపు ఒక్కొక్కరి ద్వారా 40 వేల చొప్పున కాజేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు బాధితుల నుండి వచ్చిన డబ్బును రోహిత్ 50% నర్సింగ్ 25% మిగతా వారికి 25% కమిషన్ల రూపంలో ఇచ్చేవారని తెలిపారు ఇట్టి కేసులు చేదించిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు

## పోషకాహారం సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం న్యూస్)** : సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణ ఆరోగ్య కేంద్రం అర్సపల్లి పరిధిలోని నలంద డిగ్రీ కళాశాల,ఖలీల్ వాడి నందు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘనపూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని,చికిత్స కన్నా నివారణ మిన్న, దోమల నియంత్రణ ద్వారా దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, ఫైలేరియా ,డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు మొదలగు వ్యాధుల నియంత్రణతో పాటు ప్రజలందరూ దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ప్రజారోగ్యంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్యశ్రీ, కుటుంబ ఆరోగ్యం, సామా జిక ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రధానమైనవని, సీజనల్ వ్యాధుల్లో ప్రధానంగా వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులుపై దృష్టి సారించాలన్నారు.

ప్రతి శుక్రవారం (ఫ్రైడే డ్రైడే)శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగీ దోమలు అందులో పెరిగి ఇళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా కలిసితమైన ఆహారం, కలుషితమైన నీరు, ఈగలు,దోమల ద్వారా, కలుషితమైన చేతి వేళ్ల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా డయేరియా అతీసారా, టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వప్నతో పాటు ఆర్సపల్లి పట్టణ ఆరోగ్యకేంద్ర స్వరూప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- **గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయాలి**
- **ఒక కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డ్‌లో ఉండేలాగా చూడాలి**
- **ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**
- **కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**కోదాడ,ఆగస్టు 29 (నినాదం న్యూస్):** గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం చిలుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే కుటుంబం లోని ఓట్లు అన్ని ఒకే వార్డ్ లో ఉండేలాగా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రజాపాలన పై వచ్చే దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.తదుపరి తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు.తహసీల్దార్ కార్యాలయం లో ఉన్న పాలే అన్నారం గ్రామానికి చెందిన రైతు జి.సోమ్లా సమస్య అడిగి తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ, సీనియర్ అసిస్టెంట్లు ప్రవీణ్ కుమార్,పుష్పలత, ఆర్ ఐ లు శ్వేత, సీతారామచంద్రయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు సందీప్, రామశేషు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ,ఆగస్టు 29(నినాదం న్యూస్)** :అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ గాదే వెంకన్న కుమారుడి వివాహ వేడుకలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భం గా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వెంకన్న కుటుంబ సభ్యులను పేరు పేరునా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కనగాల వీరయ్య, మర్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బేషరతుగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- **తొర్రూరు గాంధీ సెంటర్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో**
- **తహసిల్దారుకు వినతి పత్రం**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు29 (నినాదం న్యూస్):** రైతులకు ఎలాంటి షరతులు లేకుండా.. భేషరతుగా రెండు లక్షలు రుణమాఫీ చేయాలని వామపక్ష పార్టీలు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు మండల కేంద్రంలో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ ఎంఎల్ ప్రజాపంద, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో గాంధీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి అక్కడ నుండి బైక్ల పై ర్యాలీగా తహసిల్దార్ ఆఫీస్ కు వెళ్లి మండల తహసిల్దార్ వినోద్ కుమారుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వామపక్ష పార్టీల జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఒమ బిక్షపతి, ముంజపల్లి వీరన్న, ఉడుగుల లింగయ్యలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 42 లక్షల రైతు కుటుంబాలకి 31 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆవాగ్దా నాలు నిలబెట్టుకోవాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం రైతులతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీకి గైడ్లైన్స్ ఇచ్చి సమస్యను త్వరగా పరిష్కరిం చాలని కోరారు. రైతు బందును పెంచి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, నిబంధనల పేరుతో కాలయాపన చేస్తుందని వెంటనే రైతు భరోసా పథకాన్ని కూడా ప్రారంభించి రైతులను ఆదుకోవాలని, రైతు రుణమాఫీ, రైతు భరోసా సాధించే వరకు రైతాంగం ఐక్యమత్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని సన్న చిన్న కారు రైతులం దరికీ రుణమాఫీ అమలు చేస్తామని చెప్పిన మాట అసంపూ ర్తిగా అమలు చేసిం దన్నారు. కేవలం 60 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందన్నారు. 40 శాతం మంది రైతులు ఇంకా బ్యాంకుల చుట్టూ.. రైతు వేదికల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు మెడలో ఉరితాళ్ళు వేసే విదంగా రాష్ట్ర ప్రభుత్వ తీరు ఉందని రైతు సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున రైతాంగాన్ని కూడగట్టుకొని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఎండి యాకుబ్, బండపల్లి వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల సాయిలు, బంధు మహేందర్, లక్ష్మణ్, సాయిమల్లు, కొత్త వెంకట్ రెడ్డి, రాములు, బోర స్వామి, యాకయ్య, యాకూబ్, మట్టపల్లి కుమార్, ఏకాంతం, రాపోలు వీరన్న, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి : కలెక్టర్ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం న్యూస్) :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతి అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్లు, ఎన్నికల సిబ్బందిని పకడ్బందీగా ఏర్పాటు చేసుకుంటే ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు. రిజర్వేషన్ల కేటాయింపు పూర్తి అవ్వగానే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని అందువల్ల అందుకు అవసరమైన కసరత్తు పకడ్బందీగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీ రాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అసెంబ్లీ ఓటరు జాబితా గ్రామ పంచాయతీ ల వారీగా, వార్డుల వారీగా తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇందుకు ముందుగా మ్యాపింగ్ చేసుకొని గ్రామంలోని ఓటర్లు అందరూ వారి వార్డుల వారీగా ఉండేవిధంగా చేసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీ, బి.ఎల్. ఓ ల సహకారంతో జాబితా సిద్ధం చేయాలని, పోలింగ్ స్టేషన్ లను గుర్తించి వాటికి అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించడం జరుగుతుందనీ, ఎన్నికలను నిష్పాక్షికంగా సజావుగా పూర్తి చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ డిపిఓ రమణ మూర్తి, జడ్పి సీఈఓ యాదయ్య, పిడి డిఆర్డిఏ పి. ఉమాదేవి, డి ఎల్.పి ఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి

- **తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా**
- **కొత్త రుణాలు ఇవ్వాలి**
- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి**

**హుజూర్ నగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్):** రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీని చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ తో పాటు, రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని గురువారం హుజూర్ నగర్ తహసిల్దార్ కార్యాలయం ముం దు ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ మట్టయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ ఇప్పటి వరకు 70 శాతం మంది రైతులకే అయిందన్నారు. మిగిలిన రైతులు రుణమాఫీ కోసం బ్యాంకులు, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నరన్నారు. అనేక జిల్లాల్లో ఆధార్ రేషన్ కార్డును గమనంలోకి తీసుకుని రుణమాఫీ చేసినట్టు మంత్రులు ప్రకటించారని గుర్తు చేశారు. అయితే కొన్ని ప్రాంతాలలో ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయలేదని తెలిపారు. అనేక ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిందని గుర్తు చేశారు. రైతుల్లో పెరుగుతున్న అశాంతిని నివారించేందుకు తక్షణమే రుణమాఫీ పథకాన్ని రైతులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రేషన్ కార్డులు ఆధార్ కార్డులను పరిగణలోకి తీసుకోరాదని రుణమాఫీ జరిగిన వారికి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ కొమ్మయోన, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్న వీరమల్లు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,పాశం వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి, మాదూరి నరసింహ చారి,షేక్ సైదా, షేక్ ఖాసిం, చింతకాయల సీతయ్య, కాసాని వీరస్వామి, మీసాల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ఓటరు జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

**జగిత్యాల, ఆగష్టు 29(నినాదం న్యూస్)** పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుండి అయన అన్ని జిల్లా కలెక్టర్లతో పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండల, జిల్లా అధికారులు ప్రతి గ్రామపంచాయతీలో ఓటర్ల వివరాలు సరిచూడలన్నారు.. ప్రతి గ్రామంలో 600 నుండి 650 ఓటర్లు ఉన్నట్ల యితే, ప్రతి 50 మందికి ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏలాంటి ఇబ్బందులు ఉన్న జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆ ఇబ్బందులను అధికమించాలన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించాలని అన్నారు.ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించాలని వివరించారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ను సిద్ధం చేయాలి అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరి ఓట్లు

ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి రఘువరన్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సుధన్, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల,ఆగష్టు29(నినాదం న్యూస్)**: ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జగిత్యాల మినీ స్టేడియంలో క్రీడలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు అంతకుముందు ఎమ్మెల్యే ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,జిల్లా అధికారులు డా.నరేశ్,సాయిబాబా, కమిషనర్ సమ్మయ్య, రవి, టి ఎం జి సభ్యులు భోగ శశిధర్, రాజేందర్, నాగేందర్ రెడ్డి, రవి బాబు,నాయకులు రామ్మోహన్ రావు,కొలగణి సత్యం, సుధాకర్, గిరి, శరత్ రావు, గట్టు రాజు, చారి, ఏనుగుల రాజు పాల్గొన్నారు.

## మేజర్ ధ్యాన్ చంద్ చేసిన సేవలు చాలా చారిత్రాత్మకమైనవి

**అల్ఫోర్స్‌లో ఘనంగా జయహో ఖేల్ భారత్ జయహో ధ్యాన్ చంద్**

**కరీంనగర్, ఆగస్టు 29(నినాదంన్యూస్):** భారత హాకీ అనగానే అందరికి గుర్తుకొచ్చేది మేజర్ ధ్యాన్చంద్ అని వారు చేసిన సేవలు చాలా చారిత్రాత్మకమైనవని, గొప్పనైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకగా నిర్వహించినటువంటి జయహో ఖేల్ బారత్ జయహో ధ్యాన్ చంద్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. అంతకుముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి ధ్యాన్చంద్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకొని కొనియాడారు.దేశ క్రీడారంగానికి వారు చేసిన కృషి ప్రత్యేకంగా హాకీ క్రీడకు ప్రాచుర్యం తేవడంలో కీలక పాత్ర పోషించి హాకీ క్రీడకు నిర్వచనంగా మారారని వారు చెప్పారు. వారి అకుంఠిత దీక్షతో భారతహాకి ఎన్నో మైలు రాయిలు దాటిందని ప్రత్యేకంగా హాకీ క్రీడకు వన్నె తేవడంలో కీలకంగా వ్యవహరించారని వివిధ స్థాయిలలో భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను రెట్టింపు చేశారని వేడుకలలో భాగంగా విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి వివిధ క్రీడా పోటీలను ఘనంగా

నిర్వహించారు. ఫుట్బాల్, వాలిబాల్, త్రోబాల్, కబడ్డి, ఖోఖో, టెన్నికాయిట్, బాస్కెట్బాల్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఆదర్శంగా నిలవడమే కాకుండా విజేతలుగా నిలిచారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న పోటీల నిర్వహణకు బాధ్యతలను నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రత్యేకంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా జ్యోతి విద్యార్థులు ప్రదర్శించిన మార్ఫాస్ట్ చాలా స్ఫూర్తినింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్లో క్రీడా ప్రారంభోత్సవ వేడుకలు

**కరీంనగర్, ఆగస్టు 29(నినాదంన్యూస్):** స్థానిక అలుగునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్లో మేజర్ జ్ఞాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా ఈ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడా దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులను వి.రామన్,చాణక్య, ధ్యాన్ చంద్, ఆర్యభట్ట గృహాలుగా విభజించి, ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా చైర్మన్ డా ప్రసాదరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పాఠశాలలోని విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి విద్యార్థులను శారీరకంగా , మానసికంగా దృఢంగా తయారు చేయడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ప్రతీ గృహానికి క్యాప్టెన్, వైస్- క్యాప్టెన్,స్పోర్ట్స్ క్యాప్టెన్‌లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఈ గృహాలలోని విద్యా ర్థులు బృందాలు గా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా, అసెంబ్లీ అంశాలలో పోటీ పడడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన ,వియుయం. ప్రసాద్ , వినోద్ రావు ,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్,పి.ఈ.టీ జే.శ్రీనివాస్, తోట శ్రీధర్,వాహిద్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక దృఢత్వం

**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, ఆగస్టు 29( నినాదం న్యూస్):** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు...హుజరాబాద్ మండలం లోని తుమ్మనపల్లి గ్రామంలో స్టంప్స్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు క్రీడాకారుల తో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామీణ క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా క్రీడల పట్ల ఆసక్తిని కనపరుస్తూ ముందుకు సాగాలని కోరారు...ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ తో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**బిజెపి నేతలు బాస సత్యనారాయణరావు, గుగ్గిల్లపు రమేష్...**

**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్):** సెప్టెంబర్ ఒకటి నుండి ప్రారంభమయ్యే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాష సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ పిలుపునిచ్చారు. బిజెపి కరీంనగర్ ఒకటవ పట్టణ ఇన్చార్జి, కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు పై కార్యశాల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు లభించిందని, గతంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి ఆ ఖ్యాతి ఉండేదని ,2014 తర్వాత దాన్నివెనక్కి నెట్టిందనివ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించడానికి ప్రధాన కారణం క్యాదరేనని, బిజెపి క్యాడర్ బేస్డ్ పార్టీ అని, వ్యక్తుల కోసం కాకుండా దేశం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు.2014లో పార్టీలో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ జరిగిందని, పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. సన్నాక సమావేశాలు, వర్క్ షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని

సూచించారు. సభ్యత్వ నమోదు తో పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని , ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కోసం తగిన కృషి చేయా లన్నారు. సమావేశంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ జాడి బాల్ రెడ్డి,టౌన్‌వన్ సభ్యత్వనమోదు కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి,. కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, జిల్లా నాయకులు ఎడమ సత్యనారాయణ రెడ్డి, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, ధర్మారపు వెంకటస్వామి, వడ్నాల కోటేశ్వర్,టౌన్ వన్ కో కన్వీనర్లు కొమ్మెర రవీందర్ రెడ్డి, జానప్పట్ల స్వామి, సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కైలాస నవీన్, బోయిన శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ ప్రెసిడెంట్, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## రథసారథి వివాహ వేడుకకు హాజరైన జివిఆర్

**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్):** మానకొండూర్ మండల కేంద్రంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణా రావు తన కారు డ్రైవర్ కోతి అజయ్ పావని ల వివాహ రిసెప్షన్ వృదుకలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన జివి మమత రామకృష్ణారావు దంపతులు ఈ సందర్భంగా కొత్త జంటకు ఆశీస్సులు అందించారు. ఈ వేడుకలో వీరితోపాటు పెంచాల శ్రీనివాస్, లక్ష్మీ నారాయన, కుమారస్వామి, జెడల రాములు , ఆంజనేయులు, గడ్డం సంపత్, నెల్లి రాములు హాజరయ్యారు.

## ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదుకు కృషి చేయాలి

**బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహరాజు**

**జమ్మికుంట,ఆగస్టు 29( నినాదం న్యూస్):** తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని, సభ్యత్వాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి బూత్ స్థాయిలో 200 పైన సభ్యత్వాలు చేపించాలని బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహరాజు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఇప్పటికే ప్రపంచంలో 11 కోట్ల సభ్యత్వాల తో బిజెపి ప్రపంచంలో పెద్ద రాజకీయ పార్టీగా ఉన్నదని, రాబోయే రోజులలో పాత రికార్డును తిరగరాసే విధంగా కార్యకర్తలు సభ్యత్వ నమోదు కోసం కృషి చేయాలని నరసింహా రాజు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తున్నాడని నరసింహా రాజు కొనియాడారు. తెలంగాణలో రోజురోజుకు బిజెపి పార్టీ పుంజుకుంటుందన్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బిజెపి పార్టీకి గణనీయంగా ఓట్లు రావడం జరిగిందని, ఇల్లందకుంట మండలంలో అన్ని పార్టీల కంటే బిజెపికి ఎక్కువ ఓట్లు వచ్చాయని, ఓట్లు వేసిన వారందరిని కలిసి బిజెపి సభ్యత్వం తీసుకునే విధంగా ప్రయత్నించాలని అన్నారు. మండలంలోని బూత్ స్థాయి నాయకుల నుండి మండల స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఉప్పుల రమేశ్, గురుకుంట్ల సాంబయ్య,ఆరేళ్ళి శ్రీనివాస్, భోగంపాడు సహకార సంఘం వైస్ చైర్మన్ ఎండి షఫీ ఖాన్, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, తడి గొప్పుల రమేశ్, మురహారీ గోపాల్,ముడుపు బాపు రెడ్డి, జంగం సమ్మయ్య,చదువు సాయిరెడ్డి, ఇంగ్లే రమేశ్,కొత్త శ్రీనివాస్, పల్కల కృష్ణా రెడ్డి, తుపాకుల సతీష్ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూర్ నియోజకవర్గ**
**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్ )**

మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరుయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, మానకొండూర్ నియోజకవర్గంలో మొట్టమొదటి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయిన పార్టీ జెండా మోసి పని చేసిన ప్రతి కార్యకర్తకు ఈరోజు అవకాశం కల్పించాము.అవకాశం రాని నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా బాధపడవద్దు ఇంకా రాబోయే రోజుల్లో ఇతర నామినేటెడ్ పదవులు మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు వస్తాయి రైతుల సమస్యలపై అవగాహన ఉన్నవారికి నేడు పదవులు కల్పించాము మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమ కోసం పనిచేస్తూ వారికి అందుబాటులో ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ కనుకనే మన ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి దేశంలో ఎవరు చేయని విధంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశారు.అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు.

## మున్నూరు కాపులు హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడాలి

- మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య

**జమ్మికుంట, ఆగస్టు 29 (నినాదం న్యూస్) :** మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ నవతెలంగాణ జమ్మికుంట మున్నూరు కాపులు పార్టీలకతీతంగా ఐకమత్యంతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొన్నగంటి మల్లయ్య అన్నారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుబ్బ మల్లన్న ఆలయము ఆవరణంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో పొనగంటి మల్లయ్య , సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ , బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు. కుల పరంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1 ఆదివారం న మున్సిపల్ పరిధిలోని శ్రీ మల్లికార్జున దేవాలయ ఆవరణంలో మున్నూరు కాపు కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనము, వనభోజనాల మహోత్సవము నిర్వహించబడునని కాబట్టి జమ్మికుంట, ఇల్లంతకుంట ,వీణవంక మండలాల లోని మున్నూరు కాపు కుల బాంధవులందరూ సకుటుంబ సమేతంగా వనభోజనాలకు రావాలని వారు పిలుపునిచ్చారు. మల్లన్న పట్నాలు వేయడం జరుగుతుందన్నారు. ఆటపాటలు ,సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధు, సత్యనారాయణ, కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప హరి శంకర్ విచ్చేయుచున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య, కౌన్సిలర్ పొనగంటి రాము, మున్నూరు కాపు నాయకులు పుప్పాల రాజారామ్, తోట లక్ష్మణ్, పొనగంటి రవికుమార్ ,చేరాలు, పుప్పాల రఘు ,శ్రీధర్, పొనగంటి ప్రభాకర్, పొనగంటి రవీందర్, పొన్నగంటి విష్ణు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలే బీజేపీ పార్టీకి బలం...

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడుఎర్రబెల్లి సంపత్ రావు.**

**జమ్మికుంట, ఆగస్టు 29 (నినాదం న్యూస్) :** సభ్యత్వ నమోదు అనేది పార్టీకి పునాదిలాంటిదని, కార్యకర్తలే బిజెపి పార్టీ బలం అని జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. గురువారం వీణవంక మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యాశాలలి (సన్నాహక సమావేశం) జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎరబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని, కానీ బీజేపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని, ఇది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడిచే పార్టీ కాదని, సమిష్టి నిర్ణయం ప్రకారం ముందుకు వెళుతుందని సంపత్ రావు తెలిపారు. ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే 11 కోట్ల పైచిలుకు సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని సంపత్ రావు గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ (నరేంద్ర మోడీ) ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని సంతోషించారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మోడీ గారి పరిపాలన వున్నదని సంపత్ రావు కితాబిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తలేరని, వారు ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయిందని, బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం మొత్తం అధోగతి పాలు అయిందని ఇక ఆ పార్టీకి తెలంగాణలో వునికి ఉండదని సంపత్ రావు జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజలకు అండగా బిజెపి పార్టి అనేక ఉద్యమాలు చేస్తుందని,తెలంగాణ ప్రజలు కూడా బిజెపి తెలంగాణలో అధికారం రావాలని కోరుకుంటున్నారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓటు బ్యాంకు దానికి నిదర్శనమని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన నరేంద్ర మోడీ గారు సభ్యత నమోదును ప్రారంభిస్తారని,ప్రతి బీజేపీ కార్యకర్త నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తటస్థంగా ఉన్న వ్యక్తులను, ముఖ్యంగా యువతను, మహిళలను,రైతులను పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,మండల అధ్యక్షుడు రామిడి ఆది రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేశ్ నాయకులు పెద్ది మల్లారెడ్డి వీరాస్వామి సమ్మయ్య ఎంపిటిసి స్వామి,ఎనగంటి శ్రీనివాస్, రవీందర్ వెంకటేశ్ రవీందర్ కుమార్ మధుసయ్య దేవేందర్ రెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏది నిజం... ఏది అబద్ధం...

- ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత అధికారులదే..
- గజం ఆక్రమించుకున్న ఉద్యమం తప్పదు: జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్

**జమ్మికుంట, ఆగస్టు 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 629, 467, 286 లో గల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అని మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. గురువారం జమ్మికుంట తహసిల్దార్‌కు ప్రభుత్వ భూములు రక్షించాలంటూ వినతి పత్రం సమర్పించిన మాజీ జెడ్పిటిసి శ్యామ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో అధికారుల అండదండలతో నాయకుల సహకారంతో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయని ఆయన అన్నారు. అధికారులు సైతం కబ్జా దారు లకు అండగా నిలుస్తు న్నారని ఒకప్పుడు ప్రభుత్వ భూమి ఇప్పుడు ప్రైవేటు భూమిగా ఎలా మారుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకప్పటి పెసర బండ ప్రభుత్వ భూమిని జమ్మికుంటలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరికి తెలుసని అలాంటి భూమి నేడు ప్రైవేటువ్యక్తుల చేతుల్లో కబ్జా అయిందనిదానికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆయన మండిపడ్డారు. ఒక జిల్లా జడ్జి స్థాయి అధికారి అప్పుడు సర్వే చేసి ఆ స్థలం ప్రభుత్వానిది అని తేల్చి చెప్పి నారు. నేడు సర్వే చేసిన డివిజన్ అధికారి ఆస్థలం పట్టాదారి కే చెందుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈవిషయంపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని గతంలో ఇచ్చిన అధికారి ది తప్ప లేక ఇప్పుడు సర్వే చేసిన అధికారుల తప్ప త్వరలోనే ఈ విషయంపై కలెక్టర్‌తో మాట్లాడుతానని ఆయన తెలిపారు. ఒకే శాఖలో పనిచేసే ఇద్దరు అధికారులు 2రకాలుగా సర్వే రిపోర్ట్ లు ఇవ్వడం వెనుక పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. ప్రభుత్వ భూమిని కాపాడే విషయంలో వెనక్కి తగ్గేది లేదని గజం భూమి కూడా కబ్జాదారుల కు చెందకుండా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. 629లో కోట్లాది రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతం అవుతున్న అధికారులు స్పందించడం లేదని ఆయన మండిపడ్డారు. భూ కబ్జా దారుల కు అధికారులు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో అమరేందర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీల్లో జమ్మికుంట విద్యార్థినికి ద్వితీయ స్థానం

**జమ్మికుంట, ఆగస్టు 29 (నినాదం న్యూస్):** తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలలో హైద

## పాక్‌లో విజృంభిస్తున్న ప్రాణాంతక వైరస్.. భారత్‌కూ పొంచివున్న ముప్పు?

చైనా నుంచి వచ్చిన కరోనా వైరస్ ప్రపంచాన్నే గడగడలాడించింది. ఇప్పుడు పాకిస్థాన్ నుంచి భయానక వస్తున్నాయి. ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక వ్యాధులలో ఒకటైన క్రిమియన్-కాంగో హెమరేజిక్ ఫీవర్ కేసు వెలుగులోకి వచ్చింది.ఐ బ్లీడింగ్ వైరస్ సోకిన 14ఏళ్ల బాలుడి కళ్ల నుంచి రక్తం కారుతున్నట్టుగా సమాచారం అందింది. ప్రస్తుతం ఆ బాలునికి వైద్యులు చికిత్స అందిస్తున్నట్టుగా తెలిసింది.. పాకిస్తాన్‌లో వ్యాప్తి చెందుతున్న ఈ వ్యాధి నుండి ఇప్పుడు భారతీయుల్ని కూడా భయపెడుతోంది. ఎందుకంటే వైరస్ అంటువ్యాధి. ఒకరి నుంచి మరొకరికి సులువుగా వ్యాపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. %ఔనూ% ప్రకారం, ఐ బ్లీడింగ్ వైరస్ లేదా క్రిమియన్ కాంగో హెమరేజ్ ఫీవర్ నివారించడం, చికిత్స చేయడం కష్టం అంటున్నారు. ఇది తీవ్రమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా పేలు ద్వారా వ్యాపించే సంక్రమణ ప్రాణాంతకమైనది క్రిమియన్-కాంగో హెమరేజిక్ ఫీవర్ వైరస్ (%జజఃఖీఎ%) వల్ల వస్తుంది.కంటి రక్తస్రావం వైరస్ అనేది 1944లో క్రిమియన్ ద్వీపకల్పంలో పుట్టింది. 1956లో కాంగో బేసిన్‌లో వ్యాధికి సంబంధించిన ఇతర కేసులు కనిపించాయి. క్రిమియన్ కాంగో హెమరేజ్ ఫీవర్ ఉన్నవారిలో 80శాతం మంది ఎటువంటి లక్షణాలను అనుభవించరు. %జజఃఖీ% వైరస్ తల్లి నుండి పిండానికి, ఆసుపత్రులలో, తల్లి నుండి పిండానికి, అనారోగ్యంతో ఉన్న వ్యక్తితో దగ్గర ఉన్నవారికి, అలాగే పేలు కాటు ద్వారా వ్యాపిస్తుంది.

**వైరస్ వైరస్ సంక్రమణ, లక్షణాలు**

వైరస్ సోకినప్పుడు ఒక వ్యక్తి తేలికపాటి నుండి తీవ్రమైన లక్షణాలను అనుభవిస్తారు.. వైరస్ సోకిన జంతువులలో 12 రోజుల పాటు సజీవంగా ఉంటుంది. కానీ అవి ఎలాంటి లక్షణాలను చూపించవు. ఒక వ్యక్తి సోకినట్లయితే, ఈ క్రింది లక్షణాలు కనిపించవచ్చు.

వైరస్ కారణంగా సడెన్ వచ్చే జ్వరం, తీవ్రమైన కండరాల నొప్పి, ఉన్నట్టుండి కళ్లు తిరగడం, మెడ నొప్పి, వెన్నునొప్పి, తలనొప్పి, కళ్ళు నొప్పి, ఫోటోఫోబియా వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి ముదిరే కొద్దీ, తీవ్రమైన రక్తస్రావం, అవయవ వైఫల్యం, కాంతి సున్నితత్వం, వాంతులు వంటివి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో మరణానికి కారణమవుతుంది.

CCHF అనే ప్రాణాంతక వ్యాధికి ఇంకా చికిత్స లేదా వ్యాక్సిన్ గానీ అందుబాటులో లేదు. జబ్బుపడిన వ్యక్తులను వేరుచేసి వ్యాధి లక్షణాలను తగ్గిస్తారు. CCHF ఉన్నవారిలో 50శాతం మంది మరణిస్తున్నట్టుగా ఆరోగ్య శాఖ వెల్లడించింది. వ్యాధులకు దూరంగా ఉండాలంటే వ్యాధి నివారణ ఒక్కటే మార్గం. వ్యాధి సోకిన వ్యక్తికి దూరంగా ఉండటం, సోకిన దేశం లేదా ప్రదేశానికి వెళ్లకుండా ఉండటం ద్వారా వ్యాధిని నివారించవచ్చు.

# హీమోగ్లోబిన్‌ను పెంచే 8 చిట్కాలు

**మన శారీరక వ్యవస్థలు సరిగా పని చేయాలంటే కొన్ని పోషకాలు, ప్రోటీన్లు అవసరం ఇలాంటి వాటిలో హిమోగ్లోబిన్ ఒకటి అయితే ఐదు ఐరన్ రిచ్ ఫుడ్స్ డైట్‌లో యాడ్ చేసుకుంటే హిమోగ్లోబిన్ లెవల్స్ తొందరగా పెరుగుతాయి.**

**ఖర్జూరాలు :** ఖర్జూరలో ఐరన్, విటమిన్ , కాల్షియం వంటి ముఖ్యమైన పోష కాలు పుష్కలం గా ఉంటా యి. దీంట్లోని ఐరన్ కంటెంట్, రక్తంలో హిమోగ్లోబిన్ లెవల్‌ను పెంచు తుంది. ఖర్జూరాలను రెగ్యులర్‌గా తింటే ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిని స్నాక్స్‌గా తినవచ్చు లేదా స్మూతీస్, డెజర్ట్‌లలో యాడ్ చేసుకోవచ్చు.

**దానిమ్మ:** దానిమ్మలో ఐరన్, విటమిన్ C, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రెగ్యులర్‌గా దానిమ్మ రసం తాగడం లేదా పండ్లను తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. ఈ ఫ్రూట్ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది, మొత్తం ఆరోగ్యాన్ని ఇంప్రూవ్ చేస్తుంది.

**పాలకూర:** పాలకూరలో వివిధ రకాల పోషకాలు ఉంటాయి. ఐరన్, A, C విటమిన్లకు ఇది నిలయం. పాలకూరలో కేలరీలు చాలా తక్కువగా, న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇది ఆరోగ్యానికి మంచిది. ఈ ఆకు కూరలతో కూరలు, ఇతర వంటకాలు చేసుకోవచ్చు. సలాడ్స్, సూప్స్ లేదా సైడ్ డిష్‌గా కూడా డైట్‌లో యాడ్ చేసుకోవచ్చు.



బీట్‌రూట్: బీట్‌రూట్‌లో ఐరన్, విటమిన్ ఎ, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచడంతో పాటు శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపర్చగలవు. బీట్‌రూట్‌ను కర్రీస్, సలాడ్స్, స్మూతీస్ లేదా సైడ్ డిష్‌గా కూడా తినవచ్చు.

**పప్పు ధాన్యాలు:** వివిధ రకాల కాయ, పప్పు ధాన్యాల్లో మైక్రో, మ్యాక్రో న్యూట్రియెంట్స్ ఉంటా యి. ఐరన్, ప్రోటీన్, ఫైబర్‌కు ఇవి బెస్ట్ సోర్స్. వివిధ రకాల పప్పులు తింటే శరీరం లో హి మోగ్లోబిన్ లెవల్స్ పెరుగు తాయి. డైజేషన్ రేట్ పెరిగి, గట్ హెల్త్ బాగుం టుంది.

## పవర్‌ఫుల్ డ్రింక్.. డైలీ ఓ గ్లాస్ తాగితే గుట్ట అయినా కరిగిపోవాల్సిందే

ప్రస్తుతకాలంలో ఊబకాయం సమస్య చాలా మందిని వేధిస్తోంది.. అయితే.. అన్ని రకాల ప్రమాదకర వ్యాధులకు అధిక బరువు మూలం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ఊబకాయం గుండె సమస్యలకు దారి తీస్తుంది.. కావున బరువును అదుపులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. స్థూలకాయం ఉన్న వారు మన వంటింట్లో ఉన్న కొన్ని దినుసుల ద్వారా అధిక బరువును తగ్గించుకోవచ్చు.. అలాంటి వాటిలో వాము ఒకటి..వాములో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలున్న వాము.. జలుబు, మైగ్రెయిన్ తలనొప్పికి మంచి మందు. వాము పొడిని ఒక గుడ్డలో కట్టి మెల్లగా వాసన చూస్తే సమస్య తీరిపోతుంది. ఆస్తమా వ్యాధిగ్రస్తులు వాము, బెల్లం కలిపి తీసుకుంటే మంచిది. గుండెవ్యాధులు రాకుండా నివారించడంలో వాము ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అయితే..

ఊబకాయం సమస్య ఉన్నవారు ఈ గింజలను నీళ్లల్లో వేసి మరిగించి పడుకునే ముందు తాగితే ఒక్క వారంలో బరువు తగ్గుతారని పేర్కొంటున్నారు.. చాలా మంది రాత్రిపూట నిద్రలేమితో బాధపడుతుంటారు. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. కడుపుకు సంబంధించిన అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనికి పరిష్కారం వాము నీరేనని పేర్కొంటున్నారు.వాము గింజలను వేడి నీళ్లలో మరిగించి తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఇది పొట్టను శుభ్రపరచడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది. వాము నీరు శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును కరిగిస్తుంది. కేలరీలను బర్న్ చేయడం ద్వారా బరువును తగ్గించడంలో సహాయపడుతుంది.మరిగించిన వాము నీటిని తాగడం వల్ల కడుపులోని ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఇది మీ నిద్రకు భంగం కలిగించదు. నిద్రలేమితో బాధపడేవారికి ఇది మంచి హెూం రెమెడీ అని పేర్కొంటున్నారు. శరీరం డిటాక్సిఫై అవుతుంది..

## అవని

### మునక్కాయతో.. ప్రయోజనాలు ఎన్నో

మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లు, అలవాట్ల వల్ల నేడు చాలా మంది మధుమేహంతో బాధపడు తున్నారు. ఇలాంటప్పుడు రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి వైద్యుల సలహా మేరకు ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాలి..అయినప్పటికీ, రక్తంలో చక్కెరను నియంత్రించడానికి మన ఆహారాలు, పానీయాల గ్లైసెమిక్ సూచిక చాలా ముఖ్యం.. దీని ప్రకారం ఆహారం లేదా పానీయాలు తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. డయాబెటిస్ ఉన్నవారు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని తినాలి. దీనికి మంచి ఉదాహరణ.. మునగకాయ.. దీనిలో ఎన్నో ఔషధగుణాలున్నాయి.. ఇది యాంటీవైరల్, పొటాషియం, జింక్, మెగ్నీషియం, ఐరన్, కాపర్, ఫాస్పరస్, జింక్ వంటి వివిధ పోషకాలను కలిగి ఉంటుంది.వీటిని ఆహారంలో చేర్చుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మునగ కాయ, ఆకులు, పువ్వులు అన్ని పదార్థాలు వివిధ ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. చాలా అధ్యయనాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని చూపించాయి.. ముఖ్యంగా ఇందులో ఇన్సులిన్ లాంటి ప్రోటీన్లు ఉంటాయి.గ్లైకోసైడ్, క్రిప్టో క్లోరోజెనిక్ యాసిడ్, కెంప్ఫెరోల్ 3 ఓ గ్లూకోసైడ్ మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుందని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి మీరు మీ ఆహారంలో మునగకాయను చేర్చుకున్నప్పుడు, ఇది మన శరీరంలోని ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇంకా శరీరంలోని ఇన్సులిన్ స్రావాన్ని పెంచడంలో సహాయపడుతుంది. రోజూ వేరే కూరలను తింటుంటే.. మునగ పులుసు, మునగాకు పప్పు, మునగ కూర ఇలా ఎన్నో రకాలుగా చేసుకోవచ్చు. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. మీరు దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తపోటు తగ్గుతుంది.. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలకు మందులు తీసుకునే వారు మునగను నివారించాలి. మునగకాయను ఆహారంలో ఎంత మోతాదులో తీసుకోవాలి...? అనే విషయానికొస్తే.. మీ శరీరంలో మధుమేహం ఎక్కువగా ఉంటే వైద్యుల సలహా మేరకు తీసుకోండి. రోజుకు 1 నుండి 2 మునగకాయల కంటే ఎక్కువ తినవద్దు. అతిగా తినడం మీ ఆరోగ్యానికి తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుందని గుర్తుంచుకోండి.

## మార్కెట్

### రూ.210 డిపాజిట్‌తో నెలకు రూ.5 వేల పెన్షన్..

ప్రతి ఒక్కరికీ పొదుపు ముఖ్యం. ఎందుకంటే పొదుపు చేయడం వల్ల ఆర్థిక వ్యవస్థ సురక్షితంగా ఉంటుంది. పొదుపు లేకుంటే నిధుల లేమి, అప్పులు వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇది గ్రహించిన వారంతా పొదుపు చేయడం ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం పింఛను అందజేస్తుంది. కానీ, స్వయం ఉపాధి పొందే వారికి, ప్రైవేట్ రంగంలో పనిచేసే వారికి అలాంటి సౌకర్యం లేదు. కూలీలు, ఆర్థికంగా వెనుకబడిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజనను అమలు చేస్తోంది. ఈ ప్లాన్‌లో ప్రతిరోజూ రూ.7 చెల్లించడం ద్వారా, మీరు నెలకు రూ.5,000 సంపాదించవచ్చు.అటల్ పెన్షన్ యోజన అనేది జీతాలు తీసుకునే కార్మికులు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న వ్యక్తులకు హామీ ఇవ్వబడిన నెలవారీ ప్రణాళిక. ఈ ప్రాజెక్ట్ 2015 సంవత్సరంలో ప్రారంభించింది కేంద్ర ప్రభుత్వం. ఈ పథకం ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలు లబ్ధి పొందుతున్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు దాదాపు 7 కోట్ల మంది లబ్ధి పొందడం విశేషం.

**అటల్ పెన్షన్ యోజన ప్రత్యేకతలు ఏమిటి ?**

18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు అటల్ పెన్షన్ యోజనలో పెట్టుబడి పెట్టవచ్చు. 18 ఏళ్ల వయస్సులో పెట్టుబడి పెట్టే వ్యక్తి నెలకు కనీసం రూ.210 పెట్టుబడి పెట్టవచ్చు. అంటే రోజూకు రూ.7 చొప్పున పడుతుంది.నెలకు రూ.210 ఆదా చేయడం ద్వారా 60 ఏళ్ల వయసులో నెలకు రూ.5,000 పొందుతారు. చెల్లించిన ప్రీమియం మొత్తాన్ని బట్టి పెన్షన్ మొత్తం పెరుగుతుందని గమనించండి.60 ఏళ్ల వయస్సులో నెలకు రూ.5,000 పెన్షన్ పొందాలనుకుంటే, మీరు 18 ఏళ్ల వయస్సు నుండి నెలకు రూ.210 డిపాజిట్ చేయాలి. మీరు నెలవారీ మాత్రమే కాకుండా 3 నెలలకు ఒకసారి లేదా 6 నెలలకు ఒకసారి కూడా చెల్లించవచ్చు. దీని ప్రకారం ప్రతి 3 నెలలకు ఒకసారి చెల్లించాల్సి వస్తే రూ.626 చెల్లించాలి. ఇలా ప్రతి 6 నెలలకు ఒకసారి చెల్లించాలంటే రూ.1,239 చెల్లించాల్సి రావడం గమనార్హం.

### రెంట్ అగ్రిమెంట్ కేవలం 11 నెలలకే

## ఎందుకో తెల్సా.. దాటితే ఇల్లు మీదే.. కానీ.!

ఓ ఇంట్లో ఎక్కువకాలం ఉంటున్న వ్యక్తి.. ఆ ఇంటి ప్రాపర్టీ ట్యాక్స్, కరెంట్ బిల్లు కడుతూ, అద్దె కడితే.. ఆ ఇల్లు తనదే అవుతుందని అంటుంటారు. అలాగే చాలామంది యజమానులు ఇంటిని రెంట్‌కి ఇచ్చేటప్పుడు పలు కీలక విషయాలను టెనెంట్‌లకు చెబుతుంటారు.చట్టం ఏం చెబుతోందన్నది పక్కన పెడితే.. కొందరు దీనిని నిజమని భావిస్తారు.. మరికొందరు నిజం కాదని కొట్టిపారేస్తారు. మరి అసలు అద్దెదారుడు ఎన్ని సంవత్సరాల పాటు ఓ ఇంట్లో అద్దె కడుతూ ఉండొచ్చు.? ఎన్ని నెలలు ఓ ఇంట్లో ఉంటే.. అతడికి ఆ ఇల్లు సొంతమవుతుంది.? అసలు చట్టం ఏం చెబుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఓ యజమానికి చెందిన ఆస్తిని.. అద్దెదారుడు తనదిగా క్లెయిమ్ చేయలేడు. అయితే ఎవరైనా కూడా 12 సంవత్సరాల పాటు ఓ ఇంటికి అద్దె కడుతూ ఉంటున్నట్లయితే.. ఆ ఆస్తిపై అతడికి హక్కు ఉంటుంది. అయితే అమ్మేందుకు వీలుపడదు. అసలింటికీ న్యాయ నిపుణులు చెబుతున్న అడ్వర్స్ పొసెషన్ అంటే ఏంటి? ఉదాహరణకు ఒక వ్యక్తి తన ఇంట్లో తన బంధువును అద్దె కడుతూ నివాసం ఉండటానికి అవకాశం ఇస్తే.. అతడు 11 సంవత్సరాలకు పైగా నివాసమున్నట్లయితే, అతడికి ఆ ఆస్తిపై హక్కు ఉన్నట్టే. అంటే ఆ వ్యక్తి ప్రతీ నెలా క్రమం తప్పకుండా అద్దె కడుతూ ఉండొచ్చన్న మాట. ఒకవేళ అతడు ఇంటి ఓనర్ ప్రమేయం లేకుండా ఆ ఇంటికి ఎలాంటి మరమ్మత్తులు, లేదా రెనోవేషన్ చేయించకపోతే ఆ వ్యక్తి అద్దె కడుతూ జీవితాంతం ఆ ఇంట్లోనే ఉండొచ్చు. దీనిని అడ్వర్స్ పోసెషన్ అని అంటారు.

**ఇది షేర్ హెూల్డర్లకు అంబానీ అద్దిరిపోయే న్యూస్.. 100 షేర్లకు మరో 100 ఫ్రీ**

మరోవైపు ఒక వ్యక్తి ప్రాపర్టీ ట్యాక్స్ కడుతూ.. ఆ రసీదుపై తన పేరు కలిగి ఉంటే.. ఖచ్చితంగా ఓనర్ షిప్ హక్కులు ఆ వ్యక్తి అర్హుడు. దీనికి సేల్ డీడ్‌తో సంబంధం లేదు. కానీ 12 సంవత్సరాల పాటు ఓ వ్యక్తి ఓ ఇంట్లో ఉంటూ.. దాని ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్, కరెంట్ బిల్లులు కడుతుంటే.. ఇక ఆ బిల్లులపై ఓనర్ పేరు ఉంటే.. అద్దెకు ఉంటున్న వ్యక్తికి ఆ ఇల్లు సొంతం అవ్వదు. కేవలం అద్దెదారుడిగా ఆ వ్యక్తి జీవితాంతం ఆ ఇంట్లో ఉండొచ్చు. అతన్ని ఖాళీ చేయించలేరు. కాగా, 12 సంవత్సరాల కంటే ఎక్కువగా ఒక ఇంట్లో ఉన్నవారిని అడ్వర్స్ టెనెంట్ అని అంటారు.

## ముఖేష్ అంబానీని బీట్ చేసిన గౌతమ్ అదానీ

### -మన దేశ నయా కుబేరుడు.. సంపన్నుల పూర్తి లిస్టు ఇదే..

భారతీయ కలియుగ కుబేరుడు ఎవరంటే వెంటనే ముఖేష్ అంబానీ అని చెప్పేవారు.. అయితే ఇప్పుడు ముఖేష్ అంబానీని బీట్ చేసి నయా అభినవ కుబేరుడుగా అవతరించాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ.పోర్టులు, విమానాశ్రయాలు, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి భిన్న రంగాలలో పనిచేస్తున్న బిలియనీర్ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ఇప్పుడు మన దేశంలోనే కాదు ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మారారు. చాలా కాలంగా నంబర్-1 స్థానంలో ఉన్న ముఖేష్ అంబానీని వెనక్కి నెట్టాడు. గౌతమ్ అదానీ 2023 ప్రారంభంలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికను ఎదుర్కోవలసివచ్చింది. దాదాపు ఏడాది తర్వాత ఈ అద్భుతం జరిగింది. అదానీ వ్యాపారంలో ఎదురైన ఒడిదుడుకుల నుండి కోలుకోవడానికి ఒక

సంవత్సరం కంటే ఎక్కువ సమయం పట్టింది. 31 జూలై 2024 వరకు డేటాను ప్రకటించిన హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024 ప్రకారం గౌతమ్ అదానీ దేశంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద రూ.11.6 లక్షల కోట్లు దాటింది.

**ప్రతి 5 రోజులకు ఒకరు బిలియనీర్**

హురున్ ఇండియా జాబితా ప్రకారం ఈ సంవత్సరం జూలై 31, 2024 వరకు భారతదేశం ప్రతి 5 రోజులకు ఒక బిలియనీర్‌ను సృష్టించింది. ఆసియాలో సంపద సృష్టిలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుండగా.. అదే సమయంలో చైనాలో సంపద క్షీణిస్తోంది. 2024 నాటికి భారతదేశంలో సంపద సృష్టిలో 29 శాతం పెరుగుదల నమోదైంది. దేశంలో బిలియనీర్ల సంఖ్య 334 కి చేరుకుంది.

జాబితాలో చేర్చబడిన వ్యక్తులు ఎవరంటే హురున్ ఇండియా రిచ్ ప్రకటించిన ఈ జాబితాలో అదానీ మొదటి ప్లేస్ లో ఉండగా ముఖేష్ అంబానీ రెండో స్థానానికి చేరుకున్నారు. ముఖేష్ అంబానీ సంపద రూ.10.14 లక్షల కోట్లకు చేరింది. 3.14 లక్షల కోట్ల సంపదతో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్.. కుటుంబం ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నారు.ఎస్. వ్యాక్సిన్ తయారీ కంపెనీ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ యజమాని పూనావాలా మన దేశంలోనే సంపన్నుల లిస్టు లో నాలుగో స్థానంలో ఉన్నారు. సన్ ఫార్మాస్యూటికల్స్‌కు చెందిన దిలీప్ శాంఘ్వీ ఐదో స్థానంలో ఉన్నారు. గత 5 సంవత్సరాలలో భారతదేశంలోని టాప్-10 బిలియనీర్లలో నిరంతరంగా చేరిన వ్యక్తులు 6 మంది ఉన్నారు. ఈ జాబితాలో కుమార్ మంగళం బిర్లా కుటుంబం ఆరో స్థానంలో, గోపీచంద్ హిందూజా ఏడో స్థానంలో, రాధాకృష్ణ దమానీ ఎనిమిదో స్థానంలో, అజీమ్ ప్రేమ్‌జీ తొమ్మిదో స్థానంలో, నీరజ్ బజాజ్ కుటుంబం పదో స్థానంలో నిలిచారు.

**తొలిసారిగా సంపన్నుల లిస్టులో అడుగు పెట్టిన షారుఖ్ ఖాన్**

అయితే ఈ సంపన్నుల లిస్టు లో తొలిసారిగా బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ అడుగు పెట్టినట్లు తెలుస్తోంది. స్టార్ హీరో షారూఖ్ ఖాన్ రూ. 7,300 కోట్ల సంపదతో హురూన్ సంపన్నుల జాబితాలో అడుగుపెట్టాడు. షారుఖ్ సంపద వ్యాపార భాగస్వామి జుహీ చావ్లా కంటే చాలా ఎక్కువ. రూ. 4,600 కోట్ల నెట్‌వర్త్ ఎంటర్‌టైనర్‌లలో జుహీ చావ్లా రెండవ స్థానంలో నిలిచింది. షారుఖ్ సంపద పెరుగుదలకు కారణం కోల్ కతా నైట్ రైడర్స్ లో వాటా, రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్మెంట్ అని తెలుస్తోంది.

## షేర్ హెూల్డర్లకు అంబానీ అద్దిరిపోయే న్యూస్.. 100 షేర్లకు మరో 100 ఫ్రీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను భారతదేశంలో ప్రతీ ఒక్కరికి అందుబాటులోకి తెస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ ప్రకటించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను తాము అన్ని రంగాల్లోకి విస్తరిస్తున్నామని తెలిపారు. ముంబయిలో జరిగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ 47వ AGMలో ఆయన మాట్లాడారు. జియో యూజర్లకు అంబానీ అద్దిరిపోయే గుడ్ న్యూస్ అందించారు. ఈ దీపావళీ నుంచి జియో యూజర్లకు 100జీబీ వరకు ఫ్రీ క్లౌడ్ స్టోరేజ్‌ను అందిస్తున్నట్టు ముకేష్ అంబానీ ప్రకటించారు.మరోవైపు ఈ ఏజీఎం సమావేశంలో కీలక నిర్ణయాలు ప్రకటించారు రిలయన్స్ చైర్మన్ ముకేష్ అంబానీ. జియో యూజర్లకు 100జీబీ ఫ్రీ క్లౌడ్ స్టోరేజీని ఉచితంగా ఇవ్వడంతో పాటు.. 'హలో జియో' పేరుతో సెటప్ బాక్స్ కోసం టీవీ ఓఎస్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు తెలిపారు. ఇకపై జియో ఫైబర్ రిమోట్‌లో బటన్‌తో కొత్త ఫీచర్ ఉంటుందన్నారు. రిలయన్స్ షేర్స్ ఉన్నవాళ్లకు 1:1 పద్ధతిలో బోనస్ షేర్లు ఇస్తామని అంబానీ ధృవీకరించారు.ఈ సమావేశంలోనే వారసులకు కంపెనీల బాధ్యతలు అప్పగించారు ముకేష్ అంబానీ. ఇషాకు రిటైల్, ఆకాశ్‌కి జియో, అనంత్‌కి న్యూ ఎనర్జీ బిజినెస్‌లు అప్పగిస్తున్నట్లు స్పష్టం చేశారు. అటు రిలయన్స్ గ్రూప్‌నకు చైర్మన్‌గా మరో ఐదేళ్ల పాటు ముకేష్ అంబానీ కొనసాగనున్నారు. అంతేకాకుండా డిస్నీ హాట్‌స్టార్ ఇండియా, జియో విలీనం పూర్తయింది. ఇవన్నింటితో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర గురవారం ఏకంగా 2 శాతం పెరిగింది. షేర్ మార్కెట్ మొదలైన సమయంలో రూ. 3,007 దగ్గర ప్రారంభమైన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర.. మార్కెట్ ముగిసే సమయానికి రూ. 3,038.90 దగ్గర స్థిరపడింది.

## ఇన్‌కమ్ ట్యాక్స్ రీఫండ్ ఎప్పుడు?

**పాన్ కార్డు ఉంటే చాలు ఈజీగా చెక్ చేసుకోవచ్చు!**

భారతదేశంలో నిర్దిష్ట మొత్తాలకు మించి ఆదాయాన్ని ఆర్జించే వారికి ఆదాయపు పన్ను విధించబడుతుంది. దీని ప్రకారం, 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్ను దాఖలుకు జూలై 31 చివరి తేదీగా ముగిసిన విషయం తెలిసిందే.ఈ పరిస్థితిలో చాలా మంది ఆదాయపు పన్ను రీఫండ్ గురించి గందరగోళానికి గురవుతున్నారు. మీరు వెబ్‌సైట్ ద్వారా ఆదాయపు పన్ను వాపసును తనిఖీ చేయవచ్చు. జులై 31వ తేదీ నాటికే 7.28 కోట్ల రిటర్నులు ఫైల్ చేసినట్లు ఐటీ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు పాన్ కార్డు అవసరం. ముందుగా మీరు ప్రభుత్వ అధికారిక ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌కి వెళ్లాలి.ఆపై మీ పాన్ నంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్‌ను నమోదు చేసి లాగిన్ చేయండి.అందులో సెక్షన్‌కి వెళ్లండి.అందులో వాపసు స్థితిపై క్లిక్ చేయండి.ఈ ఎంపికను ఉపయోగించడం ద్వారా, మీరు మీ ఆదాయపు పన్ను వాపసు స్థితి, అసెస్‌మెంట్ సంవత్సరం, ప్రస్తుత స్థితి, ఆదాయపు పన్ను వాపసు అందకపోవడానికి గల కారణాలు, చెల్లింపు విధానం గురించి సమాచారాన్ని పొందుతారు. మీరు పైన పేర్కొన్న పద్ధతులను ఉపయోగించి ఆదాయపు పన్ను రీఫండ్ గురించి సమాచారాన్ని పొందవచ్చు. అయితే బ్యాంకు ఖాతా వివరాలు తప్పని సరిగా ఉండాలి.

# తల్లిదండ్రుల బాగోగుల బాధ్యత పిల్లలదే

## -కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 29( నినాదం):**
జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాధ్యత వారి సంతానం పై ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రకటనలో స్పష్టం చేశారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలుంటాయని పేర్కొన్నారు. ధర్మారం మండలం పైడి చింతపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపు రెడ్డి తన కొడుకు గడ్డం స్వామి రెడ్డి తన బాగోగులు చూసుకోవడం లేదని గతంలో ఫిర్యాదు చేశారని తెలిపారు. పెద్దపల్లి ఆర్డీవో జారీ చేసిన ఉత్తర్వులను పాటించడం లేదని తెలిపారు. నేపథ్యంలో గడ్డం స్వామి రెడ్డికి గతంలో దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) ను రద్దు చేయుటకు దరఖాస్తును సమర్పించారని పేర్కొన్నారు. ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి కలెక్టర్ కార్యాలయములో విచారణ జరుపగా గడ్డం స్వామి రెడ్డి పెద్దపల్లి ఆర్డీవో ఉత్తర్వులను అమలు చేయటంలో నిర్లక్ష్యం వహించారని తేలిందని పేర్కొన్నారు. గడ్డం బాపు రెడ్డి కోరిక మేరకు గతంలో చేసిన దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) భూమిని గడ్డం స్వామి రెడ్డి పేరు నుండి రద్దు చేసి బాపు రెడ్డి తండ్రి రాజి రెడ్డి పేరిట బదిలీ చేయుటకు నిర్ణయించామని పేర్కొన్నారు. అలాగే గడ్డం బాపు రెడ్డి పోషణకు ఆయన సంతానం నెలకు రూ. పది వేలు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వెంటనే అమలు చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశా మని పేర్కొన్నారు.
ఆగస్టు 31న జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 31న పెద్దపల్లి జిల్లాలో పర్యటించ నున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండంలో జెన్ కో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ సైట్ సందర్శిస్తారని, గోదావరిఖని లో నిర్మించిన స్కిల్ సెంటర్ సెక్టార్- 2 ను ప్రారంభిస్తారని తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, అమృత్- 2 నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించే బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం సింగరేణి ఆర్జి -1 లోని మేడిపల్లి మినీ ఓపెన్ క్యాస్ట్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మంచిర్యాల పర్యటనకు వెళ్తారని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సుల్తానాబాద్, ఆగస్టు 29 (నినాదం న్యూస్):**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యా యులకు ఘనంగా సన్మానించారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాల లో 30 మంది వ్యాయామ ఉపాధ్యాయులకు క్ల బ్ సభ్యులచే జ్ఞాపికలను అందజేసి శాలువాల తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ అ ధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య,పిట్టల వెంకటేశం ,పూసాల సాంబమూర్తి,రాయల్ల నవీన్,పూసాల రామకృష్ణ, పల్ల అనిల్ కుమార్,తూర్పాటి భార్గ వ్ కృష్ణ, ఆడేపు సదానందం,దాసరి ప్రసాద్,నా గమల్ల ప్రశాంత్,చకిలం వెంకటేశ్వర్లు పాఠశాల ప్రిన్సిపల్ షో రెడ్డి ఉపాధ్యాయ బృందంతో పా టు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపిఎఫ్ మండల కమిటీ ఏర్పాటు

**మంథని ఆగస్టు 29 (నినాదం న్యూస్):**
ఎం సి పిఎఫ్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ముత్తారం మండల కమిటీ గురువారం ఏర్పాటు చేశారు. ముత్తారం మండల కమిటీ ప్రెసిడెంట్ గా పాస్టర్ సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, జనరల్ సెక్రెటరీ జాన్ వెస్లీ ట్రెజరర్ గా సామ్యూల్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జిగా ఎం సి పీఎఫ్ కమిటీ నుంచి పాస్టర్ నవీన్ పాస్టర్ దైవ కృపాకర్ పాస్టర్ అశోక్ పాల్గొన్నారు.

## పలువురు క్రీడా శిక్షకులకు ఘన సన్మానం

**బెల్లంపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పలువురు క్రీడా శిక్షకులను స్థానిక తిలక్ స్టేడియం ఆవరణలో గురువారం ఘనంగా సన్మానించారు.బెల్లంపల్లి మండలం ఆకెనపెల్లి జడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల పిడి ఎస్ కె రాజ్ మహ్మద్,జడ్ పి హెచ్ ఎస్ నెంబర్ 2ఇంక్లైన్ ఉన్నత పాఠశాల పిడి ఎండి చాంద్ పాషా,జెడ్ పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాల పిడి బి రవికుమార్,పిఈటి ఎస్ సంతోష్ తో పాటు కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో పనిచేస్తున్న మరో నలుగురు వ్యాయామ ఉపాధ్యాయులను పూలమాలలు,శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పి మహేశ్వర్ రెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా,లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కజ్జం రమేష్,సెక్రటరీ పైడాకుల రాజన్న,ట్రెజరర్ ఆదర్శ వర్ధన్ రాజు,లయన్ నూనె ప్రభాకర్,లయన్ కె నర్సయ్య,తిలక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం రాజం,సెక్రటరీ కంటె వాడ నగేష్,సింగిరెడ్డి సత్యనారాయణ,సభ్యులు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బెల్లంపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సిఐ అష్ఫలుద్దిన్ తెలిపారు.గురువారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు విశ్వసనీయ సమాచారం మేరకు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయి తరలిస్తున్న నెంబర్ ఇంక్లైన్ కు చెందిన పేయింటింగ్ వృత్తి చేసే 30సంవత్సరాల నాగమల్ల దత్తాత్రేయ అనే వ్యక్తిని పట్టుకొని తనిఖీలు చేయగా అతని వద్ద116గ్రాముల గంజాయి లభించిందని,నిందితుడి వద్ద గంజాయి స్వాధీనపర్చుకుని వివరాలు సేకరించి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సై కె మహేందర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలి

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 29 (నినాదం న్యూస్):**

ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం లో నిర్వహించిన క్రీడ పోటీలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతున్న తరుణంలో విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పాటు ఆరోగ్యం కలుగుతాయని విద్య పెరుగుతుందని స్నేహభావం పెంపొందినన్నారు క్రీడలతో న్యాయాధి లక్షణాలను జీవితం ఎంచుకున్న లక్ష్యాలను సాధించడంలో దోహదపడుతుందని అన్నారు.

# సెప్టెంబర్ నెలాఖరు వరకు సీఎంఆర్ పూర్తిచేయాలి

## -కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లిప్రతినిధి, ఆగస్టు 29( నినాదం న్యూస్):**
2023-24 సీజన్ కు సంబంధించిన పెండింగ్ సీఎంఆర్ తప్పని సరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గడువులోగా మిల్లుల వారీగా కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సిఎంఆర్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో అప్పగించకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో బాలల సంరక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో మిషన్ వాత్సల్య కార్యక్రమ అమలు పై గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి సంబంధిత మహిళా శిశు దివ్యంగా సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా అధికారులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా చూడాలన్నారు. గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని వివిధ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్లలో 6వ తరగతి చదువుతున్న పిల్లలందరినీ ఎంపిక చేసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, మిషన్ వాత్సల్య స్కీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 29 (నినాదం న్యూస్):**
మంచిర్యాల పట్టణ ప్రాంతంలో గల ఐబి చౌరస్తాలో డ్రైనేజీలు చెత్తచెదారాలతో నిండి కంపు కొడుతున్నాయి. పురపాలక సంఘం అధికారులు డ్రై డే అని నినాదాలు ఇస్తూ ప్రజలు వారి ఇల్లును శుభ్రం చేసుకోవాలని సూచనలు చేయడం ఎలా ఉన్నా, పట్టణ నడిబొడ్డులోనే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం సిగ్గుచేటు. ప్రస్తుత వర్షాకాల ప్రభావం వలన ప్రజలకు వ్యాధులు సంక్రమించే అవకాశం అధికశాతం ఉంటుంది.
పురపాలక సంఘం అధికారులు కార్మికులను సక్రమంగా విధులను నిర్వర్తించేలా సూచనలు సలహాలు ఆదేశాలు ఇవ్వకుండా మిన్నకుంటున్నారు.అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించకుండా ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా పురపాలక సంఘం కమిషనర్ స్పందించి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో విషజ్వరాలపై చర్యలు తీసుకోవాలి

## -అవసరమైన వైద్యులను అందుబాటులో ఉంచాలి

**బెల్లంపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్):**
జిల్లాలో రోజురోజుకు విస్తరిస్తున్న విషజ్వరాలైన మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్,చికున్‌గున్యా లాంటి వ్యాధుల పట్ల అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారులను అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు,అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ప్రయివేట్ ఆసుపత్రులకు వస్తున్న రోగుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని,అలాంటి ఆసుపత్రులపై నియంత్రణ పెట్టాలని కోరారు.రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్,చికున్‌గున్యాతో పాటు విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అందుకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్యం మందులు అందజేయాలని కోరారు.గ్రామాల్లో,పట్టణాల్లోని కుటుంబాలకు కుటుంబాలే మంచాన పడుతున్నాయని,ముఖ్యంగా గ్రామపంచాయితీల్లో పారిశుద్ధ్యం లోపించడం వల్ల పరిస్తితి ఇంకా తీవ్రంగా మారిందని అన్నారు.గత10రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్న తరుణంలో ప్రభుత్వ వైద్యాధికారులు ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప,శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆరోపించారు.అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా వున్నాయని,డెంగ్యూ వంటి విషజ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయిని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైనన్ని మందులు,బెడ్లు,డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్,వైద్య పరికరాలు లేవని,మంచిర్యాల,బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయని ఆయన అన్నారు.చాలా చోట్ల ప్లేట్‌లెట్స్‌ను నిర్ణయించే పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పేద,మధ్య తరగతి రోగులు ప్రయివేటు ఆసుపత్రిలను ఆశ్రయిస్తు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.అవసరంలేని వైద్య పరీక్షలు,బెడ్‌ఛార్జీలు,ఇతర ఛార్జీల పేరుతో రోగులను దోపిడీకి గురిచేస్తున్నారని,ఇలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజారోగ్యం క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో తక్షణమే అన్ని గ్రామాలల్లో, ప్రాంతాలలో,మొబైల్ టీమ్‌ల ద్వారా వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సహాయం అందించాలనీ కోరారు.అవసరమైతే సంచార వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించాలనీ డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో దోమతెరలను పంపిణీ చేయాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలుకుని జిల్లా సెంటర్ల వరకు ప్లేట్‌లెట్స్ కౌంట్ మిషన్స్‌తో పాటు,హెల్త్ చెకప్,ఇతర వైద్య పరీక్షల పరికరాలు,మందులు,వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్స్‌తో పాటు,ఇతర స్టాఫ్‌ను సమకూర్చాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 29 (నినాదం న్యూస్ ):**
మంచిర్యాల జిల్లాలో కొత్తగా మంజూరు అయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీమారం గ్రామంలో 1 కోటి 43 లక్షల రూపాయలతో 15 ఫైనాన్స్ బడ్జెట్ కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా జైపూర్ మండలంలోని మీలాల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం కొరకు 20 లక్షల రూపాయలతో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద మంజూరు అయిన భవనాలకు చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి వారితో పాటుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ఈ భవనాల కొరకు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ వో డా. ఎస్ అనిత, డా. అనిల్, ప్రశాంతి వైద్యాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రజలకు వైద్యం అందుబాటులోనికి రానుందని ఈ కార్యక్రమంలో జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించిన ఆశా కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

### -కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ఆగస్టు 29(నినాదం న్యూస్ ):**
భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గురువారం రోజున జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో క్రికెట్ మ్యాచ్ ను నిర్వహించడం జరిగింది. ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ గారి ఫోటోకి కలెక్టర్ పూలమాల అలంకరించి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో మొత్తం నాలుగు టీములుగా విభజించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో రెవెన్యూ ఎలెవన్ టీం, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ ఎలెవన్ టీం, జిల్లా డీఎఫ్ఓ గారి ఆధ్వర్యంలో టీచర్స్ ఎలెవన్ టీం మరియు మీడియ పాత్రికేయ మిత్రులది ఒకటి. మొత్తం నాలుగు టీమ్ ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది.మొదటగా పోలీస్ టీం మరియు మీడియా టీం మధ్య మ్యాచ్ నిర్వహించడం జరిగింది దానిలో పోలీస్ టీం విజేతగా నిలిచింది , అనంతరం రెవెన్యూ టీం మరియు టీచర్స్ టీం మధ్యలో మ్యాచ్ నిర్వహించారు, దానిలో టీచర్ టీం గెలవడం జరిగింది. అనంతరం పోలీస్ టీం మరియు టీచర్ టీమ్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పోలీస్ టీం విజేతగా నిలవడం జరిగింది. కలెక్టర్ వెంకటేష్ ధోత్రె మాట్లాడుతూ... జాతీయ క్రీడా దినోత్సవం కారణంగా ఈరోజు స్నేహపూర్వక వాతావరణం లో క్రీడలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరు కూడా క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని తెలియజేశారు.ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ఎంచుకోవాలని, క్రీడల వల్ల మానసికంగా బలంగా ఉండటం జరుగుతుందని, మంచి వ్యక్తిత్వ వికాసం పెంపొందిస్తాయని, క్రీడలు ఆటలు కాబట్టి ఆటలు ఆడడం ఎవరికైనా ఆనందంగా ఉంటుందని తెలియజేశారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని, నిజ జీవితంలో కూడా వీటిని ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఐఏఎస్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ఐఏఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ బత్రేవాల్ ఐఎఫ్ఎస్, ఉన్నత అధికారులు, మీడియా పాత్రికేయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సెప్టెంబర్ 1న ధర్నాకు తరలిరండి

**ఆసిఫాబాద్ ఆగస్టు 29(నినాదం న్యూస్):**
పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగి హక్కు . కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలులోకి తీసుకు రావడానికి సెప్టెంబర్ 1వ తేదీ 2024 నాడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టతలచ్చిన ధర్నా కార్యమానికి ప్రభుత్వ ఉద్యోగిని,ఉద్యోగస్తులం దరు తరలి రావాలని పిలుపు నిచ్చారు .జె ఏ సీ నాయకులు పిలుపు నిచ్చారు.సీ పి ఎస్ ను అంతం చేసి ఓ పి ఎస్ సాధించుకునే సమయం ఆసన్నమైంది నేడు పాలనలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కూడ వచ్చేముందు సీపీయస్ అనే దుష్ట విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు కావున ఇచ్చిన హామీని నెరవేర్చి నమ్మకాని నిలబెట్టుకోంటే ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయులు గుండెల్లో పెట్టుకొంటారు కావున ఉద్యోగస్తుల పట్ల శాపంగా ఉన్న ఈ దుష్ట విధానాన్ని తొలగించాలంటే మనమంతా ఒక యజ్ఞంలా పోరాటం చేసి సీపీయస్ ఉద్యోగస్తుల బాధ ఎంతటి ఘోరమైనదో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉంది అయితేనే దీన్ని అంతం చేయడం జరుగుతుంది కావున అందరూ సెప్టెంబర్ 1వ తేదిన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమానికి కదలి వచ్చి వియవంతం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో బెజ్జుర్ మండల ఎంపిడిఓ. గౌరీ శంకర్ గారు, పంచయత్ సెక్రెటరీ మిన్నాజ్, ధర్మయ్య ,ఉపాధ్యాయులు డోన్గి సంతోష్, జర్పుల శ్యామ్, కవిత,శ్రీలత,తిరుపతి, ముఖుంద్,విజయ్, రఘునాథ్ పాల్గొన్నారు.

## 8మంది పేకాట రాయుళ్ల అరెస్టు

**బెల్లంపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని బుగ్గగట్ట సమీపంలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న 8మందిని టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు.ఈ దాడిలో నిందితుల వద్ద నుండి19వేల100రూపాయల నగదు,8సెల్ ఫోన్లు,7బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్,ఎస్ఐ లచ్చన్నలు తెలిపారు.ఈ దాడిలో నిందితులు తొంగల వెంకటేష్(కన్నాల గేట్ ఏరియా),చింతల రాజేందర్(గంగారాం నగర్),ఉపేందర్,ఎండి హకీం(సుభద్ర కాలనీ,తాండూరు),ఎస్ డి ఉస్మాన్(ఏరియా ఆసుపత్రి ఏరియా),మాచర్ల గట్టయ్య(గాంధీ నగర్), నాగనవేని నరేష్(గాంధీ నగర్),శ్రీనివాస్ లు ఉన్నారని వారు తెలిపారు.

# జన్వాడ ఫాంహౌజ్ ఎందుకు కూల్చడం లేదు...?

- ఒవైసీ భవనాలకు నోటీసులెందుకు ఇవ్వడం లేదు
- 6 గ్యారంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫైర్

**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్):** అక్రమ నిర్మాణాలను కూల్చే స్తామని బీరాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి కేటీఆర్ కు చెందిన జన్వాడ ఫాంహౌజ్ ను ఎందుకు కూల్చడం లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తమ భవనాలపై చెయ్యేస్తే ప్రభుత్వ అంతు చూస్తామంటూ అక్బరుద్దీన్ ఒవైసీ బెదిరిస్తే ఎందు కు స్పందించడం లేదని నిలదీశారు. ఇతర విద్యా సంస్థలకు నోటీసు లిస్తూ కూల్చవేతకు సిద్ధమవుతున్న హైడ్రా అధికారులు అక్రమంగా నిర్మించిన ఒవైసీ విద్యా సంస్థలకు నోటీసులెందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాల న్నారు. ఈరోజు స్థానిక బీజేపీ నేతలను పరామర్శించేందుకు బండి సంజయ్ సిరిసిల్లకు విచ్చేశారు. అనంతరం స్థానిక కార్యకర్తలతో కలిసి సిరిసిల్ల పట్టణంలోని సురభి టీ సెంటర్‌లో ఛాయ్ తాగారు. ఈ సందర్భం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే సిరిసిల్లలో నేత కార్మికుల కరెంట్ బిల్లుల సబ్సిడీ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దారుణంగా మోసం చేసింది. 50 శాతం సబ్సిడీ ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేకపోయారు. మోసాల్లో ఒకరికొకరు మించిపోయారు. బిల్లులు తడిసి మోపడవుతున్నయ్. బిల్లులు కట్టడానికి ఆస్తులు అమ్ముకునే దుస్థితి ఏర్పడింది. అసలే అప్పులతో ఆత్మహత్యలు చేసు కుంటుంటే లక్షల కొద్ది బిల్లులు వస్తుంటే కట్టేదేలా?.. ఇది చాలా సీరియస్ అంశం. ఇచ్చిన హామీ మేరకు నేతన్నలను ఆదుకోవాల్సిన బాధ్యత పాలకు లపై ఉంది. తిట్లు, విమర్శలను పక్కనపెట్టి సమస్య పరిష్కారంపై ద్రుష్టి పెట్టాలని కోరుతున్నా.

అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తా... నేతన్నలను ఆదుకోవడానికి కేంద్రం తరపున క్రుషి చేస్తా విలీన గ్రామాల ప్రజల డిమాండ్ కు బీజేపీ సంపూర్ణ మద్దతిస్తోంది. వాళ్ల న్యాయ మైన డిమాండ్‌ను పరిష్కరించా ల్సిందే. ఈ విషయంలో తన వంతు క్రుషి చేస్తానన్నారు.

# ఏకపక్షంగా కౌన్సిల్ : బీఆర్ఎస్ కౌన్సిలర్లు

**ఇల్లందు, ఆగస్టు29 (నినాదం న్యూస్):** కోరం పూర్తికాకుండానే ఏకపక్షంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించి అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు.గురువారం ప్రకటనలో బహి రంగ ఆరోపణలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్యా లయంలో కమిషనర్ యాదగిరి తలపెట్టిన మున్సిపల్ కౌన్సిల్ సాధా రణ సమావేశానికి 24 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో మెంబర్ ఎమ్మెల్యేతో కలిపి 25 మంది కౌన్సిల్ సభ్యులలో 13 మంది ఆమోదం తెలపకుండానే కోరం ఎలా పూర్తి చేస్తారంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రశ్నించారు. మెజారిటీ కౌన్సిల్ సభ్యులు హాజరు కాకుండా నియమ నిబం ధనల పాటించకుండా ఏకపక్ష దోరణితో మున్సిపల్ సమావేశం నిర్వహిం చడం పట్ల చట్ట విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపిన బిల్లులను ఆమోదం తెలిపినట్టుగా మినిట్స్ లో యాడ్ చేయటం మున్సిపల్ చట్టానికి విరుద్ధమంటూ సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించినట్లు అందులో పేర్కొ న్నారు. కాగా ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం కొన్ని వార్డులలో శానిటేషన్, దోమల బెడద, పారిశుద్ధ్య సమస్యలను పట్టించుకో కుండా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ కౌన్సిల్ ముందుకు కదులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చరిత్రలోనే ఇటువంటి మున్సిపల్ సమావేశం జరిగింది లేదంటూ దుయ్యబట్టారు. జరిగిన మున్సిపల్ సమావేశం పూర్తిగా మున్సిపల్ చట్టానికి మున్సి పల్ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిం చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతిని ధులను వారి నిర్ణయాలను ఆమోదం తెలుపని వాటిని ఎలా ఆమోదయోగ్యం చేస్తారంటూ మండిపడ్డారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పట్ల ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల కోసం పోరాడుతామని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగే ప్రతి అంశాన్ని కూడా ప్రజలకు చేరవేస్తామని పేర్కొన్నారు.

**కోరం పూర్తయింది : కమిషనర్**

బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేసిన ఆరోపణలతో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరిని 'నినాదం' విలేకరి సంప్రదించగా కోరం పూర్తి అయ్యాకనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు.

# కాల్వలు ఇలా... నీరు వచ్చేది ఎలా...?

- అధ్వానంగా కంపచెట్లు ...ఆందోళనలో రైతులు...
- కంపచెట్లతో నిండిన పాలారం కాల్వ
- పలు చోట్ల పూడిపోవడంతో పాటు దెబ్బతిన్న లైనింగ్
- చివరి భూములకు అందని నీరు

**కోదాడ,ఆగస్టు 29 (నినాదం న్యూస్):** అనం తగిరి మండల పరిధిలోని సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా ఉన్న పాలారం మేజర్ కాల్వ అధ్వానంగా మారింది. ఈ కాల్వ పరిధిలో, అనంతగిరి మండలం త్రిపురవరం, పాలారం, చనుపల్లి గ్రామాలకు సాగు నీరు అందుతుంది. మేజరు కాల్వతో పాటు పలు గ్రామాలకు మైనర్ కాల్వలున్నాయి. ఆయకట్టు 4,700 ఎకరాలుండగా కేవలం రెండు వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందుతుందని రైతులు వాపోతున్నారు. గతంలో ఆధునీకరణ పనులు చేసినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొంటున్నారు. కాల్వలకు గత కొద్ది సంవత్స రాలుగా మరమ్మత్తులు చేయకపోవడంతో కాల్వలో చెత్తా చెదారం చేరి, పలు చోట్ల పూడిపోవడంతో పాటు, లైనింగ్ కూడా దెబ్బతిన్నది. చివరి భూములకు నీరందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బావులు తీయించుకొని సాగు..** పాలారం మేజర్ కాల్వతో పాటు, పలు మైనర్ కాల్వలు, త్రిపుర వరం, పాలారం వరకు పలు చోట్ల పూడిపో యాయి. కంపచెట్లమయంగా మారాయి. లైనింగ్ కూడా పూర్తిగా దెబ్బతిన్నది. వల్లాపురం నుంచి త్రిపురవరం వరకు కాల్వలో నాచు పేరుకుపో యింది. గత్యంతరం లేక కాల్వ కింద రైతులు బోర్లు వేసు కోవడంతోపాటు, బావులు తీయించుకొని సాగు చేస్తున్నారు.

**రైతులే స్వచ్ఛందంగా పూడిక తీత...** పాలారం మేజర్ కాల్వ పరిధిలోని త్రిపురవరంలో పలు వురు రైతులు స్వచ్ఛందంగా కాల్వలో ఉన్న నాచు, పిచ్చి మొక్కలను తీయడం తోపాటు పూడికతీత పనులు స్వచ్ఛందంగా చేసు కుంటు న్నారు. కాల్వకు పూర్తి స్థాయిలో ఆధునీకరణ పనులు చేపట్టి చివరి భూములకు నీరందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**నీరందక ఇబ్బందులు పడుతున్నాం : బెల్లంకొండ అంజయ్య, పాలవరం...**

పాలవరం, త్రిపు రవరం, చనుపల్లి గ్రామాల వద్ద కాల్వ పూడిపో వడంతో పాటు, లైనింగ్ బాగా దెబ్బతిన్నది. దీంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. ప్రతి సీజన్ కు ఒకసారి, త్రిపురవరం, చనుపల్లి గ్రామాలకు చెందిన రైతులం స్వచ్ఛందంగా నాచు తొలగించే పనులు చేసుకుంటున్నాం.

**పూర్తి స్థాయిలో ఆధునీకరణ పనులు చేపట్టాలి : ఆరేళ్ల నరసింహ, పాలవరం గ్రామం**

" పాలారం మేజర్ కాల్వ పరిధిలో 4,700 ఎకరాల ఆయ కట్టు ఉంది. కానీ చివరి గ్రామాలైన త్రిపురవరం, పాలారం వరకు చుక్క నీరు కూడా రావడం లేదు. అధికారులు విడుదల చేసే 80 క్యూసెక్కుల నీరు సరిపోవడం లేదు. 200 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తే చివరి భూములకు సరిపడా నీరందుతుంది.

# నీ పాపాలు బయటపడే రోజులు దగ్గర్లోనే ఉన్నయ్

## మేయర్ సునీల్ రావుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరిక

**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్):** మేయర్ సునీల్ రావు నిత్యం ప్రజలకు సేవ చేయడం ఏమో కానీ, నిత్యం టార్గెట్లు పెట్టి పెద్ద ఎత్తున వసూళ్ళు చేస్తున్నారని ప్రజలే బాహటంగా విమర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. ప్రజలే నీ అక్రమాలను చీకడుతున్నారని, దగ్గర్లోనే నీ పాపాలు బయటపడడం ఖాయమని మండిపడ్డారు. గురువారం వెలిచాల రాజేందర్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.బీసీ డిప్యూటీ మేయర్ మహిళకు ఇన్చార్జి మేయర్ పదవి బాధ్యతలు ఇవ్వద్దన్న ఏహ్య భావం ఉన్న వాడివి నువ్వు.. నీ పార్టీ సహచరులు మాజీ మేయర్ రవీందర్ సింగ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, కార్పొరేటర్ కమల్జిత్ కౌర్ నీ అవినీతి మీద ఎందుకు విరుచుపడుతున్నారని ప్రశ్నించారు. నీవు నిజాయితీపరుడివే అయితే నీ పార్టీ సహచరులు ఎందుకు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. భూ కబ్జా విషయంలో పోలీస్ కమిషనర్ గారి మూడో కన్ను నీ మీద పడిందని జనం కొడైకొస్తున్నారని, త్వరలోనే నీకు తగిన శాస్తి జరుగుతుందని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు సేవయేమో కానీ నిత్యం టార్గెట్లు పెట్టి పెద్ద ఎత్తున డబ్బులు దండుకుంటూ వసూల్ రాజాగా పేరు తెచ్చుకున్నామని ఆరోపించారు. జనమే ఇలా అనుకుంటున్నారని, వారే నీ వ్యవహారాన్ని బట్ట బయలు చేయనున్నారని పేర్కొన్నారు. నా సత్య శ్రీలత, నిజాయితీ ప్రజలకు తెలుసు అని, నా గురించి మాట్లాడే అర్హత సునీల్ రావుకు లేదని పేర్కొన్నారు. బిల్డర్స్, కాంట్రాక్టర్లు అంత మూకుమ్మడిగా నీ మీద ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారని. నీ వల్ల నష్టపోయిన వాళ్లు బాధితుల సంఘం పెట్టుకొని ఫిర్యాదు సంస్థలకు నీ అవినీతి వ్యవహారాలన్నీ పూసగుచ్చినట్టు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నువ్వు చేసిన అవినీతి అక్రమాలు పాపాల పుట్ట పగిలే రోజు దగ్గర పడిందని తెలిపారు. సునీల్ రావు ముందున్నది ముసళ్ల పండుగ ఇక కాసుకో అని సవాల్ విసిరారు. అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదని సునీల్ రావును హెచ్చరించారు. నీ అవినీతి, అక్రమాలు నీ వ్యవహారాన్ని కరీంనగర్ ప్రజలంతా గమనిస్తున్నారని, ప్రజలే ఛీ కొడుతున్నారని, త్వరలోనే నీకు తగిన శాస్తి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సునీల్ రావు నీతులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. బీసీ డిప్యూటీ మేయర్ మహిళకు ఇన్చార్జి మేయర్ బాధ్యతలు అప్పగించ కుండా దొంగతనంగా అమెరికా పారిపోయారని వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు.

# రొటీన్‌కు భిన్నంగా సరిపోదా శనివారం

ఎప్పటికప్పుడు జోనర్లు మారుస్తూ సినిమాలు చేస్తున్న కథానాయకుడు నాని 'అంటే... సుంద రానికి' తర్వాత నాని – వివేక్ ఆత్రేయ కలిసి చేసిన చిత్రమిది. తొలి సినిమాతో మిశ్రమ ఫలితాన్ని సొంతం చేసుకున్న ఈ కలయిక. ఈసారి ఎలాంటి ప్రభావం చూపించింది. 'సరిపోదా శనివారం' కథేంటంటే..: సూర్య (నాని)కి చిన్నప్పట్నుంచీ కోపం ఎక్కువ. ఆ కోపాన్ని అదుపులో పెట్టడం కోసం తను చనిపోతూ ఓ మాట తీసుకుంటుంది తల్లి ఛాయాదేవి (అభిరామి). అప్పట్నుంచి వారమం తా ఎంతగా కోపం వచ్చినా నియంత్రించు కుంటూ, శనివారం మాత్రమే తన కోపానికి కారణమైన వాళ్ల పని పడుతుంటాడు. వార మంతా చిత్రగుప్తుడులా చిట్టా రాసుకుంటూ, శనివారం యముడిలా చెలరేగిపోతాడన్న మాట. దాంతో ఆ గొడవలు ఇంటిదాకా వస్తుంటాయి. తండ్రి (సాయికుమార్), అక్క (అదితి) ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. ఎన్.ఎల్.ఐ.సిలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్న సూర్య చిట్టా లోకి సీఐ దయానంద్ (ఎస్.జె.సూర్య) చేర తాడు. తన సొంత అన్న కూర్మానంద్ (మురళీశర్మ)తోనే వైరం ఉన్న సీఐ దయానంద్ కథేమిటి?అతనికీ, సోకులపాలెం అనే ఊరికీ సంబంధమేంటి? దయానంద్‌పై సూర్యకు ఉన్న కోపం, సోకులపాలేనికి ఎలాంటి మేలు చేసిం ది? వీళ్ల కథలోకి చారులత (ప్రియాంక మోహన్) ఎలా ప్రవేశించింది? అన్నది చిత్ర కథ! వివేక్ ఆత్రేయ మార్క్ తెలివైన కథనంతో సాగే ఓ యాక్షన్ డ్రామా ఇది. విడుదలకు ముందు చిత్రబృందం కూడా కథ కంటే, ఆ కథని ఎలా చెప్పామన్నదే కీలకం అంటూ ప్రచారం చేసింది. అందుకు తగ్గట్టే బలమైన పాత్రలు, సంఘర్షణకి వైవిధ్యమైన కథనాన్ని మేళవించి 'సరిగ్గా సరిపోయింది' అనిపించేలా చిత్రాన్ని మలిచే ప్రయత్నం చేశాడు దర్శకుడు. ఏ కథ అయినా అమ్మ నుంచే మొదలవుతుం దంటూ అమ్మ, ఆమె తన కొడుకు నుంచి తీసుకున్న మాటతోనే సినిమా ప్రారంభమ వుతుంది. ఆ ఎపిసోడ్‌తోనే సినిమాకి ఈ పేరు ఎందుకో స్పష్టమవు తుంది. కథ, పాత్రల పరిచయంతో కూడిన ఆరంభ సన్నివేశాలు కాస్త నెమ్మదిగా అనిపించినా, దయా పాత్ర ప్రవేశం తో అసలు కథ ఊపందుకుంటుంది. సోకులపా లెంని ఓ వస్తువులా చూస్తూ, తన కోపాన్ని ఆ ఊరిపై చూపించే ఇన్‌స్పెక్టర్ దయ, అతనికి అన్నతో ఉన్న వైరం చిత్రంలో కీలకం. ఆరంభం, మలుపు, పీటముడి, మధ్యభాగం, ముగింపు అంటూ పార్శ్వాలుగా కథని చెప్పే ప్రయత్నం చేశాడు దర్శ కుడు. మలుపు అంకం నుంచి సన్నివేశాలు ఆసక్తికరంగా సాగిపోతుం టాయి. ఆ క్రమంలోనే పరిచ యమయ్యే చారులత, కూర్మానంద్ పాత్రలు... వాటి ద్వారానే అన్నదమ్ముల మధ్య సంఘర్షణ, సోకు ల పాలెం కథలు వెలుగులోకి వచ్చే క్రమం ప్రేక్ష కుడిని సినిమాలో లీనం చేస్తాయి. సూర్య, చారు లత ప్రేమకథలో వచ్చే ఈగ స్టోరీ నవ్విస్తుంది. సినిమాలో కీలకమైన ప్రతి పాత్ర వెనకా ఓ కథ ఉంటుంది. ఆ కథల్ని వివరించే క్రమంలో కొన్ని సన్నివేశాలు నెమ్మదిగా సాగుతున్న భావన కలిగినా, పీటముడి, మధ్యభాగం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లాయి. సూర్య, చారులత దగ్గరయ్యే సన్నివేశాలు... చారులతకి సూర్య తన శనివారం సంగతిని చెప్పాలనుకోవడం, ఆ క్రమంలోనే వచ్చే యాక్షన్ ఎపిసోడ్, విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. అప్పటి నుంచి కథ సూర్య వర్సెస్ దయా అన్నట్టుగా మారిపోతుంది. సోకులపా లెంలో ధైర్యం నింపడం కోసం సూర్య, చారు కలిసి ఓ వ్యూహాన్ని రచించడం, ఆ క్రమంలో అనూహ్యంగా చోటు చేసుకునే సంఘటనలు, సూర్య ఇంట్లో సాగే పోరాట ఘట్టాలు ఆకట్టు కుంటాయి. కోపం నలుగురిలో ధైర్యాన్ని నింపేలా ఉండాలంటూ పతాక సన్నివేశాల దిశగా సినిమా సాగుతుంది. నాని యాక్షన్ అవతారం ఆకట్టుకుంటుంది. సూర్య పాత్రలో ఒదిగిపోయాడు. ఉద్యోగిగా సహజ సిద్ధమైన లుక్, నటనతో ఒకవైపు అలరిస్తూనే, మరోవైపు కోపంతో రగిలిపోయే కోణాన్ని ప్రదర్శించాడు. ఎస్.జె.సూర్య పోషించిన ఇన్‌స్పెక్టర్ దయానంద్ పాత్ర సినిమాకి కీలకం. క్రూరత్వం ప్రదర్శిస్తూ, తన చూపులతోనే భయపెడుతూ విలనిజం ప్రదర్శించాడు. ఆ పాత్రకి సరైన ఎంపిక అని చాటి చెప్పారు. చారులత పాత్రలో ప్రియాంక మోహన్ అలరిస్తుంది. నా జడ్జిమెంట్ ఎప్పుడూ తప్పే అంటూ మురళీశర్మ తెరపై కనిపించిన విధానం, ఆయన పాత్ర సినిమాకి మరో ఆకర్షణ. సాయికుమార్, అదితి బాలన్, అభిరామి, హర్షవర్ధన్, మైమ్ మధు, అజయ్ తదితరులు కీలకమైన పాత్రల్లో కనిపించి మెప్పిస్తారు.

# టాప్ ట్రెండింగ్‌లో నటి శ్రీలీల

## అవకాశాలు తగ్గినా క్రేజ్ తగ్గడం లేదుగా.!

శ్రీలీల టాలీవుడ్‌లో కాసింత బ్రేక్ తీసుకున్నది బాలీవుడ్‌లో దూసుకుపోవడానికే అనే మాట నిన్న మొన్నటిదాకా వైరల్ అయింది. ఇప్పుడు దాంతో పాటు సౌత్ ఆడియన్స్ ని ఖుషీ చేసే ఇంకో కబురు కూడా వినిపిస్తోంది. రష్మిక అండ్ కృతి శెట్టి పేర్లు కూడా ఇప్పుడు శ్రీలీల హ్యాష్‌ట్యాగ్‌తో కలిపి వైరల్ అవుతున్నాయి. అతి కొద్ది సమయంలో సౌత్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు రష్మిక మందన్న. శ్రీలీల టాలీవుడ్‌లో కాసింత బ్రేక్ తీసుకున్నది బాలీవుడ్‌లో దూసుకుపోవడానికే అనే మాట నిన్న మొన్నటిదాకా వైరల్ అయింది. ఇప్పుడు దాంతో పాటు సౌత్ ఆడియన్స్ ని ఖుషీ చేసే ఇంకో కబురు కూడా వినిపిస్తోంది. రష్మిక అండ్ కృతి శెట్టి పేర్లు కూడా ఇప్పుడు శ్రీలీల హ్యాష్‌ట్యాగ్‌తో కలిపి వైరల్ అవుతున్నాయి. అతి కొద్ది సమయంలో సౌత్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు రష్మిక మందన్న. ఇప్పుడు నార్త్ లోనూ ఈ భామకు భారీ డిమాండ్ ఉంది. సో... ఆబ్వియస్‌గా సౌత్ హీరోయిన్లకు ఇన్‌స్పిరేషన్‌గా మారిపోయారు రష్మికమందన్న. ఇప్పుడు శ్రీలీల కూడా ఈమె రూట్లోనే ట్రావెల్ చేస్తున్నారా.? కెరీర్ బిగినింగ్‌లో స్టార్ హీరోలతో వరుసగా అవకాశాలు అందిపుచ్చుకున్నారు శ్రీలీల. ఏ పండగ వచ్చినా శ్రీలీల ఉండాల్సిందే అన్నంత జోరు కనిపించింది. లు ఆ రేంజ్‌లో విడుదలయ్యే సరికి, కాసింత స్పీడు తగ్గించారు శ్రీలీల. బాలీవుడ్ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న టాక్ స్ప్రెడ్ అయింది. శ్రీలీల బాలీవుడ్‌లో నటించబోయే అక్టోబర్ నుంచి స్టార్ట్ అవుతుంది. దాంతో పాటు ఆమె కృతి శెట్టిని కూడా ఫాలో అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్‌లో కాసిన్ని ఫ్లాపులు రాగానే, వెంటనే కోలీవుడ్ వైపు చూశారు కృతి శెట్టి. ఇప్పుడు శ్రీలీల కూడా కోలీవుడ్‌లో ప్రాజెక్టులు ఒప్పుకున్నారనే మాట వైరల్ అవుతోంది. సెట్స్ మీద ఒకటికి మూడు తెలుగు లున్నాయి. అక్టోబర్ నుంచి బాలీవుడ్ మూవీ స్టార్ట్ అవుతుంది. ఇటు కోలీవుడ్ అఫిషియల్‌గా అనౌన్స్ అయితే మళ్లీ మిస్ లీల ఫార్మ్ లోకి వచ్చేసినట్టే అంటూ ఖుషీ అవుతున్నారు ఫ్యాన్స్.

## పదివేల కోట్లకు చేరువలో

# దీపికా పడుకోణె

నినాదం సినిమా

రేర్ రికార్డుకి డెఫినిషన్ ఎలా ఉంటుందో తెలుసా? నన్నడగండి నేను చెబుతాను. సరికొ త్తగా స్పెల్లింగ్ నేర్చుకుని ఎగ్జయిటింగ్‌గా ప్రాక్టీస్ చేస్తున్నానని అంటున్నారు నటి దీపిక పదుకోన్. మూడు వెయ్యి కోట్లు, ఒక రెండు వేల కోట్లు... మిగిలినవన్నీ కలిపితే పదివేల కోట్లకు దగ్గరగా లెక్కలు చూపిస్తున్నారు ఈ బ్యూటీ. ఏంటా కౌంట్ అంటారా.? పఠాన్ సమయంలో దీపిక పదుకోన్ యాక్షన్ చూసి ఫిదా అయింది బాలీవుడ్. రేర్ రికార్డుకి డెఫినిషన్ ఎలా ఉంటుందో తెలుసా? నన్నడగండి నేను చెబుతాను. సరికొత్తగా స్పెల్లింగ్ నేర్చుకుని ఎగ్జయిటింగ్‌గా ప్రాక్టీస్ చేస్తున్నానని అంటున్నారు నటి దీపిక పదుకోన్. మూడు వెయ్యి కోట్లు, ఒక రెండు వేల కోట్లు... మిగిలినవన్నీ కలిపితే పదివేల కోట్లకు దగ్గరగా లెక్కలు చూపిస్తున్నారు ఈ బ్యూటీ. ఏంటా కౌంట్ అంటారా.? పఠాన్ సమయంలో దీపిక పదుకోన్ యాక్షన్ చూసి ఫిదా అయింది బాలీవుడ్. బాద్షాతో దీపిక స్క్రీన్ షేర్ చేసుకున్నాక బొమ్మ బ్లాక్‌బస్టర్ కాకుండా ఉంటుందా? బాక్సాఫీస్ బద్ధలు కాకుండా ఉంటుందా అని అనుకున్నారు. అన్నట్టే వెయ్యి కోట్ల మార్కు దాటేసింది. అదే ఊపులో జవాన్‌తో ఇంకో వెయ్యి కోట్లను మూటగట్టేసింది ఈ జోడీ. సౌత్ బ్యూటీ దీపిక పదుకోన్ ప్యాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో నటించిన ఫస్ట్ మూవీ కల్కి. ఆల్రెడీ వెయ్యి కోట్ల మార్కు దాటేసింది.సెకండ్ పార్టులోనూ వీరిద్దరి పాత్రలు కీలకంగా ఉంటాయి. కాబట్టి, ఇంకో వెయ్యి కోట్లకు రూట్ రెడీ అవుతోంది. దీపిక హాలీవుడ్ కు 2300 కోట్ల కలెక్షన్లు కనిపిస్తున్నాయి. అంతకు ముందు ఆమె చేసిన ల లిస్టు కూడా చాలా పెద్దదే. వాటిలో తలా పంద కోట్లు కలెక్ట్ చేసిన లు కోకొల్లలు. ఫ్లాపులున్నప్పటికీ, చెన్నై ఎక్స్ ప్రెస్‌లాంటి లు 400 ప్లస్‌కోట్ల కలెక్షన్లతో దూసుకుపోయాయి. దీపిక ఇప్పుడు నిండు గర్భిణి. అఫ్టర్ డెలివరీ కొన్నాళ్ల పాటు రెస్ట్ తీసుకుని మళ్లీ మేకప్ వేసుకున్నా, ఇకపై ప్రతిదీ ప్యాన్ ఇండియా నే అవుతుంది.

# రాజమౌళితో సినిమా చేయాలనుంది

విక్రమ్ తాజా సినిమా 'తంగలాన్' విడుదలైన అన్ని ప్రాంతాల్లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఈ సినిమాను బాలీవుడ్‌లోనూ విడుదల చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డబ్బింగ్ పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 6న 'తంగలాన్' బీటౌన్‌లో విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒకే రకమైన పాత్రలంటే ఆసక్తి ఉండదు. ఒకవేళ నేను అలా చేస్తే నా అభిమానులు నిరాశ పడతారు. అలాంటి చిత్రాలు కమర్షియల్‌గా హిట్ అయినప్ప టికీ ఒకేతరహా పాత్రలనే ఎందుకు ఎంచుకుంటు న్నారని మీడియా కూడా నన్ను ప్రశ్నించే అవకాశం ఉంది. అది నా శైలికి భిన్నం. అందుకే ప్రతి సినిమాకు కొత్తరకంగా ప్రయత్ని స్తాను. ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది నటీనటులు మాత్రమే ఇలా భిన్నంగా ప్రయత్నిస్తుంటారు. నా సినిమా వస్తుందంటే నా అభిమానులు కొత్తదనాన్ని కోరుకుంటారు. నా చిత్రా లు 'అపరిచితుడు', 'పొన్నియిన్ సెల్వన్' హిందీలో మంచి విజ యాన్ని సాధించాయి. త్వరలో హిందీలో విడుదల కానున్న 'తంగలాన్'ను కూడా అదేస్థాయిలో ఆదరిస్తారని ఆశిస్తున్నా. నా అభిరుచికి సరిపోయే పాత్రలు వస్తే హిందీ చిత్రాలు చేయ డానికి కూడా సిద్ధంగా ఉన్నాను. అలాంటి స్క్రిప్ట్‌తో ఎవరైనా సంప్రదిస్తే ఆనందంగా అంగీకరిస్తాను. మణిరత్నం దర్శ కత్వంలో వచ్చిన పొన్నియిన్ సెల్వన్ భారీ ప్రేక్షకా దరణను సొంతం చేసుకోవడమే కాకుండా 4 జాతీయ అవార్డులను గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. మణిరత్నం దాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. రాజమౌళితో సినిమా గురించి చర్చలు జరిపిన విషయం వాస్తవమే.

# తమిళ పరిశ్రమలో వేధింపులు ఉంటే చెప్పండి

## చర్యలు తీసుకుంటామన్న నటుడు విశాల్

మలయాళ సినీరంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, లైంగిక వేధిం పుల పై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదిక అక్కడి ఇండస్ట్రీని కుదిపివేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమ్మ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్‌లాల్ పాటు మొత్తం 17 మంది పాలక మండలి సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. కమిటీలోని కొంతమంది సభ్యు లపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావ డంతో వారందరూ రాజీనామా చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కోలీవుడ్ నటుడు విశాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాలీవుడ్‌లో హేమ కమిటీ తరహాలలో కోలీవుడ్‌లో 10 మందితో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తాం. తమిళ చిత్ర పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ ఉన్నట్టు మాకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. కేరళలో ఏర్పాటు చేసిన హేమ కమిటీ లాగే తమిళనాడు నడిగర్ సంఘం ఆధ్వర్యంలో కమిటీ పెడతాం. నటీమణులు ఏవైనా సమస్యలు ఉంటే మాకు ఫిర్యాదు చేయండి. విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని విశాల్ స్పష్టం చేశాడు. మాలీవుడ్‌లో మహిళల లైంగిక వేధింపులతోపాటు పారితోషికాల్లో వివక్ష, షూటింగ్ లొకేషన్లలో కనీస సౌకర్యాల లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హేమ కమిటీ నివేదికలో పేర్కొంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S